Postel No. MBN/08/2016-2018




# వార్తా తరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :25 | సంచిక :68 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు | శనివారం 18 జూలై 2026 | పేజీలు :12 | వేల రూ5 /-

## రిజర్వ్‌డ్ స్థానాలపై కమలం గురి



**హైదరాబాద్, జూలై 17:**రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో ఎలాగైనా అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని బీజేపీ సరికొత్త రాజకీయ వ్యూహానికి తెరలేపింది. ఎస్సీ మోర్చా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు చేసిన వ్యాఖ్యలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. తెలంగాణలో అధికార పీఠాన్ని దక్కించుకోవాలంటే ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో గెలుపే - మిగతా3లో

### ఉద్యోగులు, పెన్షనర్లకు.. నగదు రహిత

## వైద్య సేవల ప్రారంభం..

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీజునూ పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు, EHCT ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో లబ్ధిదారులకి నగదు రహిత చికిత్స పొందే అవకాశం కల్పించారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటినెంటల్, స్టార్, బసవతారకం వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలు పొందొచ్చు. మొత్తం 1,816 వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం ద్వారా అమలు చేయనున్నారు. ప్రీ-ఆథరైజేషన్ నుంచి క్లెయిమ్ సెటిల్‌మెంట్ వరకు ప్రక్రియ మొత్తం పూర్తిగా డిజిటల్ విధానంలో కొనసాగనుంది. ఉద్యోగులు,




పెన్షనర్ల భాగస్వామ్యంతో జునజు ట్రస్ట్ ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌కు సమానంగా ప్రభుత్వం కూడా వాటా ఇవ్వనుంది. దీని అమలు కోసం రాష్ట్రంలో ప్రస్తుతం 12 వెల్‌నెస్ సెంటర్లు ఉండగా.. త్వరలో మరో 24 వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఇకపై ప్రతి వెల్‌నెస్ సెంటర్‌ను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రితో అనుసంధానం చేయనున్నారు. దీని ద్వారా నాణ్యమైన, పారదర్శక, సుస్థిర వైద్య సేవలను ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసినట్లైంది.




### తెలంగాణలో 60 శాతం

## డిజిటలైజేషన్ పూర్తి

**తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ వేగవంతం**

**రాష్ట్రవ్యాప్తంగా 60 శాతం డిజిటలైజేషన్ పూర్తయినట్టు వెల్లడి**

**గ్రామీణ ప్రాంతాల్లో 80, పట్టణాల్లో 45 శాతం పురోగతి**

**సంగారెడ్డి జిల్లాలో క్షేత్రస్థాయిలో సమీక్షించిన ఎన్నికల కమిషనర్**

**గడువు పొడిగింపును దృష్టిలో ఉంచుకోవాలని అధికారులకు ఆదేశం**

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఇప్పటివరకు 60 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రక్రియ గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం పూర్తి కాగా, పట్టణ ప్రాంతాల్లో 45 శాతం మేర పురోగతి సాధించిందని ఆయన తెలిపారు.సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని సుల్తాన్‌పూర్, ఐలాపూర్, పటాన్‌చెరు ప్రాంతాల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) నిర్వహిస్తున్న ప్రత్యేక సవరణ క్యాంపులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సవరణ ప్రక్రియ జరుగుతున్న తీరును బీఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు.శిబిరాల వద్ద ఉన్న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ మాట్లాడారు. వారికి పార్టీలు తరఫున గుర్తింపు కార్డులు జారీ అయ్యాయా అన్న అంశంపై ఆరా తీశారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు, బీఎల్‌ఓల సమన్వయంతో ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. పొడిగించిన గడువును దృష్టిలో ఉంచుకుని సవరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలు అందుబాటులో లేని పక్షంలో, వాటిని వెంటనే సూపర్ వైజర్ల నుంచి సేకరించాలని ఆయన ఆదేశించారు.

## బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు హైకోర్టు అనుమతి...

**బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు షరతులతో హైకోర్టు గ్రీన్ సిగ్నల్**

**శనివారం సరూర్‌నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ**

**పోలీసులు అనుమతి నిరాకరించడంతో కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా నిర్వహించుకోవాలని స్పష్టమైన షరతులు**

**ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్న కేటీఆర్**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శనివారం హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన




'యువ సంగ్రామ సభ'కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న ఈ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, బీఆర్ఎస్ శుక్రవారం హైకోర్టును - మిగతా3లో

## పాదయాత్రలకు నేతలు..

**హైదరాబాద్, జూలై 17:**మరో ఏడాది తర్వాత తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పాదయాత్రల సందడి మొదలుకానుంది. ఎన్నికలకు ముందు ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రధాన పార్టీలు మరోసారి పాదయాత్రలను ప్రధాన రాజకీయ ఆయుధంగా ఎంచుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు రెండేళ్ల ముందు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపడతానని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు తెలంగాణలో వచ్చే ఏడాది రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు.దీంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్ష ప్రధాన పార్టీలు ప్రజలతో నేరుగా మమేకమయ్యే వ్యూహాన్ని అమలు చేయనున్నట్లు స్పష్టమవుతోంది. రానున్న ఎన్నికల రాజకీయాల్లో ఈ పాదయాత్రలు కీలక పాత్ర పోషించే అవకాశాలు కనిపిస్తున్నాయి.జగన్‌కు పాదయాత్ర కొత్త కాదు. 2019 ఎన్నికలకు ముందు 2017 నవంబర్‌లో ప్రారంభించిన 'ప్రజా సంకల్ప యాత్ర'ను 2019 జనవరిలో ముగించారు. 341 రోజుల పాటు సాగిన ఈ యాత్రలో ఆయన 3,648 కిలోమీటర్లకు పైగా నడిచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను కలుసుకున్నారు. ఆ పాదయాత్ర అనంతరం జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించి అధికారంలోకి




వచ్చింది. అయితే 2024 ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత మరోసారి ప్రజల్లోకి వెళ్లేందుకు జగన్ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు.మరోవైపు కేటీఆర్ కు ఇది తొలి పాదయాత్ర కానుంది. ఇప్పటివరకు ఆయన రాష్ట్రవ్యాప్త పాదయాత్ర చేపట్టలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిపక్ష పాత్రను మరింత బలోపేతం చేయడంతో పాటు బీఆర్ఎస్‌ను క్షేత్రస్థాయిలో పునర్వ్యవస్థీకరించేందుకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు - మిగతా3లో

## డీ లిమిటేషన్ బిల్లుకు కాంగ్రెస్ సపోర్టా..



### రేవంత్ వాదనేంటీ

**హైదరాబాద్, జూలై 17:**తెలంగాణా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మరో రెండు టెర్ములు తనదే అధికారం అని ప్రతీ సభలో చెబుతూ ఉంటారు. రాసి పెట్టుకోండి అని ఆయన అంటున్నారు. ఇక తాజాగా ఆయన ఖమ్మం సభలో అయితే మీడియాకు నంబర్ చెప్పి మరీ మాకు 2029 లో వచ్చే సీట్లు ఇవ్వే లెక్క కరెక్ట్ అని పక్కాగా చెప్పారు. మాకు 117 సీట్లు వస్తాయని ఆయన అన్నారు. తెలంగాణాలో సీట్లు 182 దాకా పెరుగుతాయని అందులో 117 ఒక్క కాంగ్రెస్ కే సొంతంగా వస్తాయని ఆయన స్పష్టం చేశారు. : ఇదిలా ఉంటే రేవంత్ రెడ్డిని ఎవరు తక్కువగా అంచనా వేసినా పప్పులో కాలేసినట్లే అని అంటున్నారు. అలాగే 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేతలు లైట్ తీసుకున్నారు. దానికి గానూ ఏకంగా భారీ మూల్యం చెల్లించి గద్దె దిగాల్సి వచ్చింది. మరి ఇపుడు చూస్తే రేవంత్ రెడ్డి అధికారంలో ఉన్నారు. ప్రభుత్వం నడుపుతున్నారు. పైగా కాంగ్రెస్ అధినాయకత్వం వద్ద ఆయనకు మంచి పేరు ఉంది. రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఆయనకే ఓటు వేస్తున్నారు. దాంతో మరో రెండు సార్లు కాంగ్రెస్ ని అధికారంలోకి తీసుకుని వస్తామని రేవంత్ తన వద్ద ఉన్న అంచనాలతోనే చెబుతున్నారు: తెలంగాణాలో ప్రస్తుతం 119 సీట్లు ఉన్నాయి. అవి ఏకంగా 182 దాకా అవుతాయని రేవంత్ రెడ్డి లెక్క కడుతున్నారు. ఇలా సీట్లు మరో డెబ్బై దాకా పెరిగితే అది కాంగ్రెస్ ప్రభుత్వానికే అనుకూలిస్తుంది అని ఆయన భావిస్తున్నారు. ఎపుడూ అధికారంలో ఉండే పార్టీకే ఈ సీట్ల పెరుగుదల అడ్వాంటేజ్ గా ఉంటుంది అని అంటున్నారు. 2009 లో - మిగతా3లో



# సంపాదకీయం

## ఇస్రోలో ఏం జరుగుతోంది,...

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్(ఐఎస్ఆర్‌వో) ఇటీవలి నెలల్లో తన అనుభవజ్ఞులైన సైంటిస్టులను కోల్పోతోంది. ఈ పరిణామం దేశంలోని అత్యంత ముఖ్యమైన అంతరిక్ష కార్యక్రమాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. దీనిని అడ్డుకోవడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్(డీవోఎస్) తక్షణ చర్యలు తీసుకుంటోంది.కొన్ని నెలలుగా ఐఎస్ఆర్‌వో నుంచి 100 నుంచి 120 మంది సైంటిస్టులు రాజీనామా చేశారు. ఇందులో అనుభవం, నైపుణ్యం ఉన్న వారు కూడా ఉన్నారు. వంద మందికిపైగా సైంటిస్టులు ఇస్రోను వీడడం మామూలు విషయం కాదు. సంస్థలో ప్రతీ సైంటిస్టు పని అనుభవం, జ్ఞానం అనేది సంస్థకు ఒక ఆస్తి. వంద మందికిపైగా సంస్థను వీడడం మిషన్ల నాణ్యత, టైమ్‌లైన్లపై నేరుగా ప్రభావం చూపుతుంది.భారతదేశం మానవ సహిత అంతరిక్ష యాత్ర (గగన్‌యాన్)వంటి చారిత్రాత్మక మిషన్లను చేపట్టింది. ఇలాంటి ప్రాజెక్టులలో పనిచేసే సైంటిస్టులు రాజీనామా లేదా వాలంటరీ రిటైర్‌మెంట్ కోరినప్పుడు, వాటిని వెంటనే ఆమోదించవద్దని ఇస్రో కేంద్రాలకు డీవోఎస్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. బదులుగా, అలాంటి అభ్యర్థనలను డీవోఎస్‌కు పంపి, అక్కడి నుంచి నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఇది సాధారణ ఆదేశం కాదు. కీలక మిషన్లలో పనిచేసే నిపుణులను త్వరగా కోల్పోకుండా రక్షించేందుకు తీసుకున్న జాగ్రత్త చర్య.డీవోఎస్ జోక్యం చేసుకోవడం రెండు విషయాలను స్పష్టం చేస్తోంది. ఒకటి ఇస్రోలోని అనుభవజ్ఞులైన సైంటిస్టులను నిలుపుకోవడం ఎంత ముఖ్యమో అర్థం చేసుకుంది. రెండోది సంస్థలోని మానవ వనరుల నిర్వహణను కేంద్రీకృతం చేయాలనుకుంటోంది. ప్రతి రాజీనామా అభ్యర్థనను వ్యక్తిగతంగా పరిశీలించి, సంస్థకు అవసరమైన నైపుణ్యాలను కాపాడుకోవాలన్నది ఈ ఆదేశాల ముఖ్య ఉద్దేశం. ఇది సంస్థలోని పని వాతావరణం, పరిహారం, కెరీర్ అవకాశాల వంటి అంశాలపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.ఇస్రో వంటి సంస్థలో సైంటిస్టుల రాజీనామాలు కేవలం వ్యక్తిగత నిర్ణయాలు మాత్రమే కావు. అవి సంస్థలోని నిర్వహణ, ప్రోత్సాహకాలు, బాహ్య అవకాశాలు వంటి విస్తృత కారణాలను ప్రతిబింబిస్తాయి. అనుభవజ్ఞులైన వారు బయటకు వెళ్లడం వల్ల కొత్తగా వచ్చే వారికి ఆ జ్ఞానాన్ని బదిలీ చేయడం కష్టమవుతుంది. పని ఒత్తిడి తగ్గించడం, మెరుగైన పరిహారం, కెరీర్ వృద్ధి అవకాశాలు, ప్రైవేట్ రంగంతో పోటీపడే విధంగా విధానాలు రూపొందించడం వంటివి ఆలోచించాల్సిన అవసరం ఉంది.ఇస్రో భారతదేశ అంతరిక్ష లక్ష్యాలకు మూలస్తంభం. దాని విజయం సైంటిస్టుల ప్రతిభ, అంకితభావంపై ఆధారపడి ఉంది. డీవోఎస్ ఇచ్చిన ఆదేశాలు ఈ ప్రతిభను రక్షించడానికి తీసుకున్న ముందస్తు చర్యగా కనిపిస్తున్నాయి. అయితే, ఇది కేవలం ఆదేశాలతో మాత్రమే సాధ్యం కాదు. సంస్థలోని వాతావరణం, అవకాశాలను మెరుగుపరచడం ద్వారానే దీర్ఘకాలికంగా ప్రతిభావంతులను నిలుపుకోవచ్చు.ఇస్రో మెమో గురించి అడిగిన ప్రశ్నకు సింగ్ సమాధానమిస్తూ.. అది కేవలం పరిపాలనా కారణాలతోనే జరిగిందని చెప్పారు. "లేదు, అది ఎందుకంటే... మరింత పరిణతి చెందిన స్థాయిలో నిర్ణయం తీసుకునేందుకు వీలుగా పరిపాలనా కారణాల వల్ల అలా చేశాం" అని కేంద్ర మంత్రి అన్నారు. ఇస్రోలో చాలా మంది ఉద్యోగులు ఉన్నారని, కొందరు వెళ్లిపోతుంటే మరికొందరు కొత్తగా చేరుతుంటారని ఆయన అన్నారు. "చాలా మంది వెళ్లారు, చాలా మంది వచ్చారు" అని చెబుతూ ఈ విషయంలో ఎలాంటి వివాదం లేదని ఆయన స్పష్టం చేశారు. కూడంకుళం అణు విద్యుత్ కేంద్రంలో ఏమీ జరగనప్పుడు సమీక్షించాల్సిన అవసరం ఏముందని మంత్రి ప్రశ్నించారు.ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ ఎస్ సోమనాథ్ చైన్నైకు చెందిన ప్రైవేట్ అంతరిక్ష సంస్థ అగ్నికుల్ కాస్మోస్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అబ్జర్వర్‌గా చేరారు. జనవరి 2025 వరకు ఇస్రో ఛైర్మన్‌గా కొనసాగిన కాలంలోనే జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్–3 విజయవంతంగా ల్యాండింగ్, భారత్ తొలిసారిగా సూర్యుడిపై అధ్యయనం కోసం ప్రయోగించిన ఆదిత్య– ఎల్1 వంటి పలు చారిత్రాత్మక మిషన్లు చేపట్టారు.ఇక, భారత భవిష్యత్తు అంతరిక్ష మిషన్లపై అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి బదులిస్తూ.. గతంలో ఇస్రో మాజీ చీఫ్ సోమనాథ్ వ్యాఖ్యలను గుర్తుచేశారు. "దాదాపు పదేళ్ల కిందట జరిగిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అంతరిక్షంలోకి ఒక మనిషిని పంపడం సులభమే కానీ, తిరిగి సురక్షితంగా తీసుకురావడం కూడా అంతే కష్టంతో కూడుకున్న పని అని చెప్పారు.. ఆ విధంగానే క్రూ మాడ్యూల్ ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పుడు సోమనాథ్ ఆ పదవిలో లేనంత మాత్రాన గగన్‌యాన్ మిషన్ ఆగిపోయిందని అర్థం కాదు. అలా జరగదు కూడా. పైగా ఇస్రోలో పనులు నిరంతరాయంగా సాగుతాయి. పదవీవిరమణ చేసినవారు, మాజీ శాస్త్రవేత్తలు ఈ ప్రాజెక్టులలో భాగస్వాములుగా కొనసాగుతారు. అక్కడ పని సంస్కృతి చాలా భిన్నంగా ఉంటుంది" అని జితేంద్ర సింగ్ అన్నారు.యూఆర్ రావు శాటిలైట్ సెంటర్ , విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ వంటి ఇస్రో కేంద్రాలకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ సోమవారం జారీ చేసిన అంతర్గత మెమోలో కీలక ఆదేశాలు ఇచ్చింది. ప్రతిష్టాత్మక మానవ సహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్', ఇతర ముఖ్యమైన మిషన్లతో ముడిపడి ఉన్న గ్రూప్ 'ఎ' సైంటిఫిక్, టెక్నికల్ సిబ్బంది రాజీనామాలను లేదా స్వచ్ఛంద పదవీ విరమణ అభ్యర్థనలను సాధారణ పద్ధతిలో ఆమోదించవద్దని ఆదేశించింది.

# భారత్‌లో తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ..

**ఛండీఘడ్, జూలై 17:**భారత్‌లో తొలి పర్యావరణహిత హైడ్రోజన్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన ఈ 10 కోచ్‌ల రైలు నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తూ కాలుష్య రహితంగా ప్రయాణిస్తుంది. ఈ తొలి హైడ్రోజన్ రైలు హరియాణాలోని జింద్– సోనిపత్ మధ్య సేవలు అందిస్తుంది.భారత రైల్వే చరిత్రలో సరికొత్త విప్లవానికి నాంది పలికారు. దేశంలోనే మొట్టమొదటి హైడ్రోజన్ ఇంధన రైలు పట్టాలెక్కింది. హరియాణాలోని జింద్ రైల్వే స్టేషన్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రైలును లాంఛనంగా ప్రారంభించారు. రైల్వే రంగంలో పర్యావరణహిత విధానాలకు పెద్దపీట వేస్తూ, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో మన ఇంజినీర్లు ఈ మోడ్రన్ రైలును రూపొందించారు. స్టీమ్, డీజిల్, విద్యుత్ రైళ్ల తర్వాత భారత రైల్వే ప్రస్థానంలో ఇదొక మైలురాయిగా నిలిచింది.స్వచ్ఛ ఇంధన రవాణా రంగంలో భారతీయ రైల్వే చారిత్రక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు హర్యానాలో జెండా ఊపి ప్రారంభించారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న ఈ రైలు, తన ప్రయాణానికి అవసరమైన విద్యుత్‌ను హైడ్రోజన్‌ను ఉపయోగించి స్వయంగా ఉత్పత్తి చేసుకుంటుంది. కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తూ పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుంది.ఈ 10 కోచ్‌ల రైలు హర్యానాలోని జింద్, సోనిపట్ మధ్య 90 కిలోమీటర్ల దూరాన్ని కేవలం రెండు గంటల్లో పూర్తి చేస్తుంది. 3,200 హార్స్‌పవర్ సామర్థ్యంతో పనిచేసే ఈ రైలు, ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా నిలిచింది. ఈ ఘనతతో హైడ్రోజన్ రైళ్లను నడుపుతున్న అతికొద్ది దేశాల సరసన భారత్ చేరింది.ఈ కార్యక్రమంతో పాటు హర్యానాలో



రూ.12,470 కోట్లకు పైగా విలువైన పలు జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రధాని మోదీ జాతికి అంకితం చేసి, మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఇందులో - మిగతా3లో

# అమరావతిలో ఎకరం 8 కోట్లా

**న్యూఢిల్లీ, జూలై 17:**అమరావతి రాజధాని భూముల విలువ సరికొత్త రికార్డు సృష్టించింది. స్టార్ హోటళ్ల కోసం ఎకరానికి రూ.8.20 కోట్ల ధరను సీఆర్డీఏ నిర్ణయించింది. అమరావతిలో ఇప్పటి వరకు ప్రభుత్వ భూముల కేటాయింపుల్లో ఇదే అత్యధిక ధర. అదే సమయంలో ప్రైవేట్ స్కూళ్ల కోసం ఎకరానికి రూ.4.10 కోట్ల ధరతో ఐదు స్టార్ హోటళ్లు, ఐదు ప్రైవేట్ పాఠశాలల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించింది. అమరావతిలో రాజధాని నిర్మాణం వేగం పుంజుకుంటున్న వేళ సీఆర్డీఏ తీసుకున్న ఈ కీలక నిర్ణయం.. అమరావతి నగరానికి మరో మైలురాయిగా నిలిచిపోనుంది. అయితే, అమరావతిలో ఇప్పటివరకూ కేటాయించిన భూముల్లో ఇదే అత్యధిక రేటు.. స్టార్ హోటళ్లకు 9.19 ఎకరాలు.. ప్రైవేట్ స్కూళ్లకు 15.80 ఎకరాల భూమిని జ=ణూ కేటాయించింది. స్కూల్ నిర్మాణం కోసం 33ఏళ్ల పాటు భూమిని లీజుకు తీసుకోవచ్చు. ఇక.. హోటల్ నిర్మాణానికి కేటాయించిన భూమి.. ఎకరానికి రూ.8.20 కోట్ల ధర నిర్ణయించింది జ=ణూ..రాజధానిలో మూడు త్రీ స్టార్, రెండు ఫోర్ స్టార్ హోటళ్లు ఏర్పాటు చేయనున్నారు. హోటల్ భూములను ఫ్రీహోల్డ్ పద్ధతిలో కేటాయిస్తారు. హోటల్ ఏర్పాటు చేయాలంటే కనీసం రూ.75 కోట్ల పెట్టుబడి తప్పనిసరి. ప్రతి హోటల్‌లో కనీసం 125 గదులు ఉండాలి.



ప్రతి గది 5 స్టార్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. ప్రతి హోటల్ భవనంపై హెలిప్యాడ్ ఏర్పాటు చేయడం తప్పనిసరి. హోటల్ నిర్వహణకు కనీసం 175 మంది సిబ్బంది ఉండాలి. కన్వెన్షన్, బ్యాంకెట్ హాళ్లు ఏర్పాటు చేసి ఏడాదికి కనీసం 2,500 మందికి ఉపాధి కల్పించేలా ప్రణాళిక ఉండాలని సీఆర్డీఏ షరతు విధించింది.హోటళ్లను నిర్మించే సంస్థలు సీఆర్డీఏకు ప్రత్యేక సౌకర్యాలు కూడా కల్పించాలి. ప్రతి ఏడాది 15 రోజుల పాటు గదులను సీఆర్డీఏ వినియోగానికి ఉచితంగా అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వ సమావేశాలు, సదస్సుల కోసం బ్యాంకెట్ హాలును కూడా ఏడాదికి 15 రోజుల పాటు ఉచితంగా ఇవ్వాలి. ఏడాది లోపు బ్యాంకు గ్యారంటీ సమర్పించడంతో పాటు, నిర్ణీత గడువులో నిర్మాణాలు పూర్తి చేయాలి. ఒప్పంద నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు, బ్యాంకు గ్యారంటీ జప్తు వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని టెండర్లలో స్పష్టం చేసింది.రాజధానిలో నాణ్యమైన విద్యా సంస్థలను ప్రోత్సహించేందుకు ఐదు ప్రైవేట్ స్కూళ్ల ఏర్పాటుకు 15.80 ఎకరాల భూమిని కేటాయించింది. ఎల్‌కేజీ నుంచి ప్లస్–2 వరకు విద్య అందించే పాఠశాలలు ఏర్పాటు చేయాలని టెండర్లలో పేర్కొంది. స్కూళ్లకు ఎకరానికి రూ.4.10 కోట్ల ధర నిర్ణయించి, 33 ఏళ్ల లీజు ప్రాతిపదికన భూములు కేటాయించనుంది. తుళ్లూరు, నవులూరు, పెనుమాక, కృష్ణాయపాలెం, దొండపాడు ప్రాంతాల్లో ఈ స్కూళ్లు ఏర్పాటు కానున్నాయి.రాజధానికి తరలివస్తున్న ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, న్యాయవ్యవస్థ సిబ్బంది, దేశీయ–విదేశీ పెట్టుబడిదారులు, కన్సల్టెంట్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ హోటళ్లు, విద్యాసంస్థలకు సీఆర్డీఏ ప్రాధాన్యం ఇస్తోంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాల రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ఈ టెండర్లు మరో కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

# అమ్మాయిల లోదస్తులు రాత్రులు మాయం..

**డిటెక్టివ్ గా మారిన గాళ్స్...**

**బెంగళూరు, జూలై 17:**దేశ ఐటీ రాజధాని బెంగళూరులో విచిత్ర దొంగను పోలీసులు అరెస్ట్ చేశారు. బయట ఆరబెట్టిన మహిళల లోదుస్తులను దొంగతనం చేసిన వ్యక్తి సీసీటీవీకి చిక్కాడు. టెర్రస్‌పై ఉతికి ఆరబెట్టిన లోదుస్తులు రాత్రిపూట మాయం కావడం.. మర్నాడు ఉదయం మళ్లీ ప్రత్యక్షం కావడంతో ఇద్దరు మహిళలు రహస్యంగా సీసీటీవీ కెమెరాను అమర్చడంతో దొంగ దొరికిపోయాడు. దీంతో అసోంకి చెందిన డెలివరీ బాయ్ 23 ఏళ్ల అబ్దుల్ హుస్సేన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బెంగళూరు ఇందిరా నగర్‌లోని హోయసల నగర్‌లో ఈ వింత ఘటన వెలుగులోకి వచ్చింది.దాదాపు రెండు నెలలుగా యువతులు ఉతికి ఆరబెడుతున్న తమ లోదుస్తులు రాత్రిపూట అదృశ్యమవడం.. అంతకంటే విచిత్రమైన విషయం ఏమిటంటే, పోయిన బట్టలు మర్నాడే అదేచోట తిరిగి ప్రత్యక్షమవడం.. వాటి స్థానంలో ఒక కొత్తవి మాయకావడం... ఇలా కొద్ది రోజులుగా జరుగుతోంది. దీంతో టెర్రస్‌పైకి ఎవరు వస్తున్నారో తెలుసుకోవాలని ఆ మహిళలు నిర్ణయించుకుని.. రహస్యంగా సీసీటీవీ కెమెరాను అక్కడ అమర్చారు. జులై 2వ తేదీ తెల్లవారుజామున సుమారు 3 గంటలకు నిందితుడు టెర్రస్‌పైకి ప్రవేశిస్తుండగా అందులో రికార్డ్ అయింది. నిందితుడు ఇంతకుముందు తీసుకున్న అండర్ గార్మెంట్స్ తిరిగి అక్కడ పెట్టి, కొత్త బట్టలు వేసుకుని వెళ్లిపోవడం అందులో కనిపిస్తుంది.అక్కడ నుంచి వెళ్లిపోయే ముందు ఆ బట్టలతో అతడు అసభ్యకరమైన లైంగిక చర్యలకు పాల్పడటం కూడా రికార్డయ్యింది. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు నిందితుడు హుస్సేన్‌ను గుర్తించి అరెస్టు చేశారు. నిందితుడి మానసిక పరిస్థితి గురించి సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. అతడికి మానసిక విపరీత కోరికలు ఉన్నాయని, మహిళల మాదిరిగానే ప్రవర్తిస్తాడని అన్నారు. గతంలోనూ ఈ తరహా ఘటనలు జరిగాయని, ఇలాంటి మరిన్ని ఉన్నాయేమోనని దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన చెప్పారు.నిందితుడు ఇంటి బయట ఆరబెడుతున్న మహిళల లోదుస్తులను దొంగిలించి, రాత్రంతా వాటిని ధరించి, మర్నాడు ఉదయం వాటిని తిరిగి తీసుకొచ్చి, కొత్తవాటిని దొంగిలిస్తుంటాడని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలోని ఇతర ఇళ్లలో కూడా ఇలాంటి దొంగతనాలకు పాల్పడ్డాడా? అనే కోణంలో దర్యాప్తు సాగుతోందని ఆ అధికారి వెల్లడించారు.

# మీ పేరు ముందు డాక్టర్‌ను తొలగించండి: సుప్రీం కోర్టు

**ఇంటర్నెట్ డెస్క్:** ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో అత్యాచారానికి గురైన నాలుగేళ్ల చిన్నారి కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అత్యాచారానికి గురైన ఆ చిన్నారికి సరైన వైద్యం అందిచకపోవడంతో మృతి చెందడంతో సదరు వైద్యులపై సుప్రీంకోర్టు మండిపడింది. సరిగ్గా విధులు నిర్వహించనప్పుడు పేరుకు ముందు డాక్టర్ అనే పదాన్ని రాసుకునే హక్కు ఆ వైద్యులకు లేదని వ్యాఖ్యానించింది. ఆ పసిపాప విషయంలో మానవత్వం చూపించి ఉంటే.. సరైన వైద్య సదుపాయాలు లేనప్పుడు ఆ బిడ్డను మరో ఆస్పత్రికి పంపేవారని సుప్రీంకోర్టు పేర్కొంది. బాధితురాలి కుటుంబం పేదది కావడం, వైద్య ఖర్చులు భరించలేకపోవడం వల్లే ఆ చిన్నారి ప్రాణాలను నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేసింది.

**అసలు ఏం జరిగిందంటే?**

మార్చి 16న ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఓ వ్యక్తి చాక్లెట్లు కొనిస్తానని చెప్పి నాలుగేళ్ల చిన్నారిని తన వెంట తీసుకెళ్లాడు. అనంతరం బాలికపై అత్యాచారానికి పాల్పడి.. అక్కడి నుంచి పారిపోయాడు. తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలో ఉన్న బాలికను కుటుంబ సభ్యులు గుర్తించారు. తొలుత రెండు ప్రైవేట్ ఆస్పత్రులకు తీసుకెళ్లగా... బాలికను చేర్చుకునేందుకు వైద్యులు నిరాకరించారు. చివరకు ఘజియాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అయితే అప్పటికే చిన్నారి మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.ఈ ఘటనపై విచారణకు సుప్రీం కోర్టు నియమించిన సిట్.. వైద్యులు, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు గుర్తించింది. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేయకపోవడంతో పోలీసులపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అలానే సకాలంలో చిన్నారికి చికిత్స అందించని రెండు ప్రైవేట్ ఆస్పత్రుల



వైద్యులను తీవ్రంగా మందలించింది. మృతురాలి కుటుంబానికి పరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# చైనా దగ్గర వందల సంఖ్యలో స్టెల్త్ యుద్ధ విమానాలు..

**ఇండియా దగ్గర ఎన్ని ఉన్నాయంటే..**

**ఇంటర్‌నెట్ డెస్క్:** భారత్–చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో.. రక్షణ రంగంలో భారత్‌ను ఆందోళనకు గురిచేసే ఓ సంచలన నివేదిక వెలుగులోకి వచ్చింది. శత్రుదేశాల రాడార్ల కంటికి చిక్కకుండా దాడులు చేయగల స్టెల్త్ యుద్ధ విమానాల విషయంలో చైనా భారత్ కంటే వందల రెట్లు ముందంజలో ఉందని యూఎస్ డిఫెన్స్ జర్నల్ 'ది వార్ జోన్' వెల్లడించింది.వెటరన్ చైనా మిలటరీ వాచర్ ఆండ్రియాస్ రుప్రెచ్ట్ రాసిన ఆ నివేదిక ప్రకారం.. అత్యంత అధునాతనమైన యుద్ధ విమానాలు 'జే–20 మైటీ డ్రాగన్' ఉత్పత్తిని చైనా ఊహించని స్థాయిలో పెంచేసింది. ప్రస్తుతం చైనా సైన్యం వద్ద ఏకంగా 500 ఆపరేషనల్ స్టెల్త్ ఫైటర్ జెట్లు ఉన్నాయి. చైనా యుద్ధ ప్రాతిపదికన వందల సంఖ్యలో స్టెల్త్ విమానాలను సిద్ధం చేసుకుంటోంది. ప్రస్తుతానికి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ వద్ద ఒక్క స్టెల్త్ యుద్ధ విమానం కూడా లేదు. చైనా ఇప్పటికే ఈ జే–20 రకం యుద్ధ విమానాలను భారత సరిహద్దులకు 150 కిలోమీటర్ల దూరంలో మోహరించింది. ఆధునిక యుద్ధాలలో ఈ విమానాలు శత్రువుల ఎయిర్ డిఫెన్స్ వలయాన్ని సులభంగా ఛేదించి మొదటి దెబ్బ కొట్టగలవు. భారతదేశం స్వదేశీ సాంకేతికతతో స్టెల్త్ ఫైటర్ 'ఆమ్కా'ని అభివృద్ధి చేస్తోంది. అయితే, ఆ యుద్ధ విమానాలు పూర్తి స్థాయిలో సైన్యంలోకి రావడానికి మరో పదేళ్ల సమయం పడుతుంది.

# డీలిమిటేషన్ బిల్లు
# గులాబీలో అయోమయం

**హైదరాబాద్, జూలై 17:**భారతీయ జనతా పార్టీ మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ ఉంటుంది భారత రాష్ట్ర సమితి. ఆ పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భారతీయ జనతా పార్టీ అధినాయకత్వం మీద ఇష్టానుసారంగా మాట్లాడేవారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని.. హోం శాఖ మంత్రి అమిత్ షా ను తీవ్రస్థాయిలో విమర్శించేవారు. ఒక దశలో తన సొంత పత్రికలో ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయించేవారు. అయితే ఇప్పుడు సీన్ మారినట్టు కనిపిస్తోంది. భారతీయ జనతా పార్టీ విషయంలో భారత రాష్ట్ర సమితి వైఖరి మారిపోయినట్టు కనిపిస్తోంది.ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిన పార్లమెంటు నియోజకవర్గం ప్రక్రియపై రాజకీయ పార్టీలు వాటి లక్ష్యాలకు అనుగుణంగా స్పందిస్తున్నాయి. అయితే ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి ఒకరకంగా ట్విస్ట్ ఇచ్చింది. కెసిఆర్ సూచనల మేరకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అత్యంత వ్యూహాత్మకంగా ఒక ప్రకటన చేశారు. డీ లిమిటేషన్ బిల్ మీద ఇప్పటివరకు కెసిఆర్ ప్రతికూలమైన స్వరాన్ని వినిపించారు. ఇప్పుడు ఒకసారిగా గొంతు సవరించుకున్నారు. తన కుమారుడు కేటీఆర్ ద్వారా డీలిమిటేషన్ బిల్లుకు పార్టీ తరఫునుంచి జై కొడుతున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్య వాటా తగ్గకుండా ఉండాలని.. అప్పుడే సపోర్ట్ చేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్లో 24% వాటా ఉంది. దీనిని వచ్చే రోజుల్లో కూడా అదే విధంగా కొనసాగించాలి. ఇది డిమాండ్ ను కేటీఆర్ మళ్లీ తెరపైకి తీసుకొచ్చారు.జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఉంటే దక్షిణాది రాష్ట్రాలకు విపరీతంగా అన్యాయం జరుగుతుందని గతంలో కేసీఆర్ అనేవారు. ఇప్పుడు అదే మాటను కేటీఆర్ కూడా అంటున్నారు. అంతేకాదు దక్షిణాది రాష్ట్రాలు పకడ్బందీగా అభివృద్ధి చెందుతున్నాయని.. అటువంటి రాష్ట్రాల మీద కేంద్రం డి లిమిటేషన్ పేరుతో కత్తి దూయకూడదని కేటీఆర్ చెబుతున్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలిగితే తాము తీవ్రంగా స్పందిస్తామని కేటీఆర్ హెచ్చరించారు.పార్లమెంట్లో ప్రస్తుతం 543 స్థానాలు ఉన్నాయి. ఈ ప్రకారం సౌత్ స్టేట్స్ మొత్తం కలిపి 24 శాతం బాట కలిగి ఉన్నాయి. వచ్చే రోజుల్లో సీట్ల సంఖ్య యావ శాతం ఫార్ములా ప్రకారం పెరిగిపోతే.. అప్పుడు దక్షిణాది రాష్ట్రాల వాటా తగ్గదు. కేటీఆర్ అంటున్నట్టుగానే 24 శాతం వాటా ఉంటుంది. అలాంటప్పుడు కేటీఆర్



హెచ్చరించడంలో అర్థం ఏముంది. దక్షిణ ప్రాంతానికి చెందిన ప్రజల ప్రయోజనాలను కాపాడే ఫార్ములాను బిల్లులో చేర్చాలని కేటీఆర్ అంటున్నారు. ఈ ప్రకారం చూసుకుంటే డిలిమిటేషన్ బిల్లు కు గులాబీ పార్టీకి ఎటువంటి అభ్యంతరం లేదు . మరి ఇన్ని రోజులపాటు డీ లిమిటేషన్ బిల్లు మీద వ్యతిరేక వార్తలు రాసిన భారత రాష్ట్ర సమితి కరపత్రిక నమస్తే తెలంగాణ పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకుంటే. . అత్యంత బాధగా ఉంటుంది. పాపం..

**కేటీఆర్ కు తత్వం తెలిసొచ్చిందా**

రాజకీయాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పరాజయంపై ఆయన మొదటిసారి అత్యంత పారదర్శకంగా.. ఆత్మపరిశీలనాత్మకంగా స్పందించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఎంపీ వద్దిరాజు నివాసంలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. ఓటమికి గల కారణాలను ముక్కుసూటిగా అంగీకరించారు. "మా కళ్లు నెత్తికెక్కాయి కాబట్టే మూడోసారి అధికారంలోకి రాలేకపోయాం. ఈ ఓటమిలో 100 శాతం మా తప్పులే ఉన్నాయి. ప్రజల తీర్పును గౌరవిస్తూనే.. మా లోపాలను తప్పకుండా సరిదిద్దుకుంటాం" అని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ 1.8 శాతం ఓట్ల వ్యత్యాసం గత ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలు బలంగా నమ్మారని కేటీఆర్ పేర్కొన్నారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉండటంతో ఇతరులకు కూడా ఒక అవకాశం ఇవ్వాలని ఓటర్లు భావించారని ఆయన అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ కేవలం 1.8% ఓట్ల తేడాతో అంటే దాదాపు నాలుగు లక్షల ఓట్ల వ్యత్యాసంతోనే అధికారాన్ని కోల్పోయిందని గుర్తు చేశారు. అయితే 2018 ఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి బీఆర్ఎస్ ఓటు బ్యాంకు దాదాపు 10% తగ్గడం వాస్తవమేనని ఆయన అంగీకరించారు.కాంగ్రెస్, బీజేపీలపై విమర్శల బాణాలు రాబోయే రోజుల్లో తెలంగాణలో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉంటుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాధికారం కోసం తహతహలాడుతున్న బీజేపీకి ఇక్కడ కనీసం సీఎం అభ్యర్థి లేరని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తరహా ఫలితాలే పునరావృతమవుతాయని.. బీజేపీకి డిపాజిట్లు కూడా దక్కవని జోస్యం చెప్పారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవీకాలం చివరి ఆరు నెలల్లో ఏదో మ్యాజిక్ చేసి మళ్లీ అధికారంలోకి వస్తామని పగటికలలు కంటున్నారు. కానీ, ప్రజలు కాంగ్రెస్ మార్కు మోసపూరిత ప్రయత్నాలను అస్సలు నమ్మరు." అని కేటీఆర్ అన్నారు. మెట్రో విస్తరణ, డీలిమిటేషన్ అంశాలపై స్పష్టత హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలోనే రాయదుర్గం నుండి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రో పనుల టెండర్లు పూర్తి చేసి, ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించామని తెలిపారు. 24 నెలల్లో పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టు టెండర్లను కాంగ్రెస్ రాగానే రద్దు చేసిందని, ఇప్పుడు 28 నెలల తర్వాత మళ్లీ కొత్తగా ప్రకటిస్తూ డ్రామాలు ఆడుతోందని ఆరోపించారు. పార్టీనే సుప్రీం గతకొద్ది రోజులుగా 'టీఆర్ఎస్' పేరుతో కొత్త పార్టీ రిజిస్ట్రేషన్ అవుతుందనే ప్రచారంపై కేటీఆర్ స్పందించారు. ఎవరైనా ఆ పేరును తిరిగి వాడాలని చూస్తే బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు ఖచ్చితంగా అభ్యంతరం వ్యక్తం చేస్తారని, ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేసి ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా "తాను అయినా, మరెవరైనా సరే.. పార్టీ కంటే పెద్దవాళ్లు కాదు. పార్టీనే సుప్రీం" అని కేటీఆర్ కేడర్‌కు స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. మొత్తానికి కేటీఆర్ చేసిన ఈ ఆత్మపరిశీలన వ్యాఖ్యలు బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త చర్చకు దారితీశాయి. తప్పులను ఒప్పుకుంటూనే భవిష్యత్తులో కాంగ్రెస్‌పై పోరాటానికి పార్టీని సమాయత్తం చేసే వ్యూహంతో కేటీఆర్ ఉన్నట్లు స్పష్టమవుతోంది.

# అభివృద్ధి కోసం నిధులిస్తే జీతాలకు, కరెంట్ బిల్లులకు మళ్లిస్తారా?

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**రాజన్న సిరిసిల్ల:**సిరిసిల్లలో రూ.105 కోట్లతో కార్గిల్ చెరువు పునరుద్దరణ పనులకు కేంద్ర మంత్రి శంకుస్థాపన జిల్లా కలెక్టర్, ఎస్పీసహా ఉన్నతాధికారుల హాజరు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం విడుదల చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతభత్యాలకు మళ్లించడం దుర్మార్గమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో సర్పంచులను బెదిరించి, ఒత్తిడి తెస్తోందన్నారు. అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులను కరెంట్ బిల్లులు, జీతాలకు ఎట్లా మళ్లిస్తారు? ఇది నిబంధనలకు విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే కేంద్రానికి లేఖ రాయాల్సి ఉంటుంది. అవసరమైతే ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తాం అని చెప్పారు. గ్రామ పంచాయతీల కరెంట్ బిల్లులు, సిబ్బంది జీత భత్యాలకు కూడా నిధులివ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందా అని మండిపడ్డారు.సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్ల పట్టణంలో పర్యటించారు. జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, ఎస్పీ మహేశ్ బి.గీతే, పలువురు ఉన్నతాధికారులు మంత్రికి స్వాగతం పలికారు. ఆయా అధికారులతోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షుడు



రెడ్డబోయిన గోపీ, స్థానిక బీజేపీ నేతలతో కలిసి అమ్రుత్ 2 స్కీం కింద రూ.105 కోట్ల నిధుల అంచనా వ్యయంతో చేపట్టిన కార్గిల్ చెరువు పునరుద్దరణ, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. పక్కనే ఉన్న కార్గిల్ యుద్ధ శకటాన్ని సందర్శించారు. కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పించారు. జై జవాన్, జై కిసాన్ అంటూ నినదించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే:అమ్రుత్ 2 స్కీం కింద రూ.1.32 కోట్లతో కార్గిల్ చెరువు పునరుద్దరణ, సుందరీకరణ పనులు చేపట్టి ఈ చెరువును సుందరంగా తీర్చిదిద్దుతాం. మురుగునీరు రాకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటాం. దీంతోపాటు సిరిసిల్ల పట్టణ ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణంలో ఈ చెరువును సందర్శించేలా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం. లేనిపక్షంలో చర్యలు తప్పవని చెప్పాం. అమ్రుత్ కింద కేంద్రం పెద్ద ఎత్తున నిధులిస్తున్నా గడువులోగా పనులు చేయడం లేదు. దీనివల్ల నిధులు వెనక్కు వెళ్లే ప్రమాదముంది. ఇదే విషయాన్ని కాంట్రాక్టర్ కు చెప్పిన. ఏదో ఒక రాజకీయ నాయకుడిని పట్టుకోవడం, రాష్ట్రమంతా కాంట్రాక్ట్ పని తీసుకోవడం, సరిగా పనులు చేయకుండా నాణ్యత లేకుండా ఇబ్బంది పెట్టడం కొంతమందికి అలవాటుగా మారింది. ఎక్కడా పూర్తి స్థాయిలో పనులు చేయడం లేదు. ఇతర కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వకుండా సిండికేట్ లా మారి ఇబ్బందులు పెడుతున్నారు ఇకపై అట్లా జరగకుండా చూస్తున్నాం.

## భారత్‌లో తొలి హైడ్రోజన్ రైలును
# ప్రారంభించిన ప్రధాని మోదీ..

- మొదటి పేజీ తరువాయి

భాగంగా సుమారు రూ.9,680 కోట్ల వ్యయంతో నిర్మించిన 158 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-అమృత్‌సర్-కత్రా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ వల్ల ఢిల్లీ-కత్రా ప్రయాణ సమయం 14 గంటల నుంచి 6 గంటలకు, ఢిల్లీ-అమృత్‌సర్ ప్రయాణ సమయం 8 నుంచి 4 గంటలకు తగ్గనుంది. ఇది వైష్ణోదేవి యాత్రికులకు, పర్యాటకులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.అదేవిధంగా అంబాలా-కాలా అంబ్, జింద్-గోహానా జాతీయ రహదారులను కూడా జాతికి అంకితం చేశారు. జింద్-గోహానా రహదారి వల్ల ప్రయాణ సమయం రెండు గంటల నుంచి 40 నిమిషాలకు తగ్గనుంది. హన్సీ-బరవాలా రహదారి విస్తరణ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.కురుక్షేత్ర నగరంలో రైల్వే క్రాసింగ్‌ల వద్ద ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిర్మించిన ఎలివేటెడ్ రైల్వే ట్రాక్‌ను కూడా ప్రధాని ప్రారంభించారు. ఇది రైలు, రోడ్డు రవాణా వ్యవస్థల సామర్థ్యాన్ని పెంచుతుంది.రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా భివానీలోని పండిట్ నేకీ రామ్ శర్మ ప్రభుత్వ వైద్య కళాశాల, నార్నౌల్‌లోని మహర్షి చ్యవన్ మెడికల్ కాలేజీ, రావు తులారామ్ ఆసుపత్రిని జాతికి అంకితం చేశారు. ఈ సంస్థల ద్వారా హర్యానాలో వైద్య విద్య, ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి.వీటితో పాటు సిక్కు గురువుల చరిత్ర, వారి త్యాగాలు, దేశ సంస్కృతికి వారు అందించిన సేవలను ఆధునిక టెక్నాలజీతో ప్రదర్శించేందుకు కురుక్షేత్రలో నిర్మించనున్న సిక్కు మ్యూజియానికి ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులన్నీ హర్యానా సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తాయని ప్రభుత్వం పేర్కొంది.

**హైడ్రోజన్ రైలు ప్రత్యేకతలు ఇవే..**

హైడ్రోజన్ రైలు సాధారణ విద్యుత్ రైళ్లలా కాకుండా, తన శక్తిని తానే స్వయంగా ఉత్పత్తి చేసుకుంటుంది. ఇందులోని 1,200 కిలోవాట్ల సామర్థ్యం గల ప్రొటాన్ ఎక్స్‌ఛేంజ్ మెంబ్రేన్ ఫ్యూయెల్ సెల్ ప్లాంట్‌లో హైడ్రోజన్, ఆక్సిజన్ల మధ్య రసాయన చర్య జరిగి విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ విద్యుత్ 3,200 హెచ్‌పీ ప్రొపల్షన్ వ్యవస్థ ద్వారా మోటార్లకు అంది, రైలు గంటకు దాదాపు 75 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా చేస్తుంది. ఇంధన దహనచర్య లేకపోవడం వల్ల హైడ్రోజన్ రైలు నుంచి కేవలం నీటి ఆవిరి, వేడి మాత్రమే వెలువడుతాయి. హానికారక కర్బన ఉద్గారాలు, శబ్ద కాలుష్యం లేని పర్యావరణహిత ప్రయాణం వీలవుతుంది. ఈ రైలులో అత్యున్నత రక్షణ ప్రమాణాలతో కూడిన పలు అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. హైడ్రోజన్ లీకేజీలు, వేడి లేదా మంటలను క్షణాల్లో గుర్తించి అప్రమత్తం చేసే ఆటోమేటిక్ షట్‌ఆఫ్ వ్యవస్థను సెటప్ చేశారు. నిరంతర వెంటిలేషన్ సౌకర్యం వల్ల ఒకవేళ లీకేజీ జరిగినా గ్యాస్ గాల్లో కలిసిపోతుంది. లోకోపైలట్ కేబిన్‌ను సైతం ప్రత్యేకంగా డిజైన్ చేసి, అన్ని భద్రతా అంశాలను పర్యవేక్షించేలా ఇందులో స్క్రీన్‌ను అమర్చి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఈ రైలు నిర్వహణ కోసం జింద్‌లో ప్రత్యేకంగా హైడ్రోజన్ నిల్వ, డిస్పెన్సింగ్ కేంద్రాన్ని నిర్మించారు.తొలి దశలో ఈ హైడ్రోజన్ రైలు నార్త్ రైల్వే పరిధిలోని హర్యానాలోని జింద్- సోనిపత్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో 12 స్టేషన్లలో హాల్ట్ ద్వారా ప్రయాణించనుంది. రానున్న రోజుల్లో కల్కా- షిమ్లా వంటి మార్గాల్లోనూ హైడ్రోజన్ రైళ్లను ప్రవేశపెట్టనున్నారు. ప్రపంచవ్యాప్తంగా జర్మనీ, చైనా వంటి దేశాల్లో 2 నుండి 4 కోచ్‌లతో మాత్రమే హైడ్రోజన్ రైళ్లు నడుస్తుండగా, భారత్ రికార్డు స్థాయిలో 10 కోచ్‌లతో, ఒకేసారి 2,600 మంది ప్రయాణించేలా రైలును తీసుకొచ్చారు.

# డీ లిమిటేషన్ బిల్లుకు కాంగ్రెస్ సపోర్టా..

- మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీ సీట్ల పునర్ విభజన వైఎస్సార్ కి బాగా కలిసి వచ్చింది. ఇపుడు కూడా రేవంత్ రెడ్డి అదే జరుగుతుందని భావిస్తున్నారు అంటున్నారు.ఇక రాజకీయంగా చూస్తే వ్యతిరేక ఓట్లు భారీగా వచ్చే ఎన్నికల్లో చీలిపోతాయని కూడా రేవంత్ రెడ్డి అంచనా కడుతున్నారు. విపక్షంలో బీజేపీ బీఆర్ఎస్ రెండూ పోటా పోటీగా ఉన్నాయి. ఈ రెండూ కలిసేది లేదు అని అంటున్నారు. కలుస్తాయని అందుకే పెద్ద ఎత్తున రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు. ఇదంతా వ్యూహాత్మకం అని అంటున్నారు. ఈ రెండు పార్టీ కలిసినా అప్పటికి అది బూమరాంగ్ అవుతుందని విడిగా పోటీ చేస్తే కనుక కచ్చితంగా యాంటీ ఇంకెంబెన్సీని పంచుకుంటాయని దాంతో మరోసారి గెలుపు బాట కాంగ్రెస్ దే అని రేవంత్ రెడ్డి పూర్తి ధీమాతో ఉన్నారు అని అంటున్నారు.

# అల్పపీడనం...

- మొదటి పేజీ తరువాయి

కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యంతో పాటు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురవనున్నాయి. మిగిలిన జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.ఉత్తర ఒడిశా – పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ గురువారం తెలిపింది. అల్పపీడనం, ద్రోణి ప్రభావంతో శుక్రవారం నాడు ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి జల్లులు పడతాయని పేర్కొంది. ఈ జిల్లాల్లో బలమైన ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉందని ప్రజలను అప్రమత్తం చేసింది. శనివారం నుంచి ఈ నెల 22వ తేదీ వరకు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో బలమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.మరోవైపు, తెలంగాణలో నిన్న పలు జిల్లాల్లో అక్కడక్కడా ఓ మోస్తరు వర్షాలు, తేలికపాటి జల్లులు కురిశాయి. అత్యధికంగా రంగారెడ్డి జిల్లా రెడ్డిపల్లిలో 4.3 సెంటీమీటర్లు, నల్గొండ జిల్లా చండూరులో 3.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. వర్ష సూచన ఉన్నప్పటికీ పలు జిల్లాల్లో సాధారణం కంటే 3 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముఖ్యంగా నిజామాబాద్‌లో గరిష్టంగా 35.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇది ఈ సమయంలో సాధారణం కంటే 3.5 డిగ్రీలు అధికమని తెలిసిందే.

# బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు హైకోర్టు అనుమతి...

- మొదటి పేజీ తరువాయి

ఆశ్రయించింది. లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సభ నిర్వహించాలని స్పష్టం చేస్తూ అనుమతించింది.ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ సభను నిర్వహిస్తోంది. ముఖ్యంగా ప్రియాంక గాంధీ ప్రకటించిన 'యూత్ డిక్లరేషన్' అమలు, నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం వంటి అంశాలను ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు.కోర్టులో విచారణ సందర్భంగా, ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం శాంతిభద్రతల సమస్యలు తలెత్తవచ్చని, పార్కింగ్ సౌకర్యం కూడా సరిగా లేదని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం, 17 రోజుల క్రితమే దరఖాస్తు చేసుకున్నా ఎందుకు నిర్ణయం తీసుకోలేదని అధికారులను ప్రశ్నించింది. చివరికు, రోడ్లను దిగ్బంధించడం లేదా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకుండా సభను శాంతియుతంగా నిర్వహించాలని బీఆర్ఎస్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# రిజర్వ్‌డ్ స్థానాలపై కమలం గురి

- మొదటి పేజీ తరువాయి

అత్యంత కీలకమని, ఆ స్థానాలను టార్గెట్ చేస్తూనే పార్టీ శ్రేణులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో దళిత ఓటర్లు అత్యంత నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న స్థానాల ప్రకారం చూస్తే, మొత్తం 119 అసెంబ్లీ స్థానాల్లో 19 స్థానాలు షెడ్యూల్డ్ కులాలకు రిజర్వ్ చేయబడ్డాయి. అలాగే మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో 3 స్థానాలు ఎస్సీలకు రిజర్వ్ అయి ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఇవి డబుల్ అయ్యే అవకాశం ఉంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రిజర్వ్‌డ్ స్థానాల్లో కాంగ్రెస్ ఏకపక్షంగా 14 స్థానాలను గెలుచుకోగా... బీజేపీ మాత్రం ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. అందుకే, ఈసారి ఆ పొరపాట్లను సరిదిద్దుకుని, క్షేత్రస్థాయి నుంచి పక్కా ప్లాన్‌తో వెళ్లాలని కమలదళం భావిస్తోంది.ఎస్సీ స్థానాలపై బీజేపీ కన్నేయడానికి అనేక కారణాలున్నాయి. రాష్ట్రంలో దాదాపు ప్రతీ నియోజకవర్గంలోనూ దళిత ఓటర్లు గెలుపోటములను శాసించే స్థాయిలో ఉన్నారు. ఈ వర్గాన్ని తమ వైపు తిప్పుకోకుండా తెలంగాణలో అధికారం సాధించడం అసాధ్యమని బీజేపీ అగ్రనాయకత్వం గుర్తించింది. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుంది, రిజర్వేషన్లను రద్దు చేస్తుంది.. అంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టడం బీజేపీ ప్రధాన ఉద్దేశం. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారానే అక్కడ దళితులకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు లభించాయని, రిజర్వేషన్లను కాపాడిన హిస్టరీ కేవలం బీజేపీదేనని ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తోంది.ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన మూసీ సుందరీకరణ ప్రాజెక్టు వల్ల పేద దళిత బస్తీల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, వారికి సరైన పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందనే విమర్శను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది. దళితులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారనే భావనను కలిగించడం ద్వారా కాంగ్రెస్ మైలేజ్‌ను తగ్గించవచ్చనేది కమలనాథుల వ్యూహం.రాబోయే రోజుల్లో ఎస్సీ నియోజకవర్గాల్లో జెండా ఎగరేయడానికి బీజేపీ ఒక పక్కా రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. బూత్ స్థాయి నుంచి ఎస్సీ మోర్చా కార్యకర్తలను యాక్టివ్ చేయడం, ప్రతీ దళిత వాడలోనూ స్థానిక సమస్యలపై పోరాటాలు చేయడం ఇందులో భాగం. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత సంక్షేమ పథకాలు (ముద్రా లోన్లు, స్టాండప్ ఇండియా, పీఎం ఆవాస్ యోజన వంటివి) లబ్ధిదారుల ఇళ్లకు చేరేలా డోర్-టు-డోర్ క్యాంపెయిన్ నిర్వహించేందుకు పార్టీ సిద్ధమవుతోంది. దేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ వంటి దళిత, గిరిజన వర్గాలకు అత్యున్నత పదవులు కల్పించిన ఘనత బీజేపీదేనని చాటిచెప్పడం ద్వారా దళితులలో నమ్మకాన్ని పెంచాలని భావిస్తోంది.మొత్తానికి, గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ఈసారి ఎస్సీ స్థానాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన బీజేపీ.. తెలంగాణలో తన పొలిటికల్ మైలేజ్‌ను పెంచుకోవడానికి గట్టిగానే ప్లాన్ చేస్తోంది.

# పాదయాత్రలకు నేతలు..

- మొదటి పేజీ తరువాయి

రాబోయే రోజుల్లో ఈ వ్యూహాలు ఎంతవరకు వర్కవుట్ అవుతాయో చూడాలి తెలుస్తోంది.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడం, రానున్న ఎన్నికలకు సంస్థాగతంగా సిద్ధమవడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యంగా భావిస్తున్నారు. ప్రజల స్పందనను బట్టి ఈ యాత్రలు రానున్న ఎన్నికల రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

వార్తాతరంగాలు

శనివారం 18 జూలై 2026

# సిబిఐటి పరీక్షల అవకతవకలపై చర్యలు తీసుకోవాలి...

**పిడిఎస్ యూ డిమాండ్**

**హైదరాబాద్:**సిబిఐటి పరీక్షల విభాగంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి అవకతవకలకు పాల్పడిన వారిపై ఓయూ విసి ప్రొఫెసర్ కుమార్ చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు విజృంభన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద పిడిఎస్యు విజృంభణ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ మూడు నెలల క్రితం జరిగిన అవినీతి అక్రమాల నేపథ్యంలో సిబిఐటి లో ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లు కొట్లాడుకోవడం జరిగిందన్నారు. ఇంత జరుగుతున్న ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ నరేష్ రెడ్డి ఈ విషయంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఏదో ఒక కమిటీ వేసి విచారణ జరుగుతున్న నేపథ్యంలో కంట్రోలర్ శశికాంత్ ను సైతం బాధ్యతలు నుంచి తప్పించడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. విచారణలో ఎటువంటి పురోగతి లేదని దీనిపై వీసీ స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడిన నలుగురు విద్యార్థుల పేర్లను విడుదల చేయడం జరుగుతుందని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# పురుషులను గౌరవించడం మన సంప్రదాయం'..

**ఫ్రీ బస్ వేళ ఆర్టీసీ బస్సులో ఇంట్రెస్టింగ్ బోర్డు**




**నల్గొండ, జూలై 17:**ఆర్టీసీ బస్సులో 'పురుషులను గౌరవించడం మన సంప్రదాయం' అని రాసి ఉన్నట్లు కనిపించే ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫొటో సూర్యాపేట రూట్ బస్సులో తీసిందిగా ప్రచారం జరుగుతుండగా.. దీనిపై నెటిజన్లు సరదాగా వ్యాఖ్యలు చేస్తున్నారు. అయితే ఈ బోర్డు నిజమైనదా లేదా ఏఐ, డిజిటల్ ఎడిటింగ్‌తో రూపొందించారా అనే విషయంపై స్పష్టత లేదు. తెలంగాణ ఆర్టీసీ కూడా ఇప్పటివరకు దీనిపై అధికారికంగా స్పందించలేదు.తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సులు, ప్రయాణాలకు సంబంధించిన పోస్టులు, మహిళల కొట్లాటలు సోషల్ మీడియాలో తరచూ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా ఓ ఆర్టీసీ బస్సులో కనిపించిన బోర్డు నెట్టింట పెద్ద చర్చకు దారితీసింది. సాధారణంగా బస్సుల్లో కనిపించే 'స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయం' అనే సందేశానికి బదులుగా ' పురుషులను గౌరవించడం మన సంప్రదాయం ' అని రాసి ఉన్నట్లు కనిపించే ఫొటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.ఈ ఫొటో సూర్యాపేట రూట్‌లో నడిచే ఆర్టీసీ బస్సులో తీసింది అని పలువురు నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా చెబుతున్నారు. దీంతో నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. "ఇన్నాళ్లకు మాకు కూడా గౌరవం దక్కింది", "ఇకపై బస్సులో సీటు దొరికే అవకాశముంది" అంటూ కొందరు పురుషులు సరదాగా ఫన్నీ కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు ఈ బోర్డు నిజంగా ఆర్టీసీ ఏర్పాటు చేసిందా లేక ఎవరైనా సరదాగా మార్చారా అంటూ సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.అయితే ఈ ఫొటో నిజమైందా కాదా అనేది మాత్రం స్పష్టత లేదు. కొందరు నెటిజన్ల అభిప్రాయం ప్రకారం.. అసలు బోర్డుపై ఉన్న స్త్రీలను అనే పదాన్ని డిజిటల్ ఎడిటింగ్ లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో 'పురుషులను'గా మార్చి సోషల్ మీడియాలో వైరల్ చేశారని పేర్కొంటున్నారు. ఇప్పటివరకు ఈ బోర్డు నిజమైందా లేక ఎడిట్ చేసిందా అనే దానిపై తెలంగాణ ఆర్టీసీ అధికారుల నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లో ఉన్న నేపథ్యంలో బస్సుల్లో సీట్ల కొరత, ప్రయాణ అనుభవాలపై ఇప్పటికే సోషల్ మీడియాలో అనేక మీమ్స్, ట్రోల్స్, పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు ఈ బోర్డు కూడా వైరల్ కావడంతో.. మరోసారి చర్చనీయాంశంగా మారింది. అయితే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ప్రతి ఫొటోను నిజమని నమ్మే ముందు అధికారిక సమాచారం కోసం వేచి చూడాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ట్యాంకర్లే దిక్కాయే..!

**కొండాపూర్ డివిజన్ పరిధిలో ప్రజలకు తీరని నీటి కష్టాలు**




**కొండాపూర్(హైదరాబాద్):** వర్షాలు పడకపోవడంతో ఎన్నడూ లేని విధంగా జూలై చివర కూడా ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదు. కొండాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న కాలనీవాసులకు నీటి సరఫరా తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా బోరు బావులు పూర్తిగా ఎండిపోయాయి. స్థానికులు మొత్తం ట్యాంకర్లపైనే ఆధారపడాల్సి వస్తోంది. కులాయిల నీటి సరఫరా గంట నుంచి అరగంటకు కుదించారు. పై నుంచి నీటి సరఫరా తగ్గడంతో తప్పనిసరి పరిస్థితిలో కులాయిలకు సరఫరా సమయాన్ని తగ్గించాల్సి వచ్చిందని అధికారులు అంటున్నారు. ఇఇ.యజూస్త్రకొండాపూర్ తులిప్ వద్ద ఓవర్‌హెడ్ ట్యాంకుకు మెయిన్ రిజర్యాయర్ నుంచి ఫిబ్రవరి వరకు 19 గంటలు నీటిని సరఫరా చేసేవారు. కానీ ప్రస్తుతం 14 గంటలు మాత్రమే సరఫరా జరుగుతుందని తెలిపారు. ఈ ఓవర్ హెడ్ ట్యాంకు నుంచే దాదాపు 10 నుంచి 15 కాలనీలకు కులాయిల ద్వారా, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. గత సంవత్సరం జూలైలో కేవలం 40 ట్యాంకర్ల నీటి సరఫరాకు డిమాండ్ ఉండేది. కానీ ఈ జూలైలో మాత్రం ప్రతీ రోజు 200 ట్యాంకర్లకు డిమాండ్ పెరిగింది. పై నుంచి నీటి పరిణామం తగ్గి వినియోగదారుల నీటి అవసరాలు పెరగడంతో అ?ధికారులు తలలు పట్టుకుంటున్నారు. వర్షాలు పడితే కానీ ఈ పరిస్థితి మారదని అధికారులు అంటున్నారు.

**రోజు విడిచి రోజు వదులుతున్నారు..**

నీటికి చాలా ఇబ్బంది పడుతున్నాం. నల్లా నీటిని కేవలం అరగంట మాత్రమే రోజు విడిచి రోజు వదులుతున్నారు. బోరుబావులు పనిచేయడం లేదు. ట్యాంకర్ల నీరే ఆధారం. ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి. అధికారులను అడిగితే పై నుంచి వచ్చే నీటి సరఫరా తగ్గిందని చెప్తున్నారు.

# మైనర్ బాలిక ఆత్మహత్య

**పోలీసుల అదుపులో ట్యూషన్ టీచర్**

**హైదరాబాద్:**కూకట్ పల్లి పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జనతా నగర్ లో 14 ఏళ్ల మైనర్ బాలిక ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యగా చేసుకున్న ఘటనలు స్కూల్లో ఉన్న ట్యూషన్ టీచర్ నరేష్ అనే వ్యక్తి కారణమని తండ్రి త్రిలోచన్ సాహూ తెలిపారు. తన కూతురు ఆత్మహత్య చేసుకుంటున్న సమయంలో నరేష్ కు వీడియో కాల్ చేసి మరి ఆత్మహత్య చేసుకుందని ఆరోపించారు. మా అమ్మాయిని ఎంత ఇబ్బంది పెడితే ఈ పని చేసి ఉంటాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు కూకట్ పల్లి పోలీసులు న్యాయం చేసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం నరేష్ ను కూకట్ పల్లి పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఘటన పైన దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెల్లడించారు.

# వివాదంలో ఆర్ ఎస్ ప్రవీణ్...



**అదిలాబాద్, జూలై 17:**కొద్దిరోజులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద.. తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు.. మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ముఖ్యంగా గురుకులాల విషయంలో ప్రవీణ్ తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. వేలకోట్ల కుంభకోణం జరిగిందని.. ఇదంతా రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్ర అని ప్రవీణ్ కుమార్ మండిపడుతున్నారు. రోజుల వ్యవధిలోనే అనేకసార్లు విలేకరుల సమావేశం నిర్వహించి.. ముఖ్యమంత్రిని తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ పార్టీ నుంచి కాకుండా భారతీయ జనతా పార్టీ నుంచి కౌంటర్ వచ్చేసింది. భారతీయ జనతా పార్టీ నాయకుడు గువ్వల బాలరాజు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీద తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల కార్యదర్శిగా ఉన్నప్పుడు.. గురుకులాల నిర్వహణ.. నిధుల ఖర్చు ఇటువంటి వాటిపై గువ్వల బాలరాజు కీలకమైన ఆధారాలు బయటపెట్టారు. 2013 నుంచి 2021 మధ్యకాలంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల విద్యాలయాల కార్యదర్శిగా పనిచేసినప్పుడు భారీగా అక్రమాలు జరిగాయని.. దాదాపు పదివేల కోట్ల వరకు ప్రజాధనం పక్కదారి పట్టిందని గువ్వల బాలరాజు ఆరోపించారు. ఈ మేరకు తాను ముఖ్యమంత్రికి ఒక లెటర్ రాశారు. టెండర్ ప్రక్రియలు మొత్తం పక్కన పెట్టి.. నిధులను సంతానికి మళ్ళించుకున్నారని బాలరాజు ఆరోపించారు. దీనిపై సమగ్రమైన విచారణ సాగించాలని ఆయన డిమాండ్ చేశారు.కేవలం ప్రవీణ్ కుమార్ ను మాత్రమే కాకుండా.. నాటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావును కూడా బాలరాజు న్యాయపరంగా లక్ష్యంగా చేసుకున్నారు. నాడు జరిగిన అక్రమాలకు కేసీఆర్ మద్దతు ఉందని.. ఆయన సపోర్టుతోనే ఇవన్నీ జరిగాయని బాలరాజు ఆరోపించారు. ఐపీఎస్ కేడర్ స్థాయి అధికారులు నిర్వహించాల్సిన గురుకుల సెక్రటరీ విధులను ఐపీఎస్ అధికారి ప్రవీణ్ కుమార్ కు ఏకంగా 10 సంవత్సరాల పాటు అప్పగించడం వెనక ఉన్న నిజాలు ఏంటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమంగా ప్రవీణ్ సంపాదించిన ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.మరోవైపు బాలరాజు ముఖ్యమంత్రికి రాసిన లేఖ.. చేసిన విమర్శలపై ప్రవీణ్ కుమార్ కూడా ఆదే స్థాయిలో స్పందించారు. ఇదంతా అబద్ధమని అన్నారు. కేవలం ఎనిమిది వందల కోట్ల వార్షిక బడ్జెట్ ఉన్న గురుకులాలలో వేల కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రవీణ్ ప్రశ్నించారు.. బడ్జెట్ పరిమితులను దృష్టిలో పెట్టుకొని ఆరోపణలు చేయాలని బాలరాజుకు చూపించారు. బాలరాజు చేసిన ఆరోపణల వెనుక రాజకీయ కుట్ర కోణం ఉందని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి.. బండి సంజయ్.. బాలరాజు తను లక్ష్యంగా చేస్తున్నారని.. ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ఇటువంటి వాటికి తాను భయపడనని ఆయన స్పష్టం చేశారు

# సాఫ్ట్ వేర్ నుంచి సాగువైపు...



**నిజామాబాద్, జూలై 17:**నేటి తరం యువత చదువు పూర్తి కాగానే సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సంపాదించాలనో.. లక్షలు ఖర్చు చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా, లండన్ వంటి విదేశాలకు వెళ్లాలనో కలలు కంటుంది. కానీ.. తెలంగాణకు చెందిన ఒక సాధారణ రైతు బిడ్డ మాత్రం ఆ గ్లామరస్ ఐటీ ప్రపంచాన్ని, విదేశీ అవకాశాలను కాలదన్ని తాను పుట్టిన మట్టిలోనే వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించింది. నిజామాబాద్ జిల్లా చింతలూరు గ్రామానికి చెందిన సంజనా రెడ్డి సరికొత్త అగ్రి ఎంట్రపెన్యూర్‌గా మారి నేడు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంటోంది. ఆమె సక్సెస్ జర్నీ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారడమే కాకుండా.. లక్షలాది మంది నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది.సంజనా రెడ్డి ఇంజనీరింగ్ పూర్తి చేసిన తర్వాత మంచి ఐటీ కంపెనీలో ఉద్యోగం సంపాదించింది. కానీ ఆ ఉద్యోగంలో చేరలేదు. ఆ తర్వాత విదేశాలకు వెళ్లాలనే లక్ష్యంతో ×జుభూ, +=జు పరీక్షలు రాసి, మంచి స్కోర్‌తో అమెరికాలోని ప్రతిష్టాత్మక యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ మిస్సోరీలో అడ్మిషన్ కూడా సాధించింది. అంతా సిద్ధమై అమెరికాకు పయనమయ్యే సమయంలో ఆమె తనను తాను ఓ ప్రశ్న వేసుకుంది. 'ఉన్నత చదువుల కోసం నా సొంత ఊరిని, దేశాన్ని విడిచి విదేశాలకు ఎందుకు వెళ్లాలి ? నేను చదువుకున్న చదువును, టెక్నాలజీని ఇక్కడే నా కళ్ల ముందే ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఎందుకు ఉపయోగించకూడదు ?' అని ఆలోచించింది.తాను ఒక రైతు బిడ్డ కావడంతో చిన్నతనం నుండి రైతులు పడే కష్టాలను, నష్టాలను సంజన కళ్లారా చూసింది. నెలల తరబడి ఎండనక, వాననక కష్టపడి పంట పండిస్తున్నప్పటికీ దళారీల వల్ల, మార్కెట్ ఒడిదుడుకుల వల్ల రైతులకు కనీస మద్దతు ధర కూడా లభించడం లేదని గ్రహించింది. ఈ సమస్యకు టెక్నాలజీ, వ్యాపార ఆలోచనలతో చెక్ పెట్టాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే తను రోజూ పొలంలో చేసే పనులను, వ్యవసాయ జీవన విధానాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ప్రారంభించింది. అలా ఆమె పోస్ట్ చేసిన పసుపు సాగు గురించిన ఒక వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. ఆ వీడియో తెచ్చిన క్రేజ్‌తో ప్రజలు నేరుగా తమ పొలం నుంచే స్వచ్ఛమైన పసుపును కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపించారు.ఈ ఊహించని అవకాశాన్ని వ్యాపారంగా మార్చుకుంటూ ఆమె 'ఇందూరు ఫార్మ్స్' అనే ఈ-కామర్స్ స్టార్టప్‌ను ప్రారంభించింది. రైతుల నుంచి పంటను నేరుగా ఎటువంటి దళారీల ప్రమేయం లేకుండా మంచి ధరకు కొనుగోలు చేసి డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా నేరుగా వినియోగదారులకు డెలివరీ చేయడం ప్రారంభించింది. నేడు ఈమె వ్యాపారం కేవలం తెలంగాణకే పరిమితం కాకుండా.. ఆంధ్రప్రదేశ్, బెంగళూరు, చెన్నై వంటి దేశంలోని ప్రధాన మెట్రో నగరాలకు విస్తరించింది.సంజన విజయగాథపై సోషల్ మీడియాలో నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఆమె ఎక్కడ పుట్టిందో.. ఆ మూలాల నుంచే ఎదగాలని నిర్ణయించుకోవడం అత్యంత స్ఫూర్తిదాయకమని అంటున్నారు. నిజమైన మార్పు ఎప్పుడూ మూలాల నుంచే మొదలవుతుందని.. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి ఇంత పెద్ద వ్యాపారాన్ని నిర్మించడం అద్భుతమని, తాను జీవితాంతం చూసిన సమస్యకు టెక్నాలజీతో పరిష్కారం కనుగొన్న సంజన నిజమైన ఎంట్రప్రెన్యూర్ అని నెటిజన్లు కొనియాడుతున్నారు. రైతు కూతురిగా మొదలైన ఆమె ప్రయాణం.. నేడు వందలాది మంది రైతులకు దిక్సూచిగా మారిందని ప్రశంసిస్తున్నారు. నిజంగా సంజనా ప్రయాణం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకం.

# సభ నడిపించి తీరుతాం

**బీఆర్ఎస్ నేతలు**





**హైదరాబాద్:**బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యం లో కేటీఆర్ ముఖ్య అతిథిగా రేపు సరూర్ నగర్ స్టేడియం లో జరపనున్న యువ సంగ్రామ సదస్సు కి ప్రభుత్వం ఇనుమతులు ఇవ్వకపోవడం తో పార్టీ నాయకులు హై కోర్టును ఆశ్రయించారు. దీనిపై సరూర్ నగర్ సభ స్థలివద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు మాట్లాడుతూ జూన్ 30 న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి సభ పెర్మిషన్ కి దరఖాస్తు చేయటం జరిగింది. స్పోర్ట్ అథారిటీ కి కూడా కలెక్టర్ కు లేఖ రాయటం జరిగింది. స్పోర్ట్ అథారిటీ వారు జూలై 8 న మల్కాజ్ గిరి పోలీస్ కమిషనర్ కి లేఖ రాయటం జరిగింది. సిపి కార్యాలయం నుండి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి కి ఫోన్ చేసి మళ్లీ దరఖాస్తు చేయమన్నారు. జూలై 15 న మళ్ళీ దరఖాస్తు చేయటం జరిగింది. సిసి కెమెరాలు పెట్టాలని ఒకసారి చెప్పటం జరిగింది. మరో రోజు టాయిలెట్స్ పెట్టాలని చెప్పారు..అవికూడా పెట్టాము.. మళ్ళీ ఒక్కరోజు ఫైర్ పెర్మిషన్ కావాలన్నారు. పార్కింగ్ సరిపోదని చెప్పారు. సర్వే నెంబర్ 9/ఖ లో 5 ఎకరాలు పార్కింగ్ కోసం తీసుకోవడం జరిగింది. సీపి తో మాట్లాడితే పర్మిషన్ ఇస్తామన్నారు. ఈ రోజు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయటం లేదు. గ్రౌండ్ కి కూడా డీడీ కట్టడం జరిగింది. మాకున్న సమాచారం ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సిపి కి పర్మిషన్ ఇవ్వకూడదని చెప్పారని సమాచారమని అన్నారు.ఇక్కడ ప్రియాంక గాంధీని పిలిచి సభ పెట్టుకున్నపడు గతం లో మేము పెర్మిషన్ ఇచ్చాము. నిరుద్యోగ యువత వారి హక్కుల కోసం పోరాటం చేస్తుంటే భయపడుతున్నారు. మీరు ప్రతిపక్షం లో ఉన్నపుడు ఎక్కడ సభ పెట్టిన పెర్మిషన్ ఇచ్చాము. డీజీపీ గతం లో పలు కమిషనరేట్ లో కమిషనర్ గా చేసినప్పుడు చాలా పెర్మిషన్ లో ఇచ్చారూ ఇప్పుడు మాకు ఎందుకు ఇవ్వట్లేరు. ముఖ్య మంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫోన్ కాల్ కారణంగా మీరు పెర్మిషన్ ఇవ్వడం లేదు దీనికి సమాధానం చెప్పండి మీరు పర్మిషన్ ఇవ్వకపోతే మేము న్యాయస్థానం ద్వారా పెర్మిషన్ తెచ్చుకుని సభ నడుపుతం. మాకు న్యాయవ్యస్థ పైన నమ్మకం ఉంది. స్కాలర్షిప్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు.. సరూర్ నగర్ వేదిక నుండి రేపు జరగబోయే సభను కాంగ్రెస్ ప్రభుత్వ0 ఆపలేదు..ఏదేమైనా సభ నడిపి తీరుతాం విజయవంతం చేస్తాం. విద్యార్థులు అందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నమని అన్నారు.ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 30 దరఖాస్తు చేస్తే 18 రోజులు అయినా ఇవ్వలేదు. 18 రోజుల్లో 6 రోజుల్లో 6 కోరికలు కోరారు. రేపు ఉదయం సభ ఉండగా ఇప్పటికీ పెర్మిషన్ ఇవ్వలేదు. ఇంటలిజెన్స్ సమాచారం ప్రకారం పెద్ద ఎత్తున విద్యార్థులు వచ్చే అవకాశం ఉండగా కావాలని సభకి పెర్మిషన్ ఇవ్వడం లేదు. కావాలని డిగ్రీ పరీక్షలు సభ జరిగే రోజు 18 కి పోస్ట్ పోన్ చేశారు. ఒక సంవత్సరం లో 2 లక్షల ఉద్యోగాలను ఇస్తామని రాహుల్ గాంధీ చెప్పారు...ప్రియాంక గాంధీ చెప్పారు ఇదే సరూర్ నగర్ స్టేడియం లో. మీ అధికారిక వెబ్ సైట్ లో 16 వేలు ఉద్యోగాలు ఇచ్చామని పెట్టారు నిరుద్యోగ యువతని అనేక రకాలుగా మభ్యపెట్టినందుకు విద్యార్థులు కచ్చితంగా ముఖ్యమంత్రికి బుద్ధి చెప్తారు. దిల్సుఖ్ నగర్ లో విద్యార్థులను అరెస్ట్ చేసి నాగోల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. తప్పక ఈ సభ చేసి తీరుతాం. పార్టీ విద్యార్థి లోకానికి అండగా ఉంటది. లైవ్ లో మల్కాజ్ గిరి సిపి కి ఫోన్ చేస్తే ఇప్పుడే మీ ఫైల్ టేబుల్ పైకి వచ్చింది చూస్తామని చెప్పారనిఅన్నారు.

# తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సికింద్రాబాద్ రైల్వే కోర్టుకు హాజరు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన రైల్వే రైల్ రోకో ఉద్యమానికి సంబంధించిన కేసు విచారణలో భాగంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి మాజీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే కోర్టుకు హాజరయ్యారు. గతంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డిలో చేపట్టిన రైల్ రోకో కార్యక్రమంలో కల్వకుంట్ల కవితతో పాటు తెలంగాణ జాగృతి నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైల్వే ట్రాక్‌పై నిరసన చేపట్టిన సందర్భంగా రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ కేసు విచారణలో భాగంగా ఈరోజు కల్వకుంట్ల కవిత సికింద్రాబాద్ రైల్వే కోర్టుకు హాజరయ్యారు. కోర్టు ఆవరణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా రైల్వే పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. విచారణ అనంతరం కేసును తదుపరి తేదీకి వాయిదా వేసినట్లు తెలిసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చేపట్టిన ఉద్యమంలో భాగంగా నమోదైన ఈ కేసు విచారణకు రాజకీయ ప్రాధాన్యత నెలకొనగా, పలువురు తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ జాగృతి కార్యకర్తలు కోర్టు వద్దకు చేరుకుని కల్వకుంట్ల కవితకు సంఘీభావం తెలిపారు.


# హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై మరో రోడ్డు ప్రమాదం



**మేడ్చల్:**కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డుపై గొర్రెలను తరలిస్తూ, రోడ్డు పక్కన వాహనం ఆపి రాములు(60), రషీద్(40) అనే ఇద్దరు మెదక్ జిల్లా వాసులు నిద్రపోతున్నారు. ఆదే వీరి వాహనాన్ని గుర్తుతెలియని వాహనం వెనుకనుండి ఢీకొట్టి.. రోడ్డు పక్కన పడుకున్న వీరి మీద నుండి వెళ్లిపోయింది. ప్రమాదంలో రషీద్ (40), రాములు (60) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# ప్రేమ వ్యవహారమే కారణం

**కత్తితో దాడి చేసిన యువకుల అరెస్టు**



**ఆళ్లగడ్డ:**పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో సమీర్ అనే వ్యక్తి పై కత్తితో దాడి చేసిన నలుగురు యువకులను అరెస్టు చేసినట్లు డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడిస్తూ ఈనెల 14వ తేదీ రాత్రి 9:30 గంటల సమయంలో సమీర్ అనే వ్యక్తిపై నలుగురు వ్యక్తులు కత్తులతో దాడి చేసి పరారయ్యారు ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టడం జరిగింది ఆళ్లగడ్డ పట్టణ శివారులోని జాతీయ రహదారిపై ఉన్న ఏవీ గోడౌన్ దగ్గర దోష హౌస్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితులను పట్టణ సీఐ నాగరాజారావు ఎస్సై చిన్న వీరయ్య మరియు సిబ్బంది వారందరినీ అదుపులోకి తీసుకున్నారన్నారు పోలీసుల విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారని అరెస్టు అయిన వారిలో మునగాల పెద్ద ఏల్లాలు కురుబ వెంకట సుధీర్ తలారి నరేంద్ర మరియు దూదేకుల హుస్సేన్ బాబు ఉన్నారని నిందితుల దగ్గర నుండి రెండు మోటార్ బైకులు ఒక కత్తి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు ప్రేమ వ్యవహారమే ఈ దాడికి ప్రాథమిక కారణంగా గుర్తించినట్టు డిఎస్పి శ్రీనివాసరావు పేర్కొన్నారు నిందితులను కోర్టులో హాజరు పరచనున్నట్లు ఆయన వెల్లడించారు.

# సైబర్ మోసాల బాధితులకు వేగంగా న్యాయం...

**ఎం.ఆర్.ఎం. పోర్టల్‌తో గట్టు బాధితుడికి రూ.40 వేల నగదు రిఫండ్.**

**జిల్లాలో తొలిసారిగా ఎం.ఆర్.ఎం. మాడ్యూల్ ద్వారా బాధితుడి ఖాతాలో నగదు జమ**

**సైబర్ వారియర్స్‌కు ముందస్తు శిక్షణ ఫలితం... ప్రజలకు మరింత వేగవంతమైన సేవలే లక్ష్యం : జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**

**జోగులాంబ గద్వాల, జూలై 17(స్కై న్యూస్):**జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్., గారి మార్గదర్శకత్వంలో సైబర్ నేరాల బాధితులకు సత్వర న్యాయం అందించే దిశగా జిల్లా పోలీసులు మరో ముందడుగు వేశారు. ఇటీవల గట్టు మండలానికి చెందిన ఓ వ్యక్తి సైబర్ మోసంలో రూ.1 లక్ష కోల్పోయినట్లు ఫిర్యాదు చేయగా, కొత్తగా అందుబాటులోకి వచ్చిన మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (వీ=వీ) ద్వారా, ఎలాంటి ఎఫ్ఐఆర్ అవసరం లేకుండానే తొలి విడతగా రూ.40,000 బాధితుడి బ్యాంకు ఖాతాలో విజయవంతంగా జమ చేయించారు. జిల్లాలో ఈ విధానంలో నగదు పునరుద్ధరణ జరగడం ఇదే తొలిసారి.ఈ విజయవంతమైన ప్రక్రియలో కీలకపాత్ర పోషించిన జిల్లా ఐ4జ సిబ్బంది (జిల్లా సైబర్ టీమ్) రమేష్ ఆచారి, రియాజ్, గట్టు సైబర్ వారియర్ భీమేష్లను జిల్లా ఎస్పీ అభినందించారు.సైబర్ మోసంలో కోల్పోయిన నగదులో తొలి విడతగా రూ.40 వేల మొత్తాన్ని తిరిగి పొందిన బాధితుడు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి జిల్లా ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. సైబర్ మోసాలకు గురైన



బాధితులకు సత్వర సేవలు అందిస్తున్న జిల్లా పోలీసుల పనితీరును బాధితుడు అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సైబర్ నేరాల స్వరూపం రోజురోజుకూ మారుతున్న నేపథ్యంలో ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంపై ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ లక్ష్యంతోనే సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ రెడ్రెస్సల్ మాడ్యూల్, మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ వినియోగంపై జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ వారియర్స్‌కు ఇప్పటికే ప్రత్యేక శిక్షణ అందించామని తెలిపారు. ఆ శిక్షణ ఫలితంగానే బాధితులకు వేగంగా సేవలు అందించగలుగుతున్నామని పేర్కొన్నారు.సైబర్ నేరాల దర్యాప్తు సమయంలో ప్రత్యక్ష ప్రమేయం లేకపోయినా బ్యాంకు ఖాతాలు లేదా నగదు ఫ్రీజ్ అయిన పౌరులు జి.ఆర్.ఎం. (+=వీ) ద్వారా తమ వినతులను సంబంధిత బ్యాంకులకు సమర్పించవచ్చని తెలిపారు. నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన వారి ఖాతాలను డీ–ఫ్రీజ్ చేసి, నిలిపివేసిన నగదును విడుదల చేసే చర్యలు చేపడతారని వివరించారు. అలాగే, సైబర్ మోసాలకు గురైన బాధితులు కోల్పోయిన నగదును త్వరితగతిన పునరుద్ధరించేందుకు ఎం.ఆర్.ఎం. ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా రూ.50 వేల లోపు ఫ్రీజ్ అయిన మొత్తాన్ని, నిబంధనల మేరకు పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు అవసరం లేకుండానే బాధితులకు తిరిగి అందించే అవకాశం ఈ విధానంలో ఉందని తెలిపారు.

# పర్దిపూర్ రిజర్వాయర్ నుండి సాగునీటి విడుదల చేయాలని సర్పంచ్, తాసిల్దార్ వినతి

**చిన్న చింతకుంట జూలై 17 (స్కైన్యూస్);** చిన్నచింతకుంట మండల పరిధిలోని ఫరీద్‌పూర్ రిజర్వాయర్ నుండి గ్రామ రైతుల వ్యవసాయ అవసరాల కోసం సాగునీటిని విడుదల చేయాలని శుక్రవారం గ్రామ సర్పంచ్ తెలుగు శివకుమార్, తాసిల్దార్ ఎల్లయ్యకు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గ్రామ రైతులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ తెలుగు శివకుమార్ మాట్లాడుతూ గ్రామ రైతుల ప్రయోజనాలే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. బర్దిపూర్ రిజర్వాయర్లో అందుబాటులో ఉన్న నీటిని రైతుల పంటలకు వీలయినంత త్వరగా విడుదల చేయాలని అధికారులను కోరారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం అధికారులు సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడు తమ కృషి కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ఆర్ ఐ తిరుపతయ్య, ఫరీద్‌పూర్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి , బురన్నప్ప, రామేశ్వర్ రెడ్డి, హన్మిరెడ్డి, కుమ్మరి గోపాల్, ఉప్పరి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు, రైతులు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫరీద్‌పూర్ గ్రామ సర్పంచ్ తెలుగు శివకుమార్ గారు మాట్లాడుతూ , గ్రామ రైతుల ప్రయోజనాలే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఫరీద్‌పూర్ రిజర్వాయర్‌లో అందుబాటులో ఉన్న నీటిని రైతుల పంటలకు వీలైనంత త్వరగా విడుదల చేయాలని అధికారులను కోరారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం, అధికారులు సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు



తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తమ వంతు కృషి కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## బీచుపల్లి లో ఉడిపి పీఠాధిపతుల పూజలు

**జోగులాంబ గద్వాల, జూలై 17(స్కై న్యూస్):**పవిత్ర కృష్ణానది సమీపాన వెలసిన బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉడిపి వలిమారు మఠం పీఠాధిపతులు శ్రీ విద్యాధీశ తీర్థ స్వామి, శ్రీ విద్యా రాజేశ్వర తీర్థ స్వామీజీలు సందర్శించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. దక్షిణాయన పుణ్యకాలం సందర్భంగా స్వామీజీలు పవిత్ర కృష్ణానది స్నానాలు ఆచరించి



శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీ మూలరాముల సంస్థాన పూజ నిర్వహించి దశవిదహారతులు సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పాల్గొని స్వామీజీ ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ వ్యాస మహర్షి చేతుల మీదుగా ప్రతిష్టింపబడిన బీచుపల్లి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం సందర్శించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## ఆత్మకూరు పట్టణంలో కరుణిస్తున్న వానదేవుడు.....



**ఆత్మకూర్ జులై 17( స్కై న్యూస్)**వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలో ఇట్టకేల వానదేవుడు కరుణించి ఊరట కల్పించాడు జిల్లాల్లో మరియు పట్టణ గ్రామాలలో ఊరు రా వానదేవుడు కోసం కరుణించువయ్యా అన్ని ఎన్నో కథనాలు రాసిన వానదేవుడు దేవాలయం లోదేవుడి కోసం రైతులు గ్రామ ప్రజలు పూజలు పునస్కారాలు చేస్తుండడంతో వానదేవుడు రైతుల కోసం ప్రజల కోసం ఎట్టకేలకు ఈరోజు కరుణించే రైతులకు ప్రజలకు సంతోషపరిచాడు ఇప్పటికైనా వానదేవుడు రావడం ఆలస్యమైంది గ్రామాలలో వర్షం పడడంతో పలు రైతులు సంతోషపడ్డారు పడ్డారు

## బాల్య వివాహాల నివారణ, ఎలోప్మెంట్ నివారణ మరియు పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం

**జోగులాంబ గద్వాల, జులై 17 (స్కై న్యూస్):**జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణ, ఎలోప్మెంట్ నివారణ మరియు పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం కేజీబీవీ మల్దకల్‌లో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి డి. సునంద హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. బాల్య వివాహాలు పిల్లల శారీరక, మానసిక, సామాజిక మరియు విద్యాపరమైన అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. చట్టపరంగా బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాల కంటే ముందు వివాహం చేయడం నేరమని వివరించారు.అదేవిధంగా, ఎలోప్మెంట్ (తల్లిదండ్రుల అనుమతి లేకుండా ఇంటి నుండి వెళ్లిపోవడం) వల్ల బాలికలు మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, దోపిడీ వంటి అనేక ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. చిన్న వయస్సులో తీసుకునే తొందరపాటు నిర్ణయాలు జీవితాంతం తీవ్ర పరిణామాలకు దారితీస్తాయని, విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.పోక్సో చట్టం బాలలను లైంగిక నేరాల నుండి రక్షించేందుకు రూపొందించబడిన ప్రత్యేక చట్టమని, ఈ చట్టంలోని ముఖ్యమైన నిబంధనలు, పిల్లల హక్కులు, గుడ్ టచ్--బ్యాడ్ టచ్ గురించి



విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం, విద్య, వ్యక్తిత్వ వికాసం మరియు భవిష్యత్తు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజం కలిసి బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీపీఓ నరసింహ , కోఆర్డినేటర్ శ్రీమతి సరోజ , కేస్ వర్కర్ శ్రీమతి లక్ష్మి , స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి విజయలక్ష్మి , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిడుగుపాటు ఘటనల్లో మృతి చెందిన 8 కుటుంబాలకు రూ.6 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా సాయం విడుదల

**జోగులాంబ గద్వాల, జూలై 17(స్కై న్యూస్):**జిల్లాలో పిడుగుపాటు ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లో రూ. 6 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పిడుగుపాటు ఘటనల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా సహాయాన్ని సంబంధిత లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఈనెల 13వ తేదీన ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సిస్టమ్ ద్వారా వారి ఖాతాలకు నేరుగా జమ చేసినట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, బాధితులకు తక్షణ ఆర్థిక ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిబంధనల మేరకు ఎక్స్‌గ్రేషియా సాయాన్ని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మల్దకల్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన బి. నవీన్ కుమార్, రాజోలి మండలం రాజోలి గ్రామానికి చెందిన కుర్వ వెంకటేష్, మల్దకల్ మండలం పవనపల్లి (హెచ్), పాల్వాయికి చెందిన కె. రాఘవేంద్ర, గద్వాల మండలం బాస్లచెరువు గ్రామానికి చెందిన గొల్ల శశిధర్, అలంపూర్ మండలం క్యాతూర్ గ్రామానికి చెందిన వేముల రాజు, ఇటిక్యాల మండలం



పెద్దదిన్నె గ్రామానికి చెందిన పెద్ద నర్సింహులు, మల్దకల్ మండలానికి చెందిన కుమారి వడ్డె ఆదిలక్ష్మి, గద్వాల మండలం గుంటిపల్లి గ్రామానికి చెందిన బి. రాజుకు రూ.6.00 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల మేరకు సత్వర ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కలెక్టర్ తెలియజేశారు.

## అభివృద్ధి పనులు నాణ్యత తో త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి

**ఇంజనీరింగ్ అధికారులను , కాంట్రాక్టర్ లను రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆదేశించారు**

**పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జూలై 17(స్కై న్యూస్)**నాలుగవ డివిజన్ గంగా నగర్ లో లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయశీ వద్ద డి ఎం ఎఫ్ టి నిధులు రూ 50.00 లక్షలతో ప్రతిపాదించిన సి సి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజుతో కలిసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు లేక వర్షా కాలంలో తమ లారీ లు బురదలో కూరుకుపోతున్నాయని లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మెమో రాండం సమర్పించిన వెంటనే ఎం ఎల్ ఎ స్పందించి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించవల్సిందిగా ఆదేశాలు జారీ చేశారని అన్నారు . అయితే వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా రోడ్డుకు పగుళ్లు వస్తాయని పని ప్రారంభించలేదని అన్నారు . ప్రస్తుతం ఉష్ణోగ్రతలు తగ్గిన కారణంగా ఎం ఎల్ ఎ ఆదేశాలననుసరించి పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఎం ఎల్ ఎ చొరవతో మంజూరైన సుమారు రూ 70.00 కోట్ల రూపాయలతో రోడ్లు , కాలువల నిర్మాణ పనులు ప్రతిపాదించామని , రాబోయే రెండు నెలల్లో పూర్తి చేసేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుశీటామని అన్నారు . ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎ . ఇ . మీర్ , లారీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీజేపీ ది హిందుత్వ ఎజెండ

**బిజెపి కి హిందువులు ముస్లిలు , క్రైస్తవులు అందరు సమానమే**

**బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి**



**హైద్రాబాద్ జులై 17;**బిజెపి కి హిందువులు ముస్లిలు , క్రైస్తవులు అందరు సమానమేనని దేశ భక్తి గల ముస్లింలను , క్రైస్తవులను బిజెపి పార్టీ హిందువులతో సమనామిగలనే బావిస్తుందని బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి అన్నారు పాకిస్టాన్, బంగ్లాదేశ్, బర్మా, మాయమ్మార్ రోహింగ్యాలను 2002 లో భారత్ లో తెచ్చి పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దీనికి ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ లు శరణార్థుల పేరిట అడ్డాగా మార్చింది కాంగ్రెస్ అని ఈ విషయములను అందరూ తెలుసుకోవాలని అన్నారు, ఎంఐఎం, ఎం బి టి లు మతతత్వమును రేచ్చగొడుతున్నాయని తెలిపారు, వీటికి కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ లు ఓటు బ్యాంకు ల, కోసం మద్దతు ఇస్తున్నాయని అన్నారు తక్షణమే కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లు రోహింగ్యాలను తిరిగి పంపాలని బీజేపీ పోరాటానికి మద్దతు ఇవ్వాలని బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## దళిత క్రైస్తవ మహా గర్జన కు కదిలిన దళిత సోదర సోదరీలు

**చిన్న చింతకుంట జూలై 17 (స్కై న్యూస్);** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండ జె.జె.గార్డెన్ లో శుక్రవారం జరిగే దళిత క్రైస్తవ మహా గర్జన బారీ బహిరంగ సభకు చిన్న చింతకుంట మండల పరిధిలోని ఉంద్యాల గ్రామం తో పాటు వివిధ గ్రామాలలో నుండి మహబూబ్ నగర్ కు బయలుదేరిన ఏం బి క్రైస్తవ సోదరులు, మహిళలు యువతులు




సభకు అధిక సంఖ్యలో తరలివెళ్లడం జరిగింది.దళిత హక్కుల కోసం,రక్షణ కోసం ఎలాంటి



కార్యక్రమానికి పిలుపునిచ్చిన ఇదే స్ఫూర్తితో అందరం ఐకమత్యంతో కలిసి పోరాటం చేద్దాం అన్నారు.1. రాజ్యంగ వ్యతిరేకమైన 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను వెంటనే రద్దుచేయాలిఅన్నారు. 2.దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి అని కోరారు.3.ఆర్టికల్ 14,15,25, ప్రకారం సెడ్యూల్డ్ కులాలకు పూర్తి మత స్వేచ్ఛ హక్కును ఇవ్వాలి అన్నారు.4.పాస్టర్లపైన, చర్చిపైన ఉజ్జీవ మహా సభలపైన జరుగుతున్న దాడులను అరికట్టాలి అన్నారు.

## కిడ్నీ వ్యాధితో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని పర్మర్శించి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే సోదరుడు భాస్కర్ రెడ్డి




**చిన్న చింతకుంట జులై 17 (స్కై న్యూస్);** దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సోదరుడు జి. భాస్కర్ రెడ్డి, చిన్న చింతకుంట మండలం లాల్ కోట గ్రామానికి చెందిన బల్లప్ప కిడ్నీ సంబంధిత వ్యాధితో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని, శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు చికిత్స ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లాల్ కోట గ్రామ సర్పంచ్ జి. గోపాల్, ఉప సర్పంచ్ రవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు
శనివారం 18 జూలై 2026

# మూడ్ మల్ మెగాలిథిక్ మెన్హిర్ సైట్ అభివృద్ధికి చర్యలు

### జిల్లా కలెక్టర్ తో దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ భేటీ



నారాయణపేట జూలై 17: (స్కై న్యూస్)నారాయణ పేట జిల్లా కృష్ణా మండలంలోని మూడ్ మల్ బృహత్ శిలా ఫలకాల (మెగాలిథిక్ మెన్హిర్) ప్రదేశానికి సంబంధించిన సర్వే నంబర్ల పరిధిలో ఉన్న మొత్తం ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తహసీల్దార్‌ను ఆదేశించా రు. శుక్రవారం జిల్లా కలెక్ట రేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్, హెరిటేజ్ తెలంగా ణ కార్యాలయ విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మీ బృందం కలెక్టర్ ప్రియాంక తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దక్కన్ హెరి టేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్ ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం అని,యూనెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందనీ, నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ కు వివరించారు. ఇది వరకు ఇక్కడ ఉన్న కలెక్టర్లు నిలువు రాళ్ళ పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు చేపట్టారని తెలిపారు. నిలువు రాళ్ళ ప్రదేశం గుండా వెళ్తున్న విద్యుత్ గ్రిడ్ లైన్‌ను తరలించే అంశంపై వారు కలెక్టర్ తో చర్చించారు.ఈ విషయమై సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు చేపట్టి సమస్యను పరిష్క రించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అద నపు కలెక్టర్ శ్రీను, డిప్యూ టీ కలెక్టర్ ఫణి కుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ నవీన్, డీ ఈ ఓ గోవింద రాజులు, ఆర్ అండ్ బీ ఈ ఈ వెంకట రమణ, సర్వే ల్యాండ్ ఏ డీ వేణు గోపాల్, పీ ఆర్ ఈ ఈ అశోక్, డీ పీ ఆర్ వో రషీద్, హెరిటేజ్ విభాగ ఏ ఈ నరేష్, మూడ్ మల్ సర్పంచి బాల్ రాజ్ పాల్గొన్నారు.

# పసి మెదడులపై జిహాదీ దాడులు సహించం

### ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి



నారాయణపేట జూలై 17: (స్కైన్యూస్)హిందూ చిన్నారులకు ఇస్లాం మతపరమైన హోంవర్క్ ఇవ్వడం తీవ్ర నేరమని విశ్వహిందూ పరిషత్ ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్మ చదవ డం,ఖురాన్ పఠించడం కోసం ప్రత్యేకంగా హోంవర్క్ ఇచ్చే విష సంస్కృతిని ప్రోత్సహిస్తున్న జిహాదీ మత చాందసవాదుల పై కఠిన చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. బాల్యంలోనే పసి మెదడు కు విషం నింపే విష సంస్కృ తి నేడు విద్యాలయాలలో విజృంభించడం తీవ్ర ఆవే దన కలిగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుల పిల్లలకు ఉర్దూ నేర్పించడం, హిజాబ్ ధరించడం, ఇస్లాం బోధించడం, రకరకాలుగా కొత్త కొత్త పద్ధతుల ద్వారా చిల్డ్రన్ జిహాద్ కు పాల్ప డుతున్న ఇస్లామిక్ టెర్రరిస్టు భావాల మనుషులకు చట్టపరమైన విధంగా శిక్షించాలని పేర్కొన్నారు. అభం శుభం తెలియని పసిపిల్లలను బాల్యంలోనే టార్గెట్ చేసి మతమార్పిడి ప్రక్రియను ప్రారంభించడం తీవ్రఆందోళనకరమన్నారు. ఇది భారత రాజ్యాంగానికే ప్రమాదం అని వివరించా రు. కులాలు, మతాలు, పేద ధనిక భేదాలు తెలి యకుండా తరగతి గదిలో విద్యను అభ్యసించే వ్యవస్థ ను సమాధి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరగతి గదిలో స్నేహపూ ర్వకంగా మసులుకునే వాతావరణాన్ని విచ్ఛిన్నం చేసే జిహాదీ శక్తులు మత మార్పిడికి కుట్రలు పాల్ప డుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హిందువుల పిల్లలను టార్గెట్ చేస్తూ మతం బోధించడం, మతా చారాలు బలవంతంగా రుద్దడం అనేది తీవ్రమైన ఘటన అన్నారు.ఇంత జరుగుతున్నప్పటికీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పందిం చకపోవడం ఒక విద్యా మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఆయన నైతిక బాధ్యత వహించాలన్నారు. వెంబడే ఈ ఘటనలకు బాధ్యులు అయినటువంటి వారిని కఠినంగా శిక్షించాలని బాలస్వామి డిమాండ్ చేశారు.

# డబుల్ బెడ్ రూమ్ గృహాలను వేగవంతంగా పూర్తి చేయాలి...

### మునిసిపల్ చైర్మన్ తీగల సునింద్ర కుమార్



నాగర్ కర్నూల్ జూలై 17( స్కై న్యూస్) జిల్లా కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన రెండు పడక గదుల నిర్మాణపు పనులు నిధులు మంజూరు కాకపోవడంతో ఆగిపోయిన గృహాలను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేసే విధంగా నాణ్యతతో నిర్మించాలని మునిసిపల్ చైర్మన్ తీగల సునింద్ర కుమార్ కోరారు గురువారం మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి హౌసింగ్ ఏఈ గోపాల్ నాయక్ తో కలిసి నిర్మాణపు పనులను పరిశీలించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులలో నాణ్యత లోపించడం వల్ల ప్రారంభానికి ముందే శిథిలావస్థకు చేరుకున్నాయని వెంటనే నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్న చిన్న మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించాలని కాంట్రాక్టర్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని కాంట్రాక్టర్లు వేగవంతంగా నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్ నాయకులు హరీష్ గౌడ్ తో పాటు అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# ముందస్తు నేరాల నియం త్రణకు ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు



నారాయణపేట జూలై 17: (స్కైన్యూస్) నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు నరసింహ, సుధాకర్ లు జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట బస్టాండ్ ,ప్రధాన చౌరస్తాలలో, బ్యాంకు ల వద్ద నారాయణపేట పోలీసులు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిము ద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అను మానాస్పద వ్యక్తులు గమ నించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వర్షాభావ పరిస్థితుల్లో కూరగాయల సాగుపై

# రైతులు ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లాలోని 252 గ్రామపంచాయతీలకు ఐదు రకాల కూరగాయల విత్తనాల పంపిణీ

### 60--70 రోజుల్లో దిగుబడి ఇచ్చే కూరగాయల సాగుకు ప్రాధాన్యత



జోగులాంబ గద్వాల, జూలై 17(స్కై న్యూస్):ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులు బోరు బావుల నీటి సామర్థ్యాన్ని బట్టి 60--70 రోజుల్లో దిగుబడినిచ్చే కూరగాయల పంటలను సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి నెల నుంచి ఇప్పటి వరకు జిల్లాలో కేవలం 64.9 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైనందున, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు తమ బోరు బావుల్లో అందుబాటులో ఉన్న నీటి సామర్థ్యాన్ని అంచనా వేసుకుని,అధిక నీరు అవసరమయ్యే పంటల విస్తీర్ణాన్ని తగ్గించి,60 నుంచి 70 రోజుల్లో కోతకు వచ్చే స్వల్పకాలిక కూరగాయల పంటలను సాగు చేయడం ఉత్తమమని సూచించారు. రైతులకు ప్రోత్సాహంగా జిల్లాలోని 252 గ్రామ పంచాయతీలకు ఐదు రకాల కూరగాయల విత్తనాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని కుటుంబ అవసరాలతో పాటు అదనపు ఆదాయం పొందే విధంగా కూరగాయల సాగును చేపట్టాలని కోరారు. రుతుపవనాలు ఆలస్యంగా ప్రారంభమయ్యే పరిస్థితుల్లో టమాటా, వంకాయ,మిరప, బెండ,మునగ,చిక్కుడు, గోరుచిక్కుడు,పాలకూర, సొరకాయ,కాకరకాయ, బీరకాయ,దోసకాయ వంటి పంటలకు అనువైన స్వల్పకాలిక, కరువును తట్టుకునే రకాలను సాగు చేయాలని తెలిపారు. ముఖ్యంగా టమాటా,వంకాయ పంటల్లో అంటుకట్టిన నారుమొక్కలను వినియోగించడం,విడతల వారీగా నర్సరీలను ఏర్పాటు చేయడం ద్వారా తేమ ఒత్తిడిని తగ్గించి మెరుగైన దిగుబడులు సాధించవచ్చన్నారు.కరువు పరిస్థితుల్లో నేలలో తేమను కాపాడేందుకు వరి గడ్డి,పంట అవశేషాలు వంటి సేంద్రియ మల్చింగ్‌ను వినియోగించాలని, పశువుల ఎరువు,వర్మీకంపోస్ట్ వంటి సేంద్రియ ఎరువులను ఉపయోగించాలని సూచించారు. అలాగే గట్లు--కాలువల పద్ధతి, ఎత్తైన మడులపై సాగు,బిందు సేద్యం,మైక్రో స్ప్రింక్లర్ విధానాలను అవలంబించడం ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చన్నారు.పంటల కీలక దశలలో మాత్రమే ప్రాణరక్షక నీటిపారుదల అందించడం,కలుపు నివారణ చర్యలు చేపట్టడం,నీటిలో కరిగే ఎరువులను ఆకులపై పిచికారీ చేయడం ద్వారా పంటల ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు.కరువు పరిస్థితుల్లో త్రిప్స్,తెల్లదోమలు,పేనుబంకలు, నల్లి వంటి రసం పీల్చే కీటకాల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున రైతులు తమ పంటలను నిరంతరం పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించే సమీకృత తెగుళ్ల నివారణ (ఐపీఎం) పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని, అవసరమైన చోట జీవ నియంత్రణ పద్ధతులు,వేప ఆధారిత పురుగుమందులు మరియు శాస్త్రీయంగా సిఫార్సు చేసిన మందులను మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఉల్లిపాయ సాగు చేసే రైతులు ఖరీఫ్ సీజన్‌కు అనువైన రకాలను ఎంపిక చేసుకోవడంతో పాటు నర్సరీ నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.బిందు సేద్యం,మైక్రో స్ప్రింక్లర్ విధానాలను వినియోగించడం,వర్షపు నీటిని నిల్వ చేసుకొని అవసరమైన సమయంలో పంటలకు అందించడం ద్వారా కరువు ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.సూక్ష్మ పోషకాలు,నీటిలో కరిగే ఎరువులను శాస్త్రీయ సూచనల మేరకు వినియోగించడం ద్వారా పంటల దిగుబడి, నాణ్యత మెరుగుపడుతుందని వివరించారు.వాతావరణ మార్పుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ సాగు విధానాలకు బదులుగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని,నీటిని ప్రతి చుక్కను పొదుపుగా వినియోగిస్తూ తక్కువ వ్యవధిలో అధిక ఆదాయం అందించే కూరగాయల సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ శాస్త్రీయ సలహాలను పాటిస్తే వర్షాభావ పరిస్థితుల్లో కూడా మెరుగైన దిగుబడులు సాధించి ఆర్థికంగా లాభపడే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రజాపాలన పేరుతో బూతు రాజ్యం

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిని అరెస్టు చేయాలి

### ఈశ్వరమ్మకు మహిళా లోకం అండగా నిలవాలి

### బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మా యాదవ్



నాగర్ కర్నూల్ జులై 17( స్కై న్యూస్) రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజా పాలన ముసుగులో మహిళలపై బూతు పురాణాలు అందుకుంటూ మహిళపై దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు పెరిగిన అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట పాలకమండలి సభ్యురాలుగా ప్రభుత్వం నియమించిన ఈశ్వరమ్మ పై బూతు పురాణం అందుకున్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకొని పార్టీ నుండి తొలగించడంతోపాటు అతనిని అరెస్టు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని పోలీసులు కేసులు నమోదు చేసుకొని ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత నియంత పాలన సాగిస్తూ ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూ ఉత్తర ప్రగల్బాలతో రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఇచ్చిన అనేక హామీలు అమలు చేయకుండానే అన్ని హామీలు అమలు చేశామని ప్రకటనలు ఇస్తున్నారని మహిళల హామీలపై బిజెపి పోరాటం నిర్వహిస్తుందని తెలిపారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో యాదవ సామాజిక వర్గానికి చెందిన ఈశ్వరమ్మ యాదవ్ ను అసభ్య పదజాలంతో బూతు పురాణంతో దుర్భాషలాడడం వీటిపై ప్రజా సంఘాలు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం శివ చరణ్ రెడ్డిని వెనకేసుకుని రావడం వెంటనే అతడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పించవలసిన ప్రభుత్వం రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో ప్రతినిత్యం మహిళలపై వేధింపులు దాడులు జరుగుతున్న నిందితులపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం చెందడం వల్లే హత్యలు అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన అంటే మహిళలను దూషించడమేనా అని నిలదీశారు. ఈశ్వరమ్మ ఆలయాలను పరిరక్షించేందుకు సొంత నిధులను ఖర్చు పెడుతూ అనేక ఆలయాలకు చైర్మన్గా గౌరవ అధ్యక్షురాలుగా పనిచేయటం వల్లే ఆమెకు యాదగిరిగుట్ట పాలకమండలి సభ్యురాలుగా తీసుకోవడం జరిగిందని దానిని జీర్ణించుకోలేని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు సభ్య సమాజం తలదించుకునేలా బూతు పురాణం దండుకోవడం సమాజానికి తెలిసిన పాలకులకు ఎందుకు పట్టడం లేదని నిలదీశారు ఈశ్వరమ్మకు మహిళాలోకం అండగా నిలుస్తుందని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు మహిళలకు రక్షణ కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు

# మత్తు పదార్థాల రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### : జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద




జోగులాంబ గద్వాల, జూలై 17 (స్కై న్యూస్):జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల అలంపూర్ లో "నాషా ముక్త్ భారత్ అభియాన్ -- వికసిత్ భారత్ కి పెహచాన్" అనే కార్యక్రమం సందర్భంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం సమాజానికి ఒక పెద్ద శాపమని, ముఖ్యంగా పిల్లలు మరియు యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వ్యసనం వల్ల కుటుంబాలు ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని, సమాజంపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం, ఐక్యరాజ్యసమితి మాదకద్రవ్యాలు మరియు నేరాల కార్యాలయం **(UNODC)** ప్రకటించిన **»»Break the Cycle -- Stop Organised Crime** అనే థీమ్‌తో దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ప్రతిజ్ఞలు, ఈ-ప్రతిజ్ఞ **(E-Pledge)** లింక్ మరియు క్యూ ఆర్ (క్యూ=) కోడ్ ప్రచారం, కళాశాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించి, వాటికి దూరంగా ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఎక్కడైనా మత్తు పదార్థాల వినియోగం లేదా వాడకం జరిగినట్లు తెలిస్తే 1908 అనే టోల్ ఫ్రీ నెంబర్ సమాచారం అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల కు ప్రొజెక్టర్ ద్వారా వీడియోస్ చూపించడం జరిగింది, తర్వాత వ్యాసరచన పోటీలలో మరియు చిత్రలేఖనం పోటీలలో విజేతలు గా నిలిచిన విద్యార్థులు లకు బహుమతుల ప్రదానోత్సవం చేయడం జరిగింది ఆ తర్వాత విద్యార్థులు, అధ్యాపకులు మరియు అధికారులు మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉంటామని, మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ నరసింహ, ఎస్సై రామకృష్ణ, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ కృష్ణ, ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డి, సూపర్వైజర్ సారగిన్ అధ్యాపకులు రాజు, మౌనిక, పూర్ణిమ వెంకట్ రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహేంద్ర నాథ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి...



నాగర్ కర్నూల్ జులై 17( స్కై న్యూస్) దివంగత మాజీమంత్రి పుట్టపాగ మహేంద్ర నాథ్ కన్న కలలను సాకారం చేసేందుకు మహేంద్ర నాథ్ యువజన సంఘం కృషి చేయాలని సోమిశెట్టి శ్రీధర్ అన్నారు శుక్రవారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జాతీయ ఉన్నత పాఠశాలలో మహేంద్ర నాథ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మహేందర్ నాథ్ మరో అంబేద్కర్ గా మారి బడుగు బలహీన వర్గాలకు పేద అగ్రవర్ణాల విద్యార్థులకు విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రారంభించడంతో పాటు దళిత బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. విద్య ద్వారానే ఉపాధి ఆర్థిక ప్రయోజనాలు పొందవచ్చు అని ఆ దిశగా కృషిచేసి వారి అభ్యున్నతికి నిరంతరం పనిచేశారని కొనియాడారు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎస్సీ బీసీలకు గైరాన్ భూములను పట్టాలుగా పంపిణీ చేసి భూ యాజమాన్య హక్కులు కల్పించారని అన్నారు ఈ కార్యక్రమంలో యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కొత్త పరిశరాములు 13వ వార్డు కౌన్సిలర్ కొత్త గంగాధర్ వై నిరంజన్ విద్య భాస్కర్ దళిత నాయకులు రామచందర్ పాఠశాల ఉపాధ్యాయులు వహీద్ ఖాన్ మురలీధర్ రావు మహేందర్ నాథ్ యువజన సంఘం సభ్యులు నరేష్ వెంకట స్వామి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

**ప్రొఫెసర్ లిల్లీ మేరి**

**హైదరాబాద్ జులై 17 ;** వర్షాకాలంలో ప్రజలే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరమని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రొఫెసర్ లిల్లీ మేరి పేర్కొన్నారు. అసలే వర్షాకాలం వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువ. డెంగీ, మెదడువాపు, మలేరియా వంటి వ్యాధుల నియంత్రణకు దోమతెరలు వాడాల్సి ఉంటుంది. ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే వ్యాధుల నుండి బయటకు పడొచ్చని ప్రొఫెసర్ లిల్లీ మేరి సూచిస్తున్నారు. క్యూలెక్స్ దోమ వలన మెదడువాపు వ్యాధి వస్తుంది. దోమ కొట్టిన పది రోజుల లోపు లక్షణాలు బయటపడతాయి. ముఖ్యంగా ఒకటి నుంచి 14 ఏళ్ల పిల్లలకు వచ్చే అవకాశం ఉంది. జ్వరము తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అసాధారణంగా కళ్ళు తిరుగుతాయి. పక్షవాతానికి గురి అయ్యే ప్రమాదం ఉంది. వాంతులు, విరోచనాలు అవుతాయి.

**జాగ్రత్తలు ఇలా ..**

దోమతెరలు తప్పనిసరిగా వాడాలి. దోమలు ఇళ్లలోకి రాకుండా కిటికీలు, తలుపులు, సన్నటి జాలీలతో బిగించుకోవాలి. జనావాసాల మధ్య పందులు సంచరించకుండా చూసుకోవాలి . మురుగు, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలి. పిల్లలకు జ్వరం వస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలి.



**చికెన్ గున్యా లక్షణాలు...**

చికెన్ గున్యా జ్వరం పగటిపూట కుట్టే పులిదోమా ద్వారా వస్తుంది. తీవ్రమైన జ్వరము, విపరీతమైన కీళ్ల నొప్పులు ఉంటాయి. ఈ వ్యాధి సోకినప్పుడు భరించలేని ఒళ్ళు, కీళ్ల నొప్పులు, జలుబు ఉంటుంది. వెంటనే అశ్రద్ధ చేయకుండా వైద్యుని సంప్రదించాలి.

**మలేరియా లక్షణాలు ...**

సాయంత్రం పూట జ్వరం రావడం, చలి వణుకు ఉంటుంది. ఈ లక్షణాలను బట్టి చికిత్స చేయించుకోవాలి. రక్త పరీక్ష చేసిన వెంటనే మలేరియా క్రీములు కనబడవు. శరీరంలోకి ప్రవేశించిన తర్వాత కొద్ది రోజులకు మాత్రమే ఇవి రక్త పరీక్షల్లో బయటపడతాయి.

**డెంగీ లక్షణాలు ..**

ఎడిస్ ఈజిప్ట వైరస్ దోమ వల్ల ఒకరి నుంచి మరొకరికి డెంగ్యూ వైరస్ వ్యాప్తి చెందుతుంది. దోమ కుట్టిన తర్వాత ఐదు నుంచి 8 రకాల లక్షణాలు కనిపిస్తాయి. ఉన్నట్టుండి జ్వరం ఎక్కువగా వస్తుంది. తలనొప్పి అధికమవుతుంది. కంటి కదలికల సమయంలో భరించలేని నొప్పి ఉంటుంది.

**బోదకాలు లక్షణాలు...**

తరచూ కొద్దిపాటి జ్వరము, ఆయాసం వస్తే బోధకాలు ప్రాథమిక లక్షణాలు. పురుషులలో వరిబీజం ఏర్పడుతుంది. గజ్జల్లో వాపు వస్తుంది. నిర్ధారణకు రాత్రి సమయంలో రక్త నమోనాలు సేకరిస్తారు. బాధితుడు విశ్రాంతి సమయంలో పరాన జీవులు రక్తప్రసరణ వ్యవస్థలో ప్రవేశిస్తాయి. ఐదు నెలల్లో ప్రౌఢ జీవులుగా వృద్ధి చెందుతాయి. ఇలా శరీరంలో ఆరేళ్లపాటు జీవించే ఈ పరాన్న జీవులు లక్ష సంఖ్యల్లో ఉత్పత్తిఅయ్యి శోషణ వ్యవస్థలోకి చేరుతాయి. దీంతో శరీర అవయవాలు అసాధారణ వాపునకు గురవుతాయి. దోమతెరలు వినియోగించాలి: ప్రొఫెసర్ లిల్లీ మేరి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. దోమల నివారణకు కాయిల్స్, లిక్విడ్స్, వ్యాప రేంజర్ల కన్నా దోమతెరలు వినియోగిస్తే ఫలితం ఉంటుంది. ముఖ్యంగా పరిసరాలతో పాటు వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటించాలి అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రొఫెసర్ లిల్లీ మేరి సూచిస్తున్నారు.

# స్పోర్ట్స్ అకాడమీ హాస్టల్ ఎంపిక కు పరీక్షలు

**జోగులాంబ గద్వాల, జూలై 17(స్కై న్యూస్):** 2026--27 విద్యా సంవత్సరానికి స్పోర్ట్స్ అకాడమీలు,రీజినల్ స్పోర్ట్స్ హాస్టళ్లలో ప్రవేశాలకు రాష్ట్ర స్థాయి ఎంపిక పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల శాఖాధికారి టి.రామలింగేశ్వర్ గౌడ్ తెలిపారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఎంపిక పరీక్షలు జూలై 20 నుంచి 28 వరకు రాష్ట్రంలోని వివిధ క్రీడా కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ఎంపిక పరీక్షలకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు, క్రీడాకారులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.జూలై 20న హైదరాబాద్‌లోని ఒస్మానియా యూనివర్సిటీ సైక్లింగ్ వెలోడ్రోమ్‌లో సైక్లింగ్,రెజ్లింగ్ విభాగాలకు ఎంపిక పరీక్షలు జరుగుతాయి. జూలై 20,21 తేదీలలో సారూర్‌నగర్ వాలీబాల్ అకాడమీలో వాలీబాల్, గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో అథ్లెటిక్స్,హాకీ,లాల్ బహదూర్ స్టేడియం (ఎల్.బి. స్టేడియం)లో హ్యాండ్బాల్, ఫుట్‌బాల్ విభాగాలకు ఎంపికలు నిర్వహించబడతాయి. జూలై 21న ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో అథ్లెటిక్స్ విభాగానికి ఎంపిక పరీక్షలు నిర్వహిస్తారు.జూలై 22, 23 తేదీలలో సిద్దిపేట వాలీబాల్ అకాడమీలో వాలీబాల్, జూలై 25, 26 తేదీలలో మహబూబ్‌నగర్ మెయిన్ స్టేడియంలో వాలీబాల్, కబడ్డీ విభాగాలకు ఎంపికలు జరుగుతాయి.జూలై 27, 28 తేదీలలో హనుమకొండ జేఎన్ స్టేడియంలో



అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, హ్యాండ్బాల్,రెజ్లింగ్ విభాగాలకు,అదే తేదీలలో రాజన్న సిరిసిల్ల వాలీబాల్ అకాడమీలో వాలీబాల్ విభాగానికి ఎంపిక పరీక్షలు నిర్వహించబడతాయి.మొత్తం అథ్లెటిక్స్, వాలీబాల్, హాకీ, ఫుట్‌బాల్, హ్యాండ్బాల్, రెజ్లింగ్, సైక్లింగ్, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, కబడ్డీ క్రీడా విభాగాలకు రాష్ట్ర స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్ విభాగాలకు 10 నుంచి 12 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు, అథ్లెటిక్స్, సైక్లింగ్, హాకీ, హ్యాండ్బాల్, వాలీబాల్, రెజ్లింగ్, కబడ్డీ, ఫుట్‌బాల్ విభాగాలకు 14 నుంచి 16 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు అర్హులని, సారూర్‌నగర్ వాలీబాల్ అకాడమీకి మాత్రమే 16 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల క్రీడాకారులు అర్హులని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ప్రాధాన్యత కల్పించబడుతుందని, అభ్యర్థుల వయస్సు, వైద్య పరీక్షలు, క్రీడా నైపుణ్యం, ప్రతిభ, గత క్రీడా విజయాలను పరిగణనలోకి తీసుకుని ఎంపికలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఎంపిక పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ప్రస్తుతం చదువుతున్న పాఠశాల లేదా కళాశాల నుంచి స్టడీ ఒ ఏజ్ సర్టిఫికేట్, జనన ధృవీకరణ పత్రం లేదా పదో తరగతి మెమో, 10 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డు లేదా నివాస ధృవీకరణ పత్రంతో పాటు అన్ని ఒరిజినల్ ధృవపత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. సమర్పించే అన్ని ధృవపత్రాల్లో జనన తేదీతో పాటు ఇతర వివరాలు ఒకే విధంగా ఉండాలని, ఏవైనా వ్యత్యాసాలు ఉన్నట్లయితే అభ్యర్థిత్వం రద్దు చేయబడుతుందని స్పష్టం చేశారు.జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన క్రీడా ప్రతిభ కలిగిన బాలురు, బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమకు సంబంధించిన క్రీడా విభాగం, తేదీ, ఎంపిక కేంద్రంలో అన్ని ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరై రాష్ట్ర స్థాయి ఎంపిక పరీక్షల్లో పాల్గొని తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీలు, రీజినల్ స్పోర్ట్స్ హాస్టళ్లలో ప్రవేశాలు సాధించాలని జిల్లా యువజన మరియు క్రీడల శాఖాధికారి పిలుపునిచ్చారు.

# ధన్వాడ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ వినీత్

**నారాయణపేట జూలై 17: (స్కైన్యూస్)** నారాయణపేట జిల్లా ధన్వాడ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆకస్మికంగా సందర్శించి స్టేషన్‌లోని అన్ని విభాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన, వేగవంత మైన పోలీసు సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయా లని ఈ సందర్భంగా ఎస్పీ స్పష్టం చేశారు.ముందుగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహి స్తున్న రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు, కోర్టు ట్రయల్‌లో ఉన్న కేసులు, పిటిషన్లు, వారెంట్ల అమ లు, గ్రేవ్ మరియు నాన్-గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిని ఒక్కొక్కటిగా పరిశీలించి అధికారులకు పలు సూచ నలు చేశారు.పెండింగ్‌లో ఉన్న ప్రతి కేసును నిర్దిష్ట గడువులో పూర్తి చేసి, శాస్త్రీయ ఆధారాలతో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని ఆదే శించారు. కేసుల్లో అవసర మైన సాక్ష్యాధారాలను సమగ్రంగా సేకరించి, పటి ష్టమైన ఛార్జిషీట్లు దాఖలు చేయడం ద్వారా నేరస్థుల కు చట్టపరంగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో బీట్ వ్యవస్థ కీలక




పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, ప్రతి గ్రామానికి విలేజ్ పోలీస్ ఆఫీసర్లను సమర్థవంతంగాకేటాయించి గ్రామాలను క్రమం తప్పకుండాసందర్శించాలని సూచించారు. గ్రామస్థుల తో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసు కోవడం ద్వారా పోలీసులపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు.అలాగే పాత నేరస్తులు, హిస్టరీ షీటర్లు, రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని,అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, నేరాల నియంత్రణలో ఇంటెలిజెన్స్ సమాచారాన్నిసమర్థవంతంగా వినియోగించాలని అధికారులనుఆదేశించారు.ప్రస్తుతం సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని ఎస్పీ సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంగా, మర్యాదపూర్వకంగా స్వాగ తించి వారి సమస్యలను ఓర్పుతో వినాలని, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా నమోదు చేసి నిర్ణీత గడు వులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పోలీస్ స్టేషన్‌పై సానుకూల అభిప్రాయం ఏర్పడేలా సిబ్బంది వ్యవహరించాలని చెప్పారు.స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బం ది క్రమశిక్షణ, విధుల నిర్వ హణ, కార్యాలయ నిర్వహ ణ వంటి అంశాలను కూడా ఎస్పీ పరిశీలించి అవసర మైన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ప్రజలకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీ సందర్భంగా మరికల్ సీఐ భగవంత్ రెడ్డి, ఇంచార్జి ఎస్సై మహేశ్వరి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ కు

# సమన్వయంతో చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ప్రియాంక**

**అవగాహన కార్యక్రమా లపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట జూలై 17: (స్కైన్యూస్):**జిల్లాలో రోడ్డుప్రమాదాలను తగ్గించడం, ప్రజలకు సురక్షి త ప్రయాణం కల్పించడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధ్యక్ష తన, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సమక్షంలో జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం శు క్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించి వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రహదారులపై అవసరమైన హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ లిమిట్ బోర్డులు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాల ని సూచించారు. పాఠశాల ల పరిసరాలను స్కూల్ సేఫ్టీ జోన్‌లుగా అభివృద్ధి చేసి విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.అదేవిధంగా ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించి పాదచారులకు సౌకర్యవం తమైన మార్గం కల్పించా లని, ప్రధాన రహదారులపై పార్కింగ్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచిం చారు. ప్రతి శాఖ తమ పరిధిలోని రోడ్డు భద్రతా పనులపై నివేదికలను సకాలంలో సమర్పించాలని ఆదేశించారు.ప్రమాదాల సమయంలో అత్యవసర వైద్య సేవలు వేగంగా అందించేందుకు 108 అంబులెన్స్ సేవలను



మరింత బలోపేతం చేయాలని, జాతీయ రహదారులపై అవసరమైన చోట అదనపు అంబులె న్సులు, అత్యవసర స్పంద న కేంద్రాలు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సమావేశంలోనిర్ణయించారు.రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్ పథకంపై విస్తృత ప్రచారం నిర్వహిం చాలని, ప్రమాద బాధితు లకు సహాయం చేసే వ్యక్తులనుప్రోత్సహించాలని అధికారులకు సూచించా రు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపా రు. ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్, సీట్ బెల్ట్, మైనర్లు వాహనాలు నడపడం, ఫిట్‌నెస్ లేని వాణిజ్య వాహనాలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిం చాలని అధికారులకు సూచించారు. రోడ్డు భద్ర తపై గ్రామాలు, పాఠశాల లు, కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించా లని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సూచించారు. సమావేశంలో వివిధ శాఖల కు చెందిన అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన చర్యలను వివరిం చి, భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు.ఈ సమావే శంలో రవాణా శాఖ, పోలీసు శాఖ, రోడ్లు, భవనాల శాఖ, జాతీయ రహదారుల అధికారులు, ఆర్టీసీ, 108 అంబులెన్స్ సేవలు, విద్యాశాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# త్వరలో పాలిమర్ నోట్లను విడుదల

**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**న్యూ డిల్లి జులై 17;**త్వరలో పాలిమర్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) అధికారిక వర్గాలు తెలిపాయి. కొత్త తరం కరెన్సీని ప్రవేశపెట్టాలన్న కేంద్ర బ్యాంకు ప్రణాళికలో తదుపరి దశగా ఈ చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నాయి. వీటిని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రూ.10, రూ.20 నోట్లను తొలుత తీసుకురానున్నారు. వీటి ఫలితం ఆధారంగా, 2027 నుంచి పూర్తిస్థాయిలో అమలు చేసే దిశగా ఆర్‌బీఐ అడుగులు వేస్తోంది. ప్రస్తుత కాగితపు నోట్లు చలామణిలో కొనసాగుతుండగానే కొత్త పాలిమర్ నోట్లనూ దశలవారీగా ప్రవేశపెట్టనున్నారు. కాగితపు కరెన్సీతో పోలిస్తే ఇవి ఎక్కువ మన్నికగా ఉంటాయి.




# ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం

**వేములవాడ జులై 17:**శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్యాత్మిక ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో దోమకొండ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి సూపర్వైజర్ శ్రీ అనుపాటి లావణ్య పర్యవేక్షణలో శ్రీ శ్రీనివాసు లక్ష్మి వారి ఆధ్వర్యంలో కోటి పార్థివలింగార్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించి మాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని , ఈ శివలింగములు స్థాపన చేసేదమని, ఆసక్తి గల మహిళా బృందం వారు 9948332032 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మతెలిపినారు.. బాసర క్షేత్రంలో ఈనెల 19న న జరిగే మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు హోమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. బాసర సరస్వతీ స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాధశర్మ ను వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం సంఘం అధ్యక్షులు కొడిప్యాక మనోహర్ శోభారాణి దంపతులు ఘనంగా సన్మానించారు. దేవాలయ పరిసర కాలిని వాసులు మరియు దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ కమలకాంత్ రావ్ మరియు ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు విజయ, సంతోషి ,స్వప్న ,పద్మ ,శోభారాణి, మంజుల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్కొన్నారు.



## ఆత్మకూరు పట్టణంలో

# కరుణిస్తున్న వానదేవుడు.....

**ఆత్మకూర్ జులై 17( స్కై న్యూస్)**వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలో ఇట్టకేల వానదేవుడు కరుణించి ఊరట కల్పించాడు జిల్లాల్లో మరియు పట్టణ గ్రామాలలో ఊరు రా వానదేవుడు కోసం కరుణించువయ్యా అన్ని ఎన్నో కథనాలు రాసిన వానదేవుడు దేవాలయం లోదేవుడి కోసం రైతులు గ్రామ ప్రజలు పూజలు పునస్కారాలు చేస్తుండడంతో వానదేవుడు రైతుల కోసం ప్రజల కోసం ఎట్టకేలకు ఈరోజు కరుణించే రైతులకు ప్రజలకు సంతోషపరిచాడు ఇప్పటికైనా వానదేవుడు రావడం ఆలస్యమైంది గ్రామాలలో వర్షం పడడంతో పలు రైతులు సంతోషపడ్డారు పడ్డారు

# యువతకు ఇచ్చిన హామీల అమలుకోసం బీఆర్ఎస్ పోరుబాట

**యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలి**

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**రంగారెడ్డి జిల్లా జూలై 17 (స్కై న్యూస్):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 'యూత్ డిక్లరేషన్' పేరుతో విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆరోపించారు. యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ చేపట్టిన యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు మేరకు, రేపు సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న యువ సంగ్రామ సదస్సుకు మద్దతుగా శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యువ నాయకులు, కార్యకర్తలు సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని యువత, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో యువ సంగ్రామ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# లింరా జమ్ జమ్ హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**రంగారెడ్డి జిల్లా, జూలై 17 (స్కై న్యూస్):** షాద్‌నగర్ హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లింరా జమ్ జమ్ హోటల్‌ను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశు భ్రత, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ వినియోగదారులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని హోటల్ యాజమాన్యానికి సూచించారు. నాణ్యమైన సేవలతో ప్రజల విశ్వాసాన్ని పొందితే వ్యాపారం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, హోటల్ యాజమాన్యం, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



వార్తాతరంగాలు
శనివారం 18 జూలై 2026

## దర్గా బచావో--డంపింగ్ యార్డ్ హటావో నినాదంతో మైనార్టీల ఉద్యమం



**రంగారెడ్డి, జూలై 17 (స్కై న్యూస్):** కొత్తూరు మండలం సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఉద్యమం మరింత ఉధృతమవుతోంది. "దర్గా బచావో -- డంపింగ్ యార్డ్ హటావో" నినాదంతో జహంగీర్ పీర్ దర్గా పరిరక్షణ కోసం మైనార్టీ నాయకులు ఉద్యమంలో చేరారు. డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న ఉద్యమానికి కృష్ణ మహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు వచ్చే జహంగీర్ పీర్ దర్గా సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాధాన్యం దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు భారీ ర్యాలీ నిర్వహించి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు ఎల్లారం శేఖర్ రెడ్డి తెలిపారు. ఉద్యమానికి మైనార్టీ వర్గాల నుంచి పూర్తి మద్దతు ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.

## ఫీజుల స్కీము ఎత్తి వేయాలనే కుట్రలు మానుకోవాలి

**Go.No.9 రద్దు చేసి - పాత పద్దతిలో ఈ స్కీమును అమలు చేయాలి.**

**ఫీజుల బకాయిలు 8వేల కోట్లు చెల్లించాలని హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడి.**




**హైద్రాబాద్ జులై 17:**రాష్ట్రంలో 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు 8 వెలకోట్లు వెంటనే విడుదల చేయాలని, ఈ స్కీము ఎత్తివేయాలనే కుట్రలు మానుకోవాలని, ఈ స్కీమునుయధాతథంగా పాత పద్ధతిలోనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులు శుక్రవారం హైదరాబాద్ కలెక్టరేటుముట్టడించారు. ఈ ప్రదర్శనకు రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ నిఖిల్ పటేల్, నీల వెంకటేష్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా విద్యార్థు అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహిస్తూ మాకు న్యాయం చేయండి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఈ స్కీముకు బడ్జెట్ ఇవ్వకుండా ముఖ్యమంత్రి పేద కులాల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు చదువుకుంటుంటే కూడా ఓర్వలేక పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. పేద కులాలు చదువుకోకుండా కుట్రలు చేస్తున్నారు. ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేసి కుట్ర చేస్తున్నారు అంటే 23 వేల ప్రభుత్వ పాఠశాలను రద్దు చేస్తామని బహిరంగంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే ఎంతో ఉన్నత విద్య ప్రమాణాలతో బలహీన వర్గాల జీవితాల మార్పు, అభివృద్ధి చేస్తున్న గురుకులాలను కులాల పేరు మీద వద్దు అంటూ పెద్ద సంస్కర్త లాగా పలుకుతూ రద్దు చేసే కుట్రకు తెర తీస్తున్నారని విమర్శించారు.

ఈ ముట్టడి కార్యక్రమంలో చేరుకుల రాజెందర్ ,నిఖిల్ ఎటిట్, అనంతయ్య, , కిరణ్ కుమార్, మోహన్ వంశీ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

**పాపన్నపేటలో విషాద ఛాయలు**





**పాపన్నపేట. జూలై17 (వార్తతరంగాలు):**జీవనోపాధి కోసం జీవాలను (మేకలు/గొర్రెలు)విక్రయిస్తూ కుటుంబాలను పోషిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఘోర రోడ్డు ప్రమాదంలోమృతిచెందడంతో పాపన్నపేట మండల కేంద్రంలో తీవ్ర విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రానికి చెందిన చిన్నకటికె రషీద్ (46), మరెల్లి రాములు (50), చిన్నకటికె గౌస్ గురువారం రాత్రి సుమారు 70 జీవాలను నాలుగు చక్రాల గూడ్స్ వాహనంలో ఎక్కించుకుని హైదరాబాద్‌లోని చంగిచర్ల జీవాల మార్కెట్‌కు బయలుదేరారు. మధ్యలో కీసరగుట్టటోల్‌గేట్సమీపానికి చేరుకున్న అనంతరం డ్రైవర్ రాములుకు నిద్ర రావడంతో వాహనాన్ని రహదారి పక్కన నిలిపారు. అనంతరం రషీద్, రాములు వాహనం ముందు భాగం వద్ద కింద నిద్రించగా, గౌస్ వాహనం లోపలే విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో అర్ధరాత్రి సమయంలో అతి వేగంగా వచ్చిన గుర్తుతెలియని లారీ నిలిపి ఉంచిన గూడ్స్ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావంతో గూడ్స్ వాహనం ముందుకు దూసుకెళ్లి కింద నిద్రిస్తున్న రషీద్, రాములిపైకి ఎక్కింది. అనంతరం లారీ కూడా వారి మీదుగానే వెళ్లిపోవడంతో ఇద్దరూ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. వాహనం లోపల నిద్రిస్తున్న గౌస్‌కు కాలు విరగడంతో పాటుతీవ్రగాయాలయ్యాయి. ప్రమాదాన్నిగమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి గౌస్‌ను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోలీసులకు, మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని రక్తపు మడుగులో పడి ఉన్న మృతదేహాలను చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. వారి రోదనలు అక్కడున్న ప్రతి ఒక్కరినీ కలచివేశాయి. ఈప్రమాదంతోపాపన్నపేటలోవిషాదఛాయలుఅలుముకున్నాయి. కష్టపడి జీవనోపాధి సాగిస్తున్న ఇద్దరు వ్యక్తులుఒక్కసారిగా మృతి చెందడంతో గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. స్థానికులుమృతులకునివాళులర్పిస్తూవారికుటుంబాలకుప్రభుత్వం తగిన ఆర్థికసహాయంఅందించాలనికోరారు. పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని లారీకోసంగాలింపుచర్యలుచేపట్టినట్లు సమాచారం.

## ఆసుపత్రిని ఉన్నతాధికారులు సందర్శించాలి

**వైద్యాధికారుల డిప్యూటేషన్ రద్దు చేయాలి.**





**నాగర్ కర్నూల్ తాడూరు జూలై 17( స్కై న్యూస్)** నియోజకవర్గంలోని తాడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి ఉన్నత అధికారులు సందర్శించి ఆసుపత్రిలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు శుక్రవారం సిపిఎం బృందం ఆసుపత్రిని సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 24 గ్రామపంచాయతీలలో సుమారు 38,375 మంది జనాభా నివసిస్తున్నారని అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆసుపత్రి సమస్యలకు నిలయంగా మారిందని ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పీహెచ్ఎన్ కృపమ్మ డిప్యూటేషన్ పై చారగొండ మండలంలో విధులు నిర్వహిస్తున్నారని ఇక్కడ పనిచేస్తున్న సూపర్వైజర్ ఒకరు మాత్రమే ఉన్నారని మరొకరు ప్రమోషన్పై బదిలీ అయ్యారని వివరించారు. యు డి సి రెగ్యులర్ గా లేకపోవడం ఇన్చార్జి మాత్రమే విధులకు హాజరు కావడంతో సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు రోగుల డ్రెస్సింగ్ కు మరియు డెలివరీలకు ఇన్స్ట్రుమెంట్ బాయిల్ చేయడానికి స్వీపర్ చాలా అవసరమని అన్నారు ఆటోలో మిషన్ పనిచేయడం లేదని సాధారణ ప్రసవాలు కూడా కావడం లేదని తెలిపారు వెంటనే అంబులెన్స్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో సిబ్బందిని పెంచి 12 బెడ్ల ఆసుపత్రికి మార్చాలని వార్డుబాయి స్వీపర్ను నియమించాలని గతంలో ఇక్కడ వైద్యుడిగా పనిచేసిన శ్రీనివాసులు ఆపరేషన్లతో పాటు సాధారణ ప్రసవాలు కూడా చేసేవారని గుర్తు చేశారు. ఆస్పత్రి ఆవరణలో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే డిప్యూటేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తారా సింగ్ మండల కార్యదర్శి అంతటి కాశన్న నాయకులు బాలరాజు నరసయ్య నరసింహ రాములు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## గడువులోగా సర్ దరఖాస్తులను బిఎల్ఓ లకు అందజేయాలి

**బీజేపీ మండల అధ్యక్షుడు వడ్లసంతోష్ చారి**



**పాపన్నపేట ,జూలై17( వార్తతరంగాలు):**భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ ప్రక్రియ తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ(బీజేపీ)పాపన్నపేట మండలంలో అన్ని బూతులలో బిఎల్ఓ లను నియమించినట్లు పాపన్నపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు వడ్లసంతోష్ చారి తెలిపారు. శుక్రవారం నాడు ఆయన మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ ప్రక్రియను సమీక్షించి ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాచారం గ్రామంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గడువు పొడిగించినప్పటికీ ఒకేసారి తాకిడి ఎక్కువైతే సర్వర్లు మొరాయించే అవకాశం ఉన్నందున ప్రజలందరూ వీలైనంత త్వరగా సర్ దరఖాస్తులను బిఎల్ఓలకు అందేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రభుత్వం,ప్రభుత్వ యంత్రాంగం కూడా కొద్దిగా అలసత్వం ప్రదర్శిస్తుందనీ,ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ప్రజలకు సర్ పై అవగాహన కల్పించడంలో బిజెపి నాయకులు ముందుండాలని ఆయన ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో భారతీయతకు కేవలం ఓటర్ గుర్తింపు కార్డు మాత్రమే ప్రామాణికం అవుతుందని,మరే ఇతర కార్డు కూడా ప్రామాణికం కాబోదని ప్రజలు ఈ విషయాన్ని గుర్తెరిగి తక్షణమే వారి ఇన్యూమేరేషన్ ఫారాలను బిఎల్ఓ లకు అందజేయాల్సిందిగా బీజేపీ పార్టీ తరపున సూచిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి నాగభూషణం, మైనార్టీ మోర్చా అధ్యక్షులు గౌస్,కార్యదర్శులు సాయిబాబా,జిన్నగోపాల్, మల్లేశం,బాచారం బూత్ అధ్యక్షులు బిఎల్ఓ వెంకట్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

**కొత్తగూడెంకు నైపుణ్యాభివృద్ధి కేంద్రం మంజూరు**

**రూ.10కోట్ల రూపాయల నిధులు మంజూరు**

**ఏడాదికి వెయ్యి మంది యువతకు శిక్షణ**

**మూడు ఎకరాల స్థలంలో భవన నిర్మాణం**

**ముఖ్యమంత్రి, ఆర్ అండ్ బి మంత్రికి ధన్యవాదాలు**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం జూలై 17( స్కై న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ (నైపుణ్యాభివృద్ధి కేంద్రం) భవన నిర్మాణానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఉత్తర్వులు జారీ చేసిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం అయన ఇందుకు సంబందించిన వివరాలు వెల్లండించారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఈ శిక్షణ కేంద్రం ఏర్పాటు కోసం శుక్రవారం ప్రభుత్వం జీవో నెంబర్ 398 ద్వారా మొదటి విడతగా రూ. 10కోట్ల నిధులను మంజూరు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ నియోజకవర్గ యువతకు ఎంతో ప్రయోజనకరంగా మారనున్న ఈ భవనాన్ని మూడు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నట్లు ఆయన వివరించారు. ఈ శిక్షణ కేంద్రం అందుబాటులోకి వస్తే ఏడాదికి వెయ్యి మంది నిరుద్యోగ యువతీ యువకులు వివిధ రకాల వృత్తి నైపుణ్యాలలో శిక్షణ పొందే అద్భుతమైన అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి పర్యవేక్షణ ఛార్జీలు లేకుండా ఈ నిర్మాణ పనులను రోడ్లు, భవనాల శాఖ ద్వారానే పూర్తి చేయించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, ఇందుకు సంబంధించిన నిధులను నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ కార్పస్ ఫండ్ నుండి భరిస్తారని ఆయన స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి, యువత ఉపాధికి ఎంతో తోడ్పడే ఈ కేంద్రాన్ని మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు, రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## షాద్ నగర్ మున్సిపాలిటీ లోని 26వ వార్డులో నూతన బోర్ మోటార్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్



**రంగారెడ్డి జిల్లా, జూలై 17 (స్కై న్యూస్):** షాద్‌నగర్ పట్టణంలోని 26వ వార్డు ఆర్ఆర్ మోటార్స్ గల్లీలో ఏర్పాటు చేసిన నూతన బోర్ మోటార్‌ను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ప్రారంభించారు. దీంతో స్థానికుల తాగునీటి సమస్యకు కొంత మేర ఉపశమనం లభించనుంది. అనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీ ఖాన్ బాబర్‌తో కలిసి సాంబశివ కాలనీలో జరుగుతున్న పార్కు మరమ్మతుల పనులను పరిశీలించి, నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 26వ వార్డు కౌన్సిలర్ ఎస్పీ శివ కాలనీలో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాల సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బసవేశ్వర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ రద్దు చేయించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

**బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**



**రంగారెడ్డి జిల్లా , జూలై 17 (స్కై న్యూస్):** సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై తుది నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుందని, దీనికి కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వమే జారీ చేసినందున, దానిని రద్దు చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవ తీసుకుని ముఖ్యమంత్రితో మాట్లాడి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. షాద్‌నగర్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల పర్యావరణం, భూగర్భ జలాలు, వ్యవసాయంపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, జీవో 641ను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సిద్ధాపూర్ ఉద్యమానికి బీజేపీ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కూడా ప్రజల ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌పై ఉధృతమవుతున్న ఉద్యమం..

అన్ని పార్టీల నుంచి వ్యతిరేక స్వరం





**రంగారెడ్డి జిల్లా , జూలై 17 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్, ఎకో టౌన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం రోజురోజుకు ఉధృతమవుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీలతో పాటు రైతు, ప్రజా, గిరిజన సంఘాలు కూడా జీవో 641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఉద్యమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీజేపీ నాయకులు, బీఎస్పీ, సీపీఐ నేతలు, లంబాడి హక్కుల పోరాట సమితి తదితరులు మద్దతు ప్రకటించారు. డంపింగ్ యార్డ్ వల్ల పర్యావరణం, భూగర్భ జలాలు, వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడుతుందని నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీలోనూ ఈ అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండగా, కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి జీవోను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు ఒకే వేదికపైకి వచ్చి పోరాటం చేస్తేనే ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చగలదని పలువురు నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో జవహర్‌నగర్ ప్రజలు తమ ప్రాంతంలోని డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని, సిద్ధాపూర్ ప్రజలు తమ ప్రాంతానికి తరలించవద్దని ఆందోళనలు చేపట్టడంతో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న అంశం ఆసక్తికరంగా మారింది. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా శాశ్వత వ్యర్థాల నిర్వహణ విధానాన్ని అమలు చేయాలని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు.

వార్తాతరంగాలు

శనివారం 18 జూలై 2026

# నీట్ --2026 ఫలితాల్లో రిషి ప్రభంజనం...

## 125 మెడికల్ సీట్లతో మరోసారి సత్తా చాటిన రిషి మెడికల్ అకాడమీ

**మహబూబ్ నగర్, జులై 27(స్కైన్యూస్ )**నీట్ --2026 ఫలితాల్లో రిషి జూనియర్ కాలేజ్ -- మెడికల్ ఐ ఐఐటీ అకాడమీ మరోసారి అద్భుత విజయాన్ని నమోదు చేసింది. పాలమూరు విద్యా చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఒకే క్యాంపస్ నుంచి 125 మెడికల్ సీట్లు సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే సంచలన విజయాన్ని నమోదు చేసింది.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ చంద్రకళ, డైరెక్టర్ ఎస్. వెంకటయ్య మాట్లాడుతూ, రిషి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారని తెలిపారు. ముఖ్యంగా సుజిత్ -- 555, మనస్విత -- 545, నందిని రెడ్డి -- 543, ప్రియాంక -- 540, భావన -- 529, సాయి శ్రీ -- 515, మలిహా కహానియా -- 511, హప్స



మోహిన్ -- 511 మార్కులు సాధించి కళాశాలకు మరింత కీర్తి తీసుకువచ్చారని పేర్కొన్నారు.విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల విశ్వాసం, అధ్యాపకుల అంకితభావం, సమర్థవంతమైన అకాడమిక్ ప్రణాళిక ఫలితంగానే ఈ అపూర్వ విజయం సాధ్యమైందని వారు తెలిపారు. రిషి విద్యాసంస్థలు భవిష్యత్తులో కూడా మరింత మంది విద్యార్థులను వైద్య విద్యలో ఉన్నత స్థానాలకు చేర్చే లక్ష్యంతో నాణ్యమైన విద్యను అందిస్తాయని స్పష్టం చేశారు.అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చైర్మన్ శ్రీమతి చంద్రకళ, డైరెక్టర్ ఎస్. వెంకటయ్య అభినందించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల డీన్ భూపాల్ రెడ్డి , అకాడమిక్ డీన్ కళ్యాణ్ బాబు, ప్రిన్సిపల్ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ లో "ప్రతిభా" సంచలనం

**- ప్రభంజనం సృష్టించిన విద్యార్థులు**

**- అభినందించిన కళాశాల యాజమాన్యం**

**మహబూబ్ నగర్, జులై 17, (స్కైన్యూస్ )** నీట్ - 2026 జాతీయ మెడికల్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో ప్రతిభ మెడికల్ అకాడమి విద్యార్థులు కనివిని ఎరుగని రీతిలో విజయ దుంధుభి మ్రోగించి అకాడమికి వన్నె తీసుకొచ్చారు.తమ అకాడమిలో శిక్షణ పొందిన విద్యార్థులు క్రింధివిధంగా 720 మార్కులకు గాను యం.డి. అశ్వక్ - 602, యం. సాయ్య - 580, సయ్యద సమీరనాజ్ - 551, యన్. సాహితి -540, సి. తరుణ్ రెడ్డి - 534, గాజుల మనీష్-513, బి. శుభప్రద - 496, యం.డి. ఉమేర్-487, యం. సహస్ర - 485, కె.ఆనంద్ - 483, సాదియఫాతిమ-472, సి.భవ్య - 470,





మోహబూబియ ఈరమ్ - 469, వి.గౌతమ్ రాజ్ కుమార్- 467, సపుర - 467, వి.సాయిచైతన్య - 463, ఉమర్ ఫరూక్ -458, అయేషసిద్దికా-454, పి.సరిత - 452, కె.యశ్వంత్-452 మార్కులను సాధించారు. 400కు పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య - 70. 808 పైగామెడికల్ సీట్లను సాధిస్తున్న ప్రతిభ.యం. సామ్య - 469, భార్గవి - 458,ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థి బృందానికి, అహర్నిశలు కృషిచేసిన అధ్యాపక బృందానికి ప్రతిభ కళాశాల యాజమాన్యం అభినందించారు. సహకరించిన తల్లిదండ్రులకు ప్రతిభ కళాశాల సలహాదారులు కె. మంజులాదేవి, వి. లక్ష్మారెడ్డి, కె. రఘువర్ధన్ రెడ్డి, కె. విష్ణువర్ధన్ రెడ్డి, కె. జనార్దన్ రెడ్డి, జి. వెంకటేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్. వెంకటరామయ్య, యం. శ్రీనివాసరావు, శ్రీదేవి, మెడికల్ అకాడమి నిర్వాహకులు జయప్రకాష్ అభినందనలు తెలియజేశారు.

# తెలంగాణ ఎస్సీ ప్రజాప్రతినిధుల కీలక సమావేశం

**సీఎంకి ప్రత్యేక కృతజ్ఞతలు**


**హైదరాబాద్ జులై 17(స్కైన్యూస్ )** దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు, ఎంపీలు శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సమావేశానికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం అధ్యక్షులు గౌరవనీయులు డాక్టర్ మల్లు రవి అధ్యక్షత వహించారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ సామాజిక వర్గ అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన కులగణన, అలాగే మాదిగ ఉపకులాలకు న్యాయం చేకూరేలా చేపట్టిన ఏబీసీడీ



వర్గీకరణపై విస్తృతంగా చర్చించారు.సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయాలను సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు అభినందించారు. ముఖ్యంగా మాదిగ సమాజానికి న్యాయం జరిగేలా కులగణన నిర్వహించి, ఏబీసీడీ వర్గీకరణ అమలు దిశగా చర్యలు చేపట్టిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమావేశం ఏకగ్రీవంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.బి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, సామాజిక సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తమ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ సామాజిక వర్గ ఎంపీలు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎంపీలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.బి

# లక్ష్య రాజకీయాలు-కక్ష రాజకీయాలు

'ఇప్పటి వరకు మా రాష్ట్ర ప్రతిపత్తి కోసమే ఉద్యమం జరిగింది. అది ఎవరి మీదనో కోపంతోనో, కక్షతోనో కాదు. తెలంగాణలో స్థిరపడ్డ ఆంధ్రులు నిర్భయంగా ఉండవచ్చు. వారు తెలంగాణ ప్రజలతో సమానంగా పరిగణింపబడుతారు. ఇక మీదట మన రెండు రాష్ట్రాల ప్రజల సమస్యలు పరిష్కరించుకొని అభివృద్ధి సాధిద్దాం' అనీ 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే ఉద్యమ నాయకుడు, రాష్ట్ర సాధకుడు కేసీఆర్ చేసిన ప్రకటన. ఎంతో హుందాగా, గౌరవప్రదంగా ఆ రోజు ఆయన మాట్లాడిన మాటలు ఆంధ్ర రాజకీయ నాయకులకు గానీ, తెలంగాణలో వ్యాపారాలు, ఉపాధి ఏర్పరుచుకొని సంపన్నులైన ఆంధ్రా వాళ్లకు గానీ అర్థం కాలేదనిపిస్తున్నది. లేకపోతే కేసీఆర్ విశాల భావాల స్థాయిలో వారు లేరేమో అనిపిస్తున్నది. వలస పాలకుల విధ్వంసాన్ని సరిచేసి, తెలంగాణలో ప్రశాంతత, అభివృద్ధి సాధించి అన్ని రంగాల్లో తెలంగాణ ముందంజ వేయాలన్న లక్ష్యంతో 2001 నుంచి రాష్ట్రంలో మూలమూల తిరిగి ఉద్యమాన్ని నిర్మించిన నాయకుడు కేసీఆర్. తెలంగాణ పునర్నిర్మాణం కోసం కూడా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సహ మేధావులు, నిపుణులతో చర్చించి, పటిష్టమైన ఎజెండాను తయారు చేశారు. రక్తం బొట్టు చిందకుండా ఉద్యమాన్ని సాగించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిమిషం కూడా వృథా చేయకుండా పాలనలోకి దిగారు. అందరినీ కలుపుకొనిపోతూ 'లక్ష్య రాజకీయాలు' చేసి ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించాలనేది ఆయన సిద్ధాంతం. అయితే, అప్పటివరకు తెలంగాణలో అన్ని రంగాల మీద ఆధిపత్యం సాధించిన, సామాన్య ప్రజలకు ఇక్కడి వనరులు, సంపద అందకుండా చేసిన ఆంధ్ర పాలకులు ఎట్లా ప్రవర్తించారు? విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలు గెలిచి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడు అక్కడ డిస్కమ్‌లు ఆపేసి, తెలంగాణకు కరెంట్ రాకుండా చేశాడు. తెలంగాణకు చెందిన ఏడు మండలాలను బలవంతంగా లాక్కొని రకరకాలుగా కక్ష సాధించాడు. అంతేకాకుండా, కొత్త రాష్ట్రం పురిటిలో నుంచి బయట పడకుండానే కుట్ర రాజకీయాలు నడిపి, తెలంగాణ ప్రభుత్వాన్ని పడదొయ్యడానికి యత్నించాడు. 'పక్కోడిలు చేసేవాడికి అవే చేతనైతాయి, పులిహోర చేయలేడు' అన్నట్టుగా మోసపూరిత విధానంలో పిల్లనిచ్చిన మామను పడదోసి, సొంత మనుషులను వంచించి పీఠమెక్కిన వాడు చంద్రబాబు. అలాంటి నాయకుడు సరైన రాజకీయాలు చేస్తాడా? అవే విధానాలు 2014 నుంచి ఈ రోజు వరకు కూడా పాటిస్తున్నాడు. వేదకాలంలో కూడా ఆధ్యాత్మికవేత్తలు, వివిధ రంగాల్లోని నిపుణులు, సమాజంలోని విద్యావంతులైన స్త్రీలు, పురుషులు కలిసి తమ పాలకుడిని ఎన్నుకొనేవారు. ఆ వ్యక్తి 'ఉన్నత విద్యావంతుడు, నైపుణ్యాలు కలిగినవాడు, ధర్మాన్ని ఆచరించేవాడు, విద్వాంసుడు, నిజాయితీ, నిబద్ధత కలిగినవాడు, బాధ్యతగా, నిష్పక్షపాతంగా పాలించగలిగే ఉన్నత భావాలు కలిగినవాడు, ప్రజలను ఉత్సాహపరుస్తూ, వారి అభివృద్ధికి పథకాలు రచించి అందించేవాడు, ప్రజల వ్యక్తిగత అభివృద్ధి, సమాజ శ్రేయస్సు తన లక్ష్యాలుగా కలిగినవాడు అయి ఉండాలి' ఇటువంటి మంత్రాలు వేదాల్లో



వేల సంఖ్యలో ఉన్నాయి. అవి పాలకుడికి చక్కటి మార్గాన్ని సూచిస్తాయి. సమస్యలకు పరిష్కారాలను చూపుతాయి. ఆ తరహాలో జూన్ 2014 నుంచి నవంబర్ 2023 వరకు కేసీఆర్ సారథ్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గెలిచిన రాజకీయ నాయకులే కాక, స్థానిక తెలంగాణ నాయకులు ప్రభుత్వ విరోధులుగా ప్రవర్తించినప్పుడు, ప్రజాహితం, ప్రజా సంక్షేమం కాకుండా, ఎన్నికైన ప్రభుత్వాన్ని అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నప్పుడు, ధ్వంసమైన రాష్ట్రాన్ని అతి తక్కువ కాలంలో అంత అభివృద్ధి చేయగలగడం ఇంకెవరికైనా సాధ్యమయ్యేదా? కానీ కేసీఆర్ మొక్కవోని ధైర్యంతో, సకారాత్మక ఆలోచనలతో సర్వశక్తులు వెచ్చించి, రాష్ట్రంలో సామాన్య ప్రజలకు వ్యవసాయం, విద్యుత్తు, తాగునీరు, పల్లెల్లో కూడా అన్ని రకాల సదుపాయాలు, సాంకేతిక అభివృద్ధి సాధించి కేంద్రం ఇచ్చే 16 అవార్డుల్లో 13 తెలంగాణకు దక్కేటట్టు కృషి చేశారు. తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాల్సిన సునిశితమైన విషయం ఒకటుంది. తెలంగాణలో అధికారం చేజిక్కించుకొన్న కాంగ్రెస్‌కు, కేసీఆర్ అంటే అసూయ, కక్ష సహజ లక్షణాలుగా కలిగిన తెలుగుదేశం పార్టీకి, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో విపక్ష పార్టీలను, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలను నాశనం చేసేందుకు అనేక మార్గాలు కూడా నిస్సిగ్గుగా అమలు చేస్తున్న బీజేపీకి, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కంటే తమ మేధ గొప్పదని నిరూపించుకోవాలన్న తాపత్రయం కలిగిన నకిలీ మేధావులకు (ఈ గుంపులో ప్రొఫెసర్లు, జర్నలిస్టులు, విద్యావంతులు కూడా ఉన్నారు). 2023 ఎన్నికల ముందు నుంచీ నేటికీ వారందరికీ ఒక్కటే లక్ష్యమయింది. అదే కాళేశ్వరం. తెలంగాణ శత్రువులకు కాళేశ్వరం ప్రాజెక్టు కంట్ల మంటలు ఎందుకు కలిగిస్తున్నదో ఆలోచించాలి, అర్థం చేసుకోవాలి. మేడిగడ్డ బరాజ్‌లో కేవలం రెండు పిల్లర్లు కొద్దిగా కుంగితే, వాటిని సరిచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే ఆదేశాలివ్వని ఎన్‌డీఎస్ఏకు, రెండున్నరేండ్ల తర్వాత మిగతా స్తంభాలు- అన్నారం, సుందిళ్ల దగ్గర కుంగుతాయని రిపోర్ట్ ఇచ్చే అర్హత ఉన్నదా? మేడిగడ్డలోని రెండు పిల్లర్ల దగ్గర ఈ రెండేండ్లు ప్రభుత్వం ఇసుకను తోడించిందన్న రిపోర్టులు ఉన్నాయి. సాక్ష్యం చెప్పే వాళ్లు కూడా ఉన్నారు. అవసరైనా ఒక బరాజ్ పిల్లర్ల వద్ద ఇసుక తవ్వవచ్చా? ఎందుకు తవ్వారు? ఆ పిల్లర్లు ఇంకా కుంగాలనే కదా! మరి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ కక్ష, నిర్లక్ష్యం అందరికీ కనపడటంలేదా? రేవంత్‌రెడ్డి ఇట్లా తెలంగాణ వ్యతిరేక ప్రణాళికలు మిగతా రంగాల్లో కూడా అమలు చేస్తున్నారు. అయితే కాళేశ్వరాన్ని భ్రష్టు పట్టించాలన్న పట్టుదల చంద్రబాబుకు, మోదీకి కూడా ఎందుకు? కారణాలు వెతకడం కష్టం కాదు. మోదీ రాజకీయ లక్ష్యం విపక్ష పార్టీలు, ముఖ్యంగా వివిధ రాష్ట్రాల్లో బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీల నాశనం. బెంగాల్‌లో ఎన్నికైన తర్వాత 5,000 ఈవీఎంలు తగలబెట్టారంటే అక్కడ బీజేపీ ఏ రకంగా అనైతిక విజయం సాధించిందో అర్థమవుతున్నది కదా! మోదీది రాజకీయ లక్ష్యమైతే, చంద్రబాబుది వ్యక్తిగత అసూయ. తెలంగాణ రాష్ట్రం తమ కబంధ హస్తాల నుంచి పోయిందన్న కక్ష. చంద్రబాబు అక్రమ ఆస్తులు తెలంగాణలోనే ఉన్నాయి. చంద్రబాబుకు ప్రజల క్షేమం పట్టదు, ఇక్కడి సంపద దోచుకోవడమే ఆయన లక్ష్యం. విభజన తర్వాత ఏపీకి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు ఐదేండ్ల పాలనలో అమరావతి సినిమా సెట్టింగ్‌లు ప్రజలకు చూపించాడే తప్ప, రాజధాని కట్టలేదు, కట్టలేడు కూడా. ప్రపంచంలో కాళేశ్వరం ఎనిమిదో వింత అని విదేశీయులు సైతం పొగిడారు. అలాంటి ప్రాజెక్టు తెలంగాణకు ఉంటే చంద్రబాబు సహించగలడా? ఆంధ్రను అభివృద్ధి చేయాలన్న కోరిక లేదు కానీ, తెలంగాణను నాశనం చేయాలన్న లక్ష్యం మాత్రం ఆయనకు గాఢంగా ఉన్నది. తెలంగాణకు చెందిన గోదావరి జలాలు 1956 నుంచీ ఆంధ్రకు పారాయి. మరి ఇప్పుడు కాదంటే ఎలాగ? అందుకే 'హైదరాబాద్ మీ అయ్య జాగీరా?' అని కావ్ కావ్ అంటున్న చిన్న నాయకుడితో కలిసి దుష్ట చతుష్టయం తెలంగాణ ప్రాణధార అయిన కాళేశ్వరాన్ని కూల్చాలని కంకణం కట్టుకున్నది. పొరపాటో, గ్రహపాటో 57 ఏండ్లపాటు తెలంగాణ విధ్వంసమైంది. అది తెలిసి కూడా ప్రత్యేక రాష్ట్రంలోనూ ప్రజలు కాంగ్రెస్‌ను గద్దెనెక్కించారు. ఇప్పుడైనా కండ్లు తెరిచి, జ్ఞానం తెచ్చుకొని ఉద్యమం చేసైనా కాళేశ్వరాన్ని కాపాడుకోకపోతే, రేపు సింగరేణి అదానీకి, భద్రాచలం రాముడు, యాదాద్రి నరసింహుడు బీజేపీ దోపిడీకి, మిగతా వనరులను కక్షపూరిత ఆంధ్ర పాలకులకు వశమైపోతాయి. తెలంగాణ ప్రజలు మేలుకోవాలి.

# మక్తల్ లో అడ్వకేట్ పై దాడికి నిరసన

**మక్తల్ న్యాయవాదుల విధుల బహిష్కరణ**





**మక్తల్ జులై 17 ( స్కై న్యూస్)** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లో న్యాయవాదులపై జరిగిన దాడిని నిరక్షిస్తూ మక్తల్ న్యాయవాదులు శుక్రవారం విధులను బహిష్కరించారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ నర్వ మండలం ఉంటే కోడ్ గ్రామానికి చెందిన అడ్వకేట్ నిరాజ్ పై జరిగిన దాడి ఘటనకు నిరసనగా న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మక్తల్ జూనియర్ సివిల్ జడ్జికి వినతి పత్రం అందజేశారు. దాడి ఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ కోర్టు విధులకు హాజరు కావడం లేదని తెలిపారు. అనంతరం కోర్టు ఆవరణ వెలుపల నినాదాలు చేస్తూ అడ్వకేట్ నిరాజ్ కు న్యాయం చేయాలని. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణకు ప్రభుత్వం పోలీసులు తగ్గిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. న్యాయవాదులపై దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దత్తాత్రేయ. అడేశీ శ్రీనివాసులు. కె సూర్య ప్రకాష్. రంకుల ఆనంద్. రవికుమార్ గౌడ్. శివకుమార్. సురేందర్. పోర్ల ఆనంద్. బండారి శ్రీనివాస్. దినేష్ వర్మ. భరత్ కుమార్. వెంకటేష్ గౌడ్. సునీత. సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిఫా కప్ ను ముద్దాడిన ట్రంప్

**న్యూయార్క్ , జూలై 17:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిష్ఠాత్మక ఫిఫా వరల్డ్ కప్ 2026 ఫైనల్ మ్యాచ్‌కు హాజరుకానున్నారు. న్యూజెర్సీలోని మెట్‌లైఫ్ స్టేడియంలో ఎల్లుండి జరగనున్న ఈ ఫైనల్ పోరులో విజేతగా నిలిచిన జట్టుకు, ఫిఫా అధ్యక్షుడు జియాని ఇన్ఫాంటినోతో కలిసి ట్రంప్ ట్రోఫీని ప్రదానం చేయనున్నారు. ఈ విషయాన్ని వైట్ హౌస్, ఫిఫా వర్గాలు అధికారికంగా ధ్రువీకరించాయి. స్పెయిన్, అర్జెంటీనా మధ్య జరగనున్న ఈ తుది పోరుకు ట్రంప్ హాజరు కానుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ మాట్లాడుతూ.. "ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించడంలో అమెరికా సత్తాను ఈ టోర్నమెంట్ చాటి చెప్పింది. ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్ కోసం అధ్యక్షుడు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు" అని ఆమె తెలిపారు. అమెరికా, కెనడా, మెక్సికో సంయుక్తంగా ఈ టోర్నమెంట్‌కు ఆతిథ్యమిస్తున్నప్పటికీ, ట్రంప్ ఇప్పటివరకు ఏ మ్యాచ్‌కు హాజరుకాలేదు. ఫైనల్‌కు ఆయన రాక ఖరారు కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.అతిథ్య దేశాధినేత, ఫిఫా అధ్యక్షుడితో కలిసి ట్రోఫీని అందించడం ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయమని ఫిఫా అధ్యక్షుడు జియాని ఇన్ఫాంటినో తెలిపారు. "గతంలోనూ ఇదే పద్ధతిని అనుసరించాం. 2022లో ఖతార్ ఎమిర్, 2018లో రష్యా అధ్యక్షుడు కూడా ట్రోఫీ ప్రదానంలో పాల్గొన్నారు. ఈసారి కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తాం" అని ఆయన స్విస్ మీడియాతో అన్నారు.ట్రంప్, ఇన్ఫాంటినో మధ్య చాలాకాలంగా మంచి సంబంధాలు ఉన్నాయి. 2025 డిసెంబర్ లో జరిగిన టోర్నమెంట్ డ్రా సందర్భంగా ట్రంప్ ఫిఫా తొలి శాంతి బహుమతిని అందుకున్నారు. గత వేసవిలో ఇదే మెట్‌లైఫ్ స్టేడియంలో జరిగిన క్లబ్ వరల్డ్ కప్ ఫైనల్‌లో కూడా ట్రంప్ ట్రోఫీని అందించారు. ఆ సమయంలో ఆయనకు అభిమానుల నుంచి చప్పట్లతో పాటు నిరసనల రూపంలో కేకలు కూడా ఎదురయ్యాయి.ఈ టోర్నమెంట్‌లో ట్రంప్ ప్రమేయం కేవలం ఫైనల్స్‌కే పరిమితం కాలేదు. రౌండ్-ఆఫ్-16 మ్యాచ్‌కు ముందు అమెరికా స్ట్రైకర్ ఫోలరిన్ బలోగన్‌పై విధించిన రెడ్ కార్డ్ నిషేధాన్ని సమీక్షించాలని ట్రంప్ స్వయంగా ఇన్ఫాంటినోను కోరినట్లు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఫిఫా ఆ నిషేధాన్ని ఎత్తివేయడంతో ఇది రాజకీయ జోక్యమంటూ తీవ్ర వివాదం చెలరేగింది. అయితే, ఆ మ్యాచ్‌లో బెల్జియం చేతిలో అమెరికా ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది.ప్రపంచమంతా ఆదివారం జరగనున్న స్పెయిన్-అర్జెంటీనా ఫైనల్ పోరుపై దృష్టి సారించిన నేపథ్యంలో ట్రంప్ హాజరు ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను చేకూర్చనుంది. దీనికి ముందు నేడు న్యూయార్క్‌లోని ట్రంప్ టవర్‌లో జరిగే ఫిఫా రిసెప్షన్‌లో కూడా ట్రంప్ పాల్గొంటారని వైట్ హౌస్ వర్గాలు పేర్కొన్నాయి.

# ఓటర్ల నమోదును పకడ్బందీగా పూర్తి చేయాలి

**ప్రతి కార్యకర్త ప్రతి ఓటు పై దృష్టి సారించాలి**





**నాగర్ కర్నూల్ జులై 17( స్కై న్యూస్)** ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రతి ఓటును ఓటరు నమోదులో నమోదు అయ్యేలా ప్రత్యేక దృష్టి సారిస్తేనే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి రాచమల్ల సిద్దేశ్వర అన్నారు శుక్రవారం మునిసిపాలిటీ పరిధిలోని నాగనూల్ గ్రామం తో పాటు 11 మరియు 24వ వార్డులలో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంక్షేమ పథకాన్ని



అర్హులకు అందేలా కృషి చేస్తూనే ప్రతి అభ్యర్థికి ఓటు హక్కు ఉండేలా ప్రత్యేక దృష్టితో పనిచేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలలో విజయం సాధించాలంటే ప్రతి ఓటు పార్టీకి ఎంతో కీలకమని ఆ దిశలోనే బి ఏ లు కృషి చేయాలని ఎమ్మెల్యేల మంత్రుల సహకారంతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించుకొని ముందుకు సాగాలని కోరారు ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న ఆయనకు పట్టణ అధ్యక్షుడు బక్కా రాజ్ కుమార్ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు రాజ్ కుమార్ రెడ్డి ఐదవ వార్డు కౌన్సిలర్ నరసింహారెడ్డి నాలుగవ వార్డు కౌన్సిలర్ వసంత 24వ వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్ 11వ వార్డు కౌన్సిలర్ ఆసిఫా భాదర్ జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి బిఎల్ఎ బూతుల కోఆర్డినేటర్ పొడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్

## బ్యాంకర్లకు బీమా దన్ను..

**2025-26లో ఎస్బీఐకి రూ.2,800 కోట్ల ఆదాయం**

**మ్యూచువల్ ఫండ్ పంపిణీలపైనా ఆర్జన**

**సర్కారీ బ్యాంకులకు అధిక కమీషన్లు**




**ముంబై :** ప్రభుత్వ రంగ బ్యాంకులు గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో బీమా ఉత్పత్తుల అమ్మకాల నుంచి కమీషన్ల రూపంలో పెద్ద ఎత్తున ఆదాయాన్ని ఆర్జించాయి. బ్యాంకర్ల వార్షిక నివేదికలను విశ్లేషించిన పీటీఐ తాజాగా వెల్లడించిన వివరాల ప్రకారం.. ఎస్బీఐ అత్యధికంగా రూ.2,795. 01 కోట్లను ఇన్సూరెన్స్ కమీషన్‌గా పొందింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2024-25)తో పోల్చితే 19.26 శాతం పెరిగింది. నాడు రూ.2,345.36 కోట్లను అందుకున్నది. కాగా, 2025-26కుగాను ఎస్బీఐకి బీమా కమీషన్‌గా వచ్చిన ఆదాయంలో 85 శాతం (రూ.2,384.63 కోట్లు) తమ జీవిత బీమా అనుబంధ సంస్థ ఎస్బీఐ లైఫ్ పాలసీల పంపిణీ ద్వారానే సమకూరింది. ఇక కెనరా బ్యాంక్‌కు రూ.566.36 కోట్లు, యూనియన్ బ్యాంక్‌కు రూ.475.45 కోట్లు, పీఎన్‌బీకి రూ.438.67 కోట్లు, బీవోబీకి రూ.368.93 కోట్లు, ఇండియన్ బ్యాంక్‌కు రూ.190.65 కోట్లు, సెంట్రల్ బ్యాంక్‌కు రూ.160.90 కోట్లు, యూకో బ్యాంక్‌కు రూ.66.08 కోట్లు, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ కు రూ.31.98 కోట్లు బీమా కమీషన్‌గా వచ్చాయి.

### మ్యూచువల్ ఫండ్స్‌లో..

బీమా కమీషన్ల ఆదాయంలో మెజారిటీ ప్రభుత్వ బ్యాంకులు వృద్ధిని కనబర్చగా.. మ్యూచువల్ ఫండ్ పంపిణీలో మాత్రం ఆ స్థాయి వృద్ధిరేటు నమోదు కాలేదు. ఎస్బీఐకి గతంతో పోల్చితే 7.05 శాతం పెరిగి రూ.1,511.06 కోట్ల నుంచి రూ.1,617.52 కోట్లకు మ్యూచువల్ ఫండ్ పంపిణీ నుంచి కమీష న్ ఆదాయం వచ్చింది. ఇందులో బ్యాంక్ అనుబంధ సంస్థ ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్ వాటానే రూ.1,209.33 కోట్లుగా ఉన్నది. అలాగే కెనరా బ్యాంక్ రూ.72.84 కోట్లు, బీవోబీ రూ.142.52 కోట్లు, పీఎన్‌బీ రూ.163.41 కోట్లు, యూనియన్ బ్యాంక్ రూ.29.66 కోట్లు, ఇండియన్ బ్యాంక్ రూ.4.74 కోట్లు, యూకో బ్యాంక్ రూ.2.23 కోట్లను మ్యూచువల్ ఫండ్ పంపిణీ నుంచి కమీషన్‌గా ఈ ఏడాది మార్చి ఆఖరుతో ముగిసిన సంవత్సర కాలంలో దక్కించుకున్నాయి. కాగా, బ్యాంకులు తమ అసలు వ్యాపార కార్యకలాపాలైన డిపాజిట్లు, రుణాల పంపిణీపై దృష్టి పెట్టాలని, బీమా పాలసీలు, మ్యూచువల్ ఫండ్స్ పంపిణీలపై కాదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈమధ్యే సూచించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరం కమీషన్ల ఆదా యం ఎలా ఉంటుందో తేలాల్సి ఉన్నది.

## మార్కెట్‌లో గల్ఫ్ గుబులు.. భారీ నష్టాల్లో స్టాక్ సూచీలు

# సెన్సెక్స్ 561, నిఫ్టీ 159 పాయింట్లు డౌన్



**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లను మళ్లీ గల్ఫ్ యుద్ధం భయాలు ఆవహించాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తకర వాతావరణం.. పశ్చిమాసియాను మరోమారు సంక్షోభంలోకి నెట్టగా, అంతర్జాతీయ విపణిలో ముడి చమురు ధరలు తిరిగి విజృంభిస్తున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం మదుపర్లు ఒక్కసారిగా అమ్మకాల ఒత్తిడికి లోనయ్యారు. ఫలితంగా బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 561.46 పాయింట్లు లేదా 0.72 శాతం పతనమై 77,054.94 వద్దకు పడిపోయింది. ఒకానొక దశలోనైతే 614.92 పాయింట్లు లేదా 0.79 శాతం దిగజారడం గమనార్హం. దీంతో అంతకుముందు వరుస 3 రోజుల లాభాలకు బ్రేక్ పడినట్టైంది. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 158.95 పాయింట్లు లేదా 0.66 శాతం క్షీణించి 24,052.05 వద్ద ఆగింది. భారతీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మళ్లీ 96 మార్కు దిగువకు చేరడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బ తీసిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

### అమ్మకాల ఒత్తిడిలో..

సెన్సెక్స్ షేర్లలో హెచ్‌సీఎల్ టెక్ అత్యధికంగా 4.42 శాతం పతనమైంది. బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండిగో, ఎస్బీఐ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టీ షేర్లూ క్షీణించాయి. మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలతో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ రేటు 4.26 శాతం ఎగిసి 86.85 డాలర్లను తాకింది. పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే.. ధరలు ఇంకా పెరుగడం ఖాయమన్న అభిప్రాయాలే వినిపిస్తున్నాయి. ముఖ్యంగా హెూర్ముజ్ జలసంధిలో రవాణా ఇబ్బందికరంగా మారడంతో భారత్‌పై ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. దేశీయ ఇంధన అవసరాల్లో దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండగా, మెజారిటీ వాటా యూఏఈ, సౌదీ, ఖతార్ తదితర గల్ఫ్ దేశాల నుంచే వస్తున్నది మరి. ఇప్పటికే దేశంలో రిటైల్, హోల్‌సేల్ ద్రవ్యోల్బణం పెరుగుతున్నది. ముడి చమురు దిగుమతులు భారమైతే ధరలు మరింత ఎగబాకుతాయి. దీంతో రాబోయే ద్రవ్య సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్ల పెంపునకే మొగ్గు చూపుతుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే అంతిమంగా దేశ జీడీపీ ప్రభావితం కాగలదని, మదుపర్లలో ఈ భయాలే లాభాల స్వీకరణకు దారితీస్తున్నాయని నిపుణులు అంటున్నారు.

### రంగాలవారీగా..

బ్యాంకింగ్, రియల్టీ, ఆటో, ఆర్థిక సేవలు, ఐటీ రంగాల షేర్లు నష్టాలకు గురయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 1.01 శాతం, స్మాల్‌క్యాప్ 0.55 శాతం చొప్పున పడిపోయాయి. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు లాభాల్లో ముగియగా, యూరోపియన్ ప్రధాన సూచీలు నష్టాల్లో కదలాడుతున్నాయి. సోమవారం విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐలు) రూ.3,062.27 కోట్ల పెట్టుబడులను దేశీయ మార్కెట్ల నుంచి వెనుకకు తీసుకున్నారు.

## రూ.6.51 లక్షల కోట్ల పన్ను వసూళ్లు




**న్యూఢిల్లీ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఏడాదిప్రాతిపదికన 16.40 శాతం ఎగబాకి రూ.6.51 లక్షల కోట్లు వసూలైనట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. కార్పొరేట్ ట్యాక్స్ అధికంగా వసూలవడం వల్లనే పన్ను వసూళ్లలో రెండంకెల వృద్ధి నమోదైందని పేర్కొంది. ఈ నెల 13 నాటికి కార్పొరేట్ ట్యాక్స్ వసూళ్లు 22 శాతం వృద్ధితో రూ.2.40 లక్షల కోట్లకు చేరుకోగా, కార్పొరేటేతర పన్ను వసూళ్లు కూడా 12 శాతం పెరిగి రూ.3.84 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ వసూళ్లు 48 శాతం అధికమై రూ.26,429 కోట్లకు చేరుకోగా, రూ.1.22 లక్షల కోట్లు రిఫండ్స్ రూపంలో చెల్లింపులు జరిపింది. స్థూలంగా ఇప్పటి వరకు ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.7.73 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

## ఐకియా 21 వేల కోట్ల పెట్టుబడి

**న్యూఢిల్లీ :** స్వీడన్‌కు చెందిన ఫర్నిచర్ రిటైలర్ ఐకియా దేశీయ మార్కెట్లో సత్తాచాటడానికి సిద్ధమవుతున్నది. ఇప్పటికే భారీగా పెట్టుబడులు పెట్టిన సంస్థ..తాజాగా 2030 నాటికి రూ.21 వేల కోట్ల మేర పెట్టుబడులు పెట్టబోతున్నట్టు కంపెనీ ఇండియా బిజినెస్ హెడ్ పాట్రిక్ ఆంటోని తెలిపారు. ఈ పెట్టుబడులతో మరో 15 స్టోర్లను ప్రారంభించబోతున్నట్టు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం హైదరాబాద్‌తోపాటు బెంగళూరు, ముంబై, నోయిడా, గురుగ్రామ్‌లలో పది అవుట్‌లెట్లను నిర్వహిస్తున్నది. అలాగే వచ్చే ఐదేండ్లలో టర్నోవర్ రూ.8 వేల కోట్లు లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

# ఎట్టకేలకు ఒక విజయం

**తొలి వన్డేలో భారత్ గెలుపు**

**6 వికెట్లతో ఇంగ్లండ్ చిత్తు**

**రాణించిన గిల్, అక్షర్, సుందర్**

**రేపు కార్డిఫ్‌లో రెండో వన్డే**



**బర్మింగ్‌హామ్:** ఫార్మాట్ మారింది... ఫలితం మారింది... ఐర్లాండ్--ఇంగ్లండ్ పర్యటనలో ఒక్క గెలుపు కోసం ఎదురు చూస్తున్న భారత అభిమానులకు ఎట్టకేలకు ఊరట దక్కింది. టి20ల్లో ఆరు పరాజయాల తర్వాత వన్డేల్లో సరైన ఆరంభం లభించింది. ఇంగ్లండ్‌తో మంగళవారం జరిగిన తొలి వన్డేలో భారత్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ 47.5 ఓవర్లలో 258 పరుగులకే ఆలౌటైంది. జో రూట్ (76 బంతుల్లో 76 నాటౌట్; 6 ఫోర్లు, 1 సిక్స్), లియామ్ డాసన్ (83 బంతుల్లో 68; 6 ఫోర్లు 1 సిక్స్) అర్ధ సెంచరీలు చేశారు.

ఇంగ్లండ్ 107/6తో ఇబ్బందుల్లో ఉన్న దశలో రూట్, డాసన్ కలిసి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరు ఏడో వికెట్‌కు 22.2 ఓవర్లలో 121 పరుగులు జోడించారు. అనంతరం భారత్ 45.2 ఓవర్లలో 4 వికెట్లకు 262 పరుగులు చేసి గెలిచింది. కెప్టెన్ శుబ్‌మన్ గిల్ (75 బంతుల్లో 80 రిటైర్డ్‌హర్ట్; 11 ఫోర్లు, 1 సిక్స్), అక్షర్ పటేల్ (52 బంతుల్లో 57 నాటౌట్; 5 ఫోర్లు, 1 సిక్స్), వాషింగ్టన్ సుందర్ (63 బంతుల్లో 52 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలు చేశారు. అక్షర్, సుందర్ ఐదో వికెట్‌కు 105 బంతుల్లో అభేద్యంగా 102 పరుగులు జత చేశారు. సిరీస్‌లో భారత్ 1--0తో పైచేయి సాధించగా... కార్డిఫ్‌లో రేపు రెండో వన్డే జరుగుతుంది.

### కీలక భాగస్వామ్యం...

భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంలో ఆరంభంలో స్కోరు చేయడానికి ఇంగ్లండ్ బాగా ఇబ్బంది పడింది. 13వ బంతికి గానీ బెతెల్ (14) తొలి పరుగు తీయలేకపోగా, 7 ఓవర్లలో జట్టు 20 పరుగులే చేసింది. బుమ్రా తన తొలి స్పెల్‌ను 4--0--8--0తో ముగించాడు. ఈ దశలో గుర్నూర్ తొలి ఓవర్లో 2 సిక్స్‌లు, ఫోర్ బాది దూకుడు ప్రదర్శించిన బెన్ డకెట్ (45 బంతుల్లో 43; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) అతని రెండో ఓవర్లో మరో 2 ఫోర్లు కొట్టాడు. అయితే గుర్నూర్ తన తర్వాతి ఓవర్లో ప్రతీకారం తీర్చుకున్నాడు. ఒకే ఓవర్లో అతను బెతెల్, డకెట్‌లను వెనక్కి పంపించాడు. బుమ్రా చక్కటి బంతితో బ్రూక్ (1) పని పట్టగా... ఒకే ఓవర్లో బట్లర్ (5), స్యామ్ కరన్ (0)లను ప్రసిధ్ అవుట్ చేశాడు. 27 బంతుల వ్యవధిలో 19 పరుగులు మాత్రమే చేసి ఇంగ్లండ్ 5 వికెట్లు చేజార్చుకుంది. ఆపై విల్ జాక్స్ (20) కొద్దిసేపు వికెట్ల పతనాన్ని నిలువరించాడు. అతనూ పెవిలియన్ చేరిన తర్వాత రూట్, డాసన్ భాగస్వామ్యంతో జట్టు కోలుకుంది.

7 పరుగుల వద్ద రూట్ ఇచ్చిన సులువైన రిటర్న్ క్యాచ్‌ను దూబే వదిలేయడం ఇంగ్లండ్‌కు కాస్త కలిసొచ్చింది! ఈ క్రమంలో డాసన్ 65 బంతుల్లో వన్డేల్లో తన తొలి అర్ధసెంచరీ సాధించగా, రూట్ 57 బంతుల్లో కెరీర్‌లో 46వ హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. శతక భాగస్వామ్యం తర్వాత డాసన్‌ను అవుట్ చేసి అక్షర్ ఈ జోడీని విడదీశాడు. ఆ తర్వాత మరో 30 పరుగులకు ఇంగ్లండ్ చివరి 3 వికెట్లు కోల్పోగా, రూట్ అజేయంగా నిలిచాడు.

### రోహిత్, కోహ్లి విఫలం...

ఛేదనలో భారత్‌కు సరైన ఆరంభం లభించలేదు. తడబడుతూనే ఆడిన రోహిత్ శర్మ (21 బంతుల్లో 11; 1 ఫోర్) భారీ షాట్‌కు ప్రయత్నించి వెనుదిరగ్గా, ఆర్చర్ చక్కటి బంతితో కోహ్లి (5)ని వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. కెపట?టన్ గిల్‌కు మరో ఎండ్ నుంచి శ్రేయస్ అయ్యర్ (35; 2 ఫోర్లు) సహకరించాడు. వీరిద్దరు 101 పరుగులు జత చేశారు. ఈ దశలో తొడ కండరాలు పట్టేయడంతో గిల్ మైదానం వీడగా... మూడు పరుగుల వ్యవధిలో అయ్యర్, రాహుల్ (1) వెనుదిరిగాడు. ఈ దశలో భారత్‌పై కొంత ఒత్తిడి కనిపించింది. అయితే సుందర్, అక్షర్ చక్కటి ప్రదర్శనతో జట్టును గెలుపు దిశగా నడిపించారు. 39 బంతుల్లోనే అక్షర్ నాలుగో అర్ధ సెంచరీ పూర్తయింది. ఆ తర్వాత కూడా ఈ ఇద్దరు ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా గెలుపు ఖాయం చేశారు. రషీద్ బౌలింగ్‌లో భారీ సిక్స్‌తో సుందర్ 63 బంతుల్లో తన రెండో హాఫ్ సెంచరీని చేరుకోవడంతో పాటు మ్యాచ్‌ను ముగించాడు.

### స్కోరు వివరాలు

ఇంగ్లండ్ ఇన్నింగ్స్: డకెట్ (సి) బుమ్రా (బి) బ్రార్ 43; బెతెల్ (సి) సుందర్ (బి) బ్రార్ 14; రూట్ (నాటౌట్) 76; బ్రూక్ (సి) రోహిత్ (బి) బుమ్రా 1; బట్లర్ (సి) బ్రార్ (బి) ప్రసిధ్ 5; కరన్ (సి) రాహుల్ (బి) ప్రసిధ్ 0; జాక్స్ (సి) రాహుల్ (బి) దూబే 20; డాసన్ (సి) రోహిత్ (బి) అక్షర్ 68; ఆర్చర్ (సి) సుందర్ (బి) అక్షర్ 12; రషీద్ (స్టంప్డ్) రాహుల్ (బి) అక్షర్ 1; టంగ్ (బి) అక్షర్ 0; ఎక్స్‌ట్రాలు 18; మొత్తం (47.5 ఓవర్లలో ఆలౌట్) 258. వికెట్ల పతనం: 1--61, 2--63, 3--64, 4--80, 5--80, 6--107, 7--228, 8--250, 9--258, 10--258. బౌలింగ్: బుమ్రా 9--0--31--1, ప్రసిధ్ 10--2--50--2, గుర్నూర్ బ్రార్ 9--0--61--2, శివమ్ దూబే 6--0--27--1, సుందర్ 4--0--13--0, అక్షర్ పటేల్ 9.5--0--62--4. భారత్ ఇన్నింగ్స్: రోహిత్ (సి) బ్రూక్ (బి) కరన్ 11; గిల్ (రిటైర్డ్‌హర్ట్) 80; కోహ్లి (ఎల్బీ) (బి) ఆర్చర్ 5; అయ్యర్ (రనౌట్) 35; సుందర్ (నాటౌట్) 52; రాహుల్ (బి) టంగ్ 1; అక్షర్ (నాటౌట్) 57; ఎక్స్‌ట్రాలు 21; మొత్తం (45.2 ఓవర్లలో 4 వికెట్లకు) 262. వికెట్ల పతనం: 1--43, 2--48, 3--157, 4--160.బౌలింగ్: ఆర్చర్ 10--0--60--1, టంగ్ 10--0--50--1, స్యామ్ కరన్ 10--0--55--1, రషీద్ 5.2--0--34--0, బెతెల్ 1--0--10--0, డాసన్ 2--0--10--0, జాక్స్ 7--0--43--0.

# స్పోర్ట్స్

## అర్జెంటీనాకు ఇంగ్లండ్ సవాల్..

## నేడు ఇంగ్లిష్ టీమ్‌తో


## మెస్సీసేన సెమీస్ పోరు

**అర్ధరాత్రి 12.30 నుంచి యునైటెడ్8 స్పోర్ట్స్, జీ5లో లైవ్**



**అట్లాంటా :** ఫిఫా ప్రపంచకప్‌లో వరుసగా రెండోసారి విజేతగా నిలవాలని ఆశిస్తున్న లియోనల్ మెస్సీ కెప్టెన్సీలోని అర్జెంటీనా అతి పెద్ద సవాల్‌ను ఎదుర్కోనుంది. బుధవారం అర్ధ రాత్రి జరిగే రెండో సెమీఫైనల్లో డిఫెండింగ్ చాంప్ అర్జెంటీనా..బలమైన ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. సాకర్ సామ్రాజ్యంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ రెండు జట్లు వరల్డ్‌కప్‌లో 21 ఏండ్ల తర్వాత మళ్లీ ముఖాముఖి తలపడుతుండటంతో ఈ మ్యాచ్‌పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ టోర్నీలో ఇంగ్లండ్ ఇప్పటివరకు ఓటమి ఎరుగకుండా దూసుకుపోతోంది. నాకౌట్ దశలో కాంగో, సహ ఆతిథ్య జట్టు మెక్సికో, నార్వేపై విజయాలు సాధించి సెమీస్‌లో అడుగుపెట్టింది.

ఆ జట్టు కెప్టెన్ హ్యారీ కేన్ ఆరు గోల్స్ సాధించగా, మిడ్‌ఫీల్డర్ జూడ్ బెల్లింగ్‌హామ్ కూడా ఆరు గోల్స్, ఒక అసిస్ట్‌తో సూపర్ ఫామ్‌లో ఉన్నారు. మరోవైపు, డిఫెండింగ్ చాంప్ అర్జెంటీనా ప్రతి మ్యాచ్‌లోనూ తీవ్రంగా శ్రమించి సెమీస్‌కు వచ్చింది. గ్రూప్-జె లో అగ్రస్థానంలో నిలిచిన ఆ జట్టు.. నాకౌట్ రౌండ్లలో కాబో వెర్డె, ఈజిప్ట్‌ను ఓడించేందుకు చెమటోడ్చింది. క్వార్టర్ ఫైనల్లో స్విట్జర్లాండ్‌పై ఎక్స్‌ట్రా టైమ్‌లో 3-1తో విజయం సాధించింది. అర్జెంటీనాను కెప్టెన్ లియోనల్ మెస్సీ ముందుండి నడిపిస్తున్నాడు. ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక గోల్స్ చేసిన మెస్సీ.. ఈ టోర్నీలో ఇప్పటివరకు 8 గోల్స్, రెండు అసిస్ట్‌లు సాధించాడు. ఇక, ముఖాముఖిలో అర్జెంటీనాపై ఇంగ్లండ్‌దే పైచేయి కావడం మెస్సీ అభిమానులను కాస్త ఆందోళనపరిచే విషయం. ఇరు జట్ల మధ్య ఇప్పటివరకు 14 మ్యాచ్‌లు జరగ్గా.. ఇంగ్లండ్ ఆరుసార్లు నెగ్గితే.. అర్జెంటీనా 3 మ్యాచ్‌ల్లోనే విజయం సాధించింది.మరి, ఈసారి ఎవరిది పైచేయి అవుతుందో చూడాలి.



# మధ్యతరగతి మందహాసాలు

శ్రీకాంత్, లయ నాయకానాయికలుగా రాజేంద్రప్రసాద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మిస్టర్ మిడిల్‌క్లాస్'. జి.నాగేశ్వర రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. మంగళవారం ట్రైలర్‌ను ఆవిష్కరించడంతో పాటు ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు వి.వి.వినాయక్, దశరథ్, రచయిత కోన వెంకట్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ .. మధ్యతరగతి కష్టాలను వినోదాత్మకంగా ఈ సినిమాలో చూపించారన్నారు. ఇందులో నటించిన ప్రతీ ఆర్టిస్టుతో గతంలో తాను సినిమాలు చేశానని, మళ్లీ వారందరితో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం పాత రోజులను గుర్తుకు తెచ్చిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సినిమాలో తాను వెంకటేశ్వరస్వామి పాత్రను పోషించడం అదృష్టంగా భావిస్తున్నానని రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఈ సినిమాతో శ్రీకాంత్ బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టబోతున్నారని, రాజేంద్రప్రసాద్ పాత్ర వెన్నెముకలా నిలిచిందని, ఆద్యంతం హాస్యభరితంగా సినిమా ప్రేక్షకుల్ని అలరిస్తుందని దర్శకుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు

# చెన్నైకి మకాం మార్పు

కమల్‌హాసన్ ముద్దుల తనయ శృతిహాసన్ చెన్నైలో కొత్త ఇంటిలోకి అడుగుపెట్టింది. గృహ ప్రవేశానికి సంబంధించిన ఫొటోలను తన సోషల్‌మీడియా ఖాతాల ద్వారా పంచుకుంది. దాదాపు 40కోట్ల వ్యయంతో తన అభిరుచికి తగినట్లు శృతిహాసన్ ఇంటిని డిజైన్ చేసుకుందట. సోమవారం జరిగిన గృహ ప్రవేశ వేడుకలో ఆమె సోదరి అక్షరహాసన్‌తో పాటు కొద్దిమంది స్నేహితులు పాల్గొన్నారు. కెరీర్ ఆరంభం నుంచి దాదాపు పదిహేనేళ్లుగా ముంబయిలో నివాసం ఉంటున్నది శృతిహాసన్. అయితే గతకొంతకాలంగా బాలీవుడ్‌లో ఈ భామకు అవకాశాలు తగ్గాయి. వ్యక్తిగత జీవితంలో కూడా ఒడిదుడుకులు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులకు దగ్గరగా ఉండాలనే ఉద్దేశ్యంలో తిరిగి చెన్నైకి మకాం మార్చిందని అంటున్నారు. ఇక నుంచి దక్షిణాది సినిమాలకే ప్రాధాన్యం ఇవ్వాలనే నిర్ణయం కూడా ఈ భామ చెన్నైకి షిఫ్ట్ కావడానికి ఓ కారణమని చెబుతున్నారు. ఇటీవలే 'పెద్ది' సినిమాలో ఐటెం సాంగ్‌లో మెరిసిన ఈ సొగసరి ప్రస్తుతం దుల్కర్ సల్మాన్‌తో కలిసి 'ఆకాశంలో ఒక తార' చిత్రంలో నటిస్తున్నది.





# అతిథి పాత్రకు 15కోట్లు?

పారితోషికాల విషయంలో హీరోలతో పోటీపడుతూ తగ్గేదేలే అంటున్నారు అగ్ర కథానాయికలు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్స్ రెమ్యునరేషన్ కూడా రెండుమూడు కోట్లకు మించేది కాదు. కానీ ఇప్పుడు సినీ వ్యాపార సమీకరణాలు మారిపోయాయి. పాన్ ఇండియా ట్రెండ్‌తో పాటు నాయికా ప్రాధాన్యం ఉన్న చిత్రాలకు ఆదరణ పెరగడంతో హీరోయిన్స్ సైతం భారీ పారితోషికాలను డిమాండ్ చేస్తున్నారు. దక్షిణాదితో పాటు హిందీలో అగ్ర కథానాయికలు పదికోట్లకు పైగా రెమ్యునరేషన్ అందుకోవడం సాధారణంగా మారింది. అయితే బాలీవుడ్ భామ అలియాభట్ అతిథి పాత్రకోసమే 15కోట్ల రెమ్యునరేషన్ స్వీకరించి ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. హిందీ సూపర్‌హిట్ హారర్ ఫిల్మ్ 'తుంబాడ్'కు సీక్వెల్ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. సోహమ్‌షా హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి అనిల్ బార్వే దర్శకుడు. ఇందులో అలియా కీలకమైన అతిథి పాత్రను పోషిస్తున్నది. కేవలం పదినిమిషాల నిడివిగల ఈ పాత్ర కోసం మేకర్స్ అలియాభట్‌కు 15 కోట్ల రెమ్యునరేషన్‌ను ఆఫర్ చేశారని తెలిసింది. పాన్ ఇండియా స్థాయిలో అలియాభట్‌కు ఉన్న క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకొని ఆమె కోరినంత పారితోషికాన్ని ఇచ్చారని బాలీవుడ్ ట్రేడ్‌వర్గాల్లో వినిపిస్తున్నది. త్వరలో ఈ సినిమా సెట్స్‌లో అలియాభట్ జాయిన్ కానుంది. ఈ సీక్వెల్‌లో నవాజుద్దీన్ సిద్ధికీ సైతం ఓ హీరోగా నటిస్తున్నారు. డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది.



# పోలీస్ పాత్రలో కొత్త సినిమా?

'కేజీఎఫ్' ఫ్రాంఛైజీతో దేశవ్యాప్తంగా మంచి పాపులారిటీ సంపాదించుకున్నారు కన్నడ అగ్ర హీరో యశ్. ఆయన తాజా చిత్రం 'టాక్సిక్' ఆగస్ట్ 26న ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు బాలీవుడ్ 'రామాయణ'లో కూడా యశ్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా తర్వాత యశ్ చేయబోయే ప్రాజెక్ట్ ఏంటన్నది ఆసక్తికరంగా మారింది. తాజా సమాచారం ప్రకారం 'సప్త సాగరదాచే ఎల్లో' (తెలుగులో 'సప్తసాగరాలు దాటి') చిత్రంతో కన్నడంలో మంచి గుర్తింపును సంపాదించుకున్నారు దర్శకుడు హేమంత్ ఎమ్ రావ్. ఆయన దర్శకత్వంలో యశ్ తన తదుపరి సినిమా చేయబోతున్నారని కన్నడ ఫిల్మ్‌వర్గాల్లో వినిపిస్తున్నది. ఇందులో యశ్ పోలీస్ పాత్రలో కనిపించబోతున్నారని, సామాజిక అంశాల చుట్టూ అల్లుకున్న ఈ కథలో ఆయన ఫెరోషియస్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తారని సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో కరణ్‌జోహార్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారని తెలిసింది. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.

# సముద్ర గర్భంలో 392 మీటర్ల లోతున రహదారి



ఇంజనీరింగ్ రంగంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ నార్వే ప్రభుత్వం ఒక భారీ ప్రాజెక్టును నిర్మిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత పొడవైన, అత్యంత లోతైన సముద్రగర్భ రహదారి టన్నెల్ నిర్మాణంతో చరిత్ర సృష్టించబోతోంది. 'రోగ్‌ఫాస్ట్' పేరుతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ పూర్తయితే, 27 కిలోమీటర్ల పొడవుతో సముద్ర మట్టానికి సుమారు 392 మీటర్ల (దాదాపు 1286 అడుగులు) లోతున ప్రయాణించే అద్భుతమైన రహదారి అందుబాటులోకి వస్తుంది. నార్వే పశ్చిమ తీరంలోని బోక్నాఫ్జోర్డ్ సముద్ర జలాల కింద ఈ రెండు వరుసల సొరంగాన్ని నిర్మిస్తున్నారు.

**ప్రయాణ కష్టాలకు చెక్**

నార్వే పశ్చిమ తీర ప్రాంతం మత్స్య, చమురు, గ్యాస్, వాణిజ్య కార్యకలాపాలకు ఎంతో కీలకం. అయితే, ఈ ప్రాంతంలోని ప్రధాన నగరాలైన స్టావాంగర్, బెర్గెన్ మధ్య ప్రయాణం ప్రస్తుతం ఫెర్రీలు, చిన్నచిన్న టన్నెళ్లపై ఆధారపడి సాగుతోంది. దీనివల్ల ప్రయాణ సమయం దాదాపు ఐదు గంటల వరకు పడుతోంది. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం 'ఇ39 కోస్టల్ హైవే' ప్రాజెక్టులో భాగంగా ఫెర్రీ రహిత మార్గాన్ని నిర్మిస్తోంది. ఇందులో భాగంగా చేపట్టిన రోగ్‌ఫాస్ట్ టన్నెల్ పూర్తయితే, కీలక మార్గాల్లో ప్రయాణ సమయం సుమారు 40 నిమిషాల వరకు తగ్గనుంది. అన్ని కాలాల్లోనూ రవాణాకు ఎలాంటి అంతరాయం ఉండదు.

**నిర్మాణంలో ఎదురవుతున్న తీవ్ర సవాళ్లు**

ఈ టన్నెల్ నిర్మాణం అత్యంత క్లిష్టమైన సవాళ్లతో కూడుకున్నది. కొన్ని దేశాల్లో మాదిరిగా ముందుగా తయారుచేసిన కాంక్రీట్ భాగాలను అమర్చకుండా, నేరుగా సముద్ర గర్భంలోని దృఢమైన రాతి పొరలను తొలిచి ఈ మార్గాన్ని నిర్మిస్తున్నారు. పనులను వేగవంతం చేసేందుకు ఉత్తరం, దక్షిణం, మధ్య భాగాల నుంచి ఏకకాలంలో నిర్మాణం సాగిస్తున్నారు. అయితే, సముద్ర మట్టానికి దాదాపు 300 మీటర్ల లోతులో పనులు సాగుతున్నప్పుడు, బలహీనమైన, పగుళ్లు ఉన్న రాతి పొరల నుంచి పెద్ద ఎత్తున సముద్రపు నీరు లీక్ అవుతోంది. లక్షల సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ భౌగోళిక నిర్మాణాల వల్ల పనులు నెమ్మదిస్తున్నాయి. ఇంజనీర్లు ప్రత్యేకమైన గ్రౌటింగ్, సీలింగ్ టెక్నాలజీలను ఉపయోగించి నీటి లీకులను అరికట్టి, చుట్టుపక్కల రాతి పొరలను స్థిరీకరిస్తున్నారు. నార్వేజియన్ పబ్లిక్ రోడ్స్ అడ్మినిస్ట్రేషన్ ప్రాజెక్ట్ మేనేజర్లు ఈ సమస్యలను ధృవీకరించారు. భద్రతా ప్రమాణాల ప్రకారం, టన్నెల్ పైభాగంలో కనీసం 50 మీటర్ల మందంతో దృఢమైన రాతి పొర ఉండాలి.

**భవిష్యత్ ప్రయోగాలకు మార్గదర్శి**

ఈ ప్రాజెక్టులో మరో ప్రత్యేకత ఉంది. సముద్ర మట్టానికి 260 మీటర్ల లోతులో ఒక భూగర్భ జంక్షన్, రౌండ్‌అబౌట్‌లను నిర్మిస్తున్నారు. ఇది సమీపంలోని క్విట్సోయ్ ద్వీపానికి కనెక్టివిటీని అందిస్తుంది. ఖర్చుల పెరుగుదల కారణంగా 2019లో తాత్కాలికంగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్ట్, 2021లో పునఃప్రారంభమైంది. దీని అంచనా వ్యయం దాదాపు 2.3 బిలియన్ యూరోలు. ప్రభుత్వ నిధులు, టోల్ రుసుములతో ఈ ప్రాజెక్టును పూర్తిచేయనున్నారు. 2033 నాటికి ఈ టన్నెల్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు విజయం, భవిష్యత్తులో నార్వే చేపట్టబోయే తేలియాడే టన్నెల్స్ వంటి మరిన్ని క్లిష్టమైన ప్రాజెక్టులకు మార్గదర్శకంగా నిలుస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

# డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తాం



త్వరలో ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం, విద్యా వ్యవస్థలో నెలకొన్న వ్యవస్థాగత క్షీణత వంటి కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని కాంగ్రెస్ పేర్కొంది. డీలిమిటేషన్, తీవ్రమైన నేరాల్లో అరెస్టై 30 రోజులకు మించి జైల్లో ఉన్న ప్రధానులు, సీఎంలు, మంత్రులను పదవి నుంచి తొలగించే రాజ్యాంగ సవరణ బిల్లును కూడా గట్టిగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. దిల్లీలో ఉన్న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) అధ్యక్షురాలు సోనియా గాంధీ నివాసంలో హస్తం పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, చిదంబరం, నసీర్ హుస్సేన్, మాణికం ఠాగూర్, తారిఖ్ అన్వర్, శశి థరూర్, మనీశ్ తివారీ తదితరులు సమావేశమయ్యారు. ఈ మీటింగ్‌లో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.

**ఆ అంశాలపై మోదీ సర్కార్‌ను నిలదీస్తాం : ఖర్గే**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో దేశంలో పేపర్ లీక్‌లు, ధరల పెరుగుదల, విదేశాంగ విధానం, అవినీతి ఆరోపణలు, అట్టడుగు వర్గాల హక్కులతో సహా పలు అంశాలపై ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని నిలదీస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే తెలిపారు. పౌరుల జీవితాలు, ఆశయాలపై ప్రభావం చూపే అత్యవసర అంశాలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చర్చించామని పేర్కొన్నారు. సీపీపీ సమావేశం అనంతరం ఈ మేరకు ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

"అయోధ్య విరాళాల చోరీ, పేపర్ లీక్‌లు, విద్యా వ్యవస్థ క్షీణత, వ్యవస్థలను తమ గుప్పిట్లోకి తీసుకోవడం, రాజకీయ పార్టీలను చీల్చడం, కుంభకోణాలు, అవినీతి ఆరోపణలు, ప్రజల నడ్డి విరిచే ధరల పెరుగుదల, విదేశాంగ విధాన వైఫల్యాలు, మోదీ ప్రభుత్వ వ్యూహాత్మక తప్పిదాలు, 3.5 కోట్ల వాహన యజమానులపై ఇథనాల్ మిశ్రమ విధానాన్ని రుద్దడం, అదుపులేని అటవీ నిర్మూలన, అలాగే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, మైనారిటీల హక్కులపై నిరంతర దాడులు వంటి కీలక అంశాలపై రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ మోదీ ప్రభుత్వాన్ని నిలదీస్తుంది. " అని ఖర్గే పేర్కొన్నారు.

**అఖిలపక్షం ఏర్పాటు చేయాలని మోదీకి ఖర్గే లెటర్**

నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం తిరిగి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని యోచిస్తోందన్న వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గురువారం ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఈ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు దాని నిశిత పరిశీలనకు తమకు తగిన సమయం ఇవ్వాలని లేఖలో కోరారు. డీలిమిటేషన్ బిల్లు సవరించిన ప్రతిపాదనలపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదే విషయంలో ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుకు తాను లేఖలు రాశానని ఖర్గే పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు ఆ అభ్యర్థనలను ఆయన పట్టించుకోలేదన్నారు. ఆ తర్వాత 2026 ఏప్రిల్ 17న లోక్‌సభలో డీలిమిటేషన్ బిల్లుకు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ ప్రభుత్వానికి లోక్‌సభలో లభించలేదని పేర్కొన్నారు.

**కేంద్ర సర్కార్ ప్రవేశపెట్టబోయే బిల్లులపై సవిరంగా చర్చించాం : జైరాం రమేశ్**

రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రతిపాదిత డీలిమిటేషన్ బిల్లును తిరిగి ప్రవేశపెడితే తమ పార్టీ దానిని గట్టిగా వ్యతిరేకిస్తుందని కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేశ్ స్పష్టం చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర సర్కార్ ప్రవేశపెట్టే అవకాశం ఉన్న బిల్లులు,'ఒకే దేశం, ఒకే ఎన్నిక' అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ నివేదిక వంటి అంశాలపై సీపీపీ సమావేశంలో సవివరంగా చర్చలు జరిపిందని తెలిపారు. ప్రభుత్వ అధికారిక శాసనపరమైన అజెండా తమ పార్టీకి ఇంకా అందలేదని, జులై 19న జరగనున్న అఖిలపక్ష సమావేశంలో వివరాలు తెలుసుకుంటామని చెప్పారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ అనంతరం జైరాం రమేశ్ ఈ మేరకు విలేకరులతో వ్యాఖ్యానించారు. "ఏప్రిల్ 17న మోదీ ప్రభుత్వానికి మూడింట రెండొంతుల మెజారిటీ లేక పార్లమెంట్‌లో వీగిపోయిన డీలిమిటేషన్ బిల్లును కేంద్ర హోం మంత్రి అమిత్ షా మళ్లీ తిరిగి సభలో తిరిగి ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని మేము విన్నాము. డీలిమిటేషన్ బిల్లుపై కాంగ్రెస్ వైఖరి ఎల్లప్పుడూ స్పష్టంగా, స్థిరంగా ఉంది. మేము డీలిమిటేషన్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తాం. వ్యతిరేకిస్తూనే ఉంటాం. ప్రతిపక్ష పార్టీలన్నింటిలో ఐక్యత కోసం అన్ని విధాలా ప్రయత్నిస్తాం. ప్రతిపక్ష పార్టీలను చీల్చడం ద్వారా ఈ బిల్లును ఆమోదించడానికి అవసరమైన సంఖ్యాబలాన్ని సంపాదించడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఏప్రిల్ 16, 17 తేదీలలో డీలిమిటేషన్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన అన్ని పార్టీలతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, విపక్ష నేత రాహుల్ గాంధీ సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్న తీవ్రమైన నేరాల్లో అరెస్టై 30 రోజులకు మించి జైల్లో ఉన్న ప్రధానులు, సీఎంలు, మంత్రులను పదవి నుంచి తొలగించే రాజ్యాంగ సవరణ బిల్లు, వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు-2025, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం సవరణ బిల్లు, జాతీయ ఆహార భద్రతా చట్టం -2013 సవరణ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుంది."

**అమిత్ షా పార్టీలను చీల్చారు : జైరాం రమేశ్**

మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని, అయితే దానిని ప్రతిపాదిత డీలిమిటేషన్ ప్రక్రియతో ముడిపెట్టడాన్ని వ్యతిరేకిస్తుందని జైరాం రమేశ్ అన్నారు. లోక్‌సభ ప్రస్తుత సభ్యుల సంఖ్య ఆధారంగానే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని తాము అనేక సార్లు డిమాండ్ చేశామని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అలా చేయడానికి సిద్ధంగా ఉంటే తాము ఆ బిల్లుకు మద్దతు ఇస్తామని ప్రకటించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పలు పార్టీలను చీల్చారని ఆరోపించారు. కుతంత్రాల ద్వారా లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీని సాధించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇది రాజ్యాంగాన్ని అవమానించడమేనని విమర్శించారు. ఒకవేళ అలా మెజారిటీ సాధించినా అది ప్రజాస్వామ్యానికే మచ్చగా మిగిలిపోతుందని అన్నారు. అయితే లోక్‌సభలో బీజేపీకి మూడింట రెండొంతుల మెజారిటీ లభించే అవకాశం లేదని స్పష్టం చేశారు.

## 'ప్రతి పౌరుడి ప్రాణం అమూల్యమైనది'

### వాంగ్‌చుక్ ఆరోగ్యంపై రోజువారీ పర్యవేక్షణకు హైకోర్టు ఆదేశం

గత కొన్ని రోజులుగా జంతర్‌మంతర్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఆరోగ్యం, భద్రతను ప్రభుత్వమే చూసుకోవాలని దిల్లీ హైకోర్టు సూచించింది. ఈ మేరకు కేంద్ర, దిల్లీ ప్రభుత్వ అధికారులను ఆదేశించింది. అవసరమైతే వెంటనే వైద్య చికిత్స అందించాలని స్పష్టం చేసింది. సోనమ్ నిరాహార దీక్షను విరమించకపోతే, 48 గంటల్లో ఆయన బతకకపోవచ్చని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు ఈ మేరకు తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా ప్రతి పౌరుడి ప్రాణం ఎంతో విలువైనదని, వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కారియా ధర్మాసనం వ్యాఖ్యనించింది. కేంద్రం, దిల్లీ ప్రభుత్వం తరఫున వర్చువల్‌గా హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, వాంగ్‌చుక్ ఆరోగ్యాన్ని ఇప్పటికే రోజూ పరీక్షిస్తున్నామని కోర్టుకు తెలిపారు. ప్రభుత్వ వైద్యులు, వైద్య నిపుణులు ఆయన ఆరోగ్య సూచికలను నిరంతరం పరిశీలిస్తున్నారని వివరించారు. దీనిపై ధర్మాసనం, ఇందుకోసం ప్రత్యేక వ్యవస్థ ఉందా అని ప్రశ్నించగా, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని మెహతా స్పష్టం చేశారు. అవసరమైతే మరో వైద్య బృందాన్ని కూడా పంపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నమోదు చేసిన హైకోర్టు, ప్రభుత్వ వైద్యులు, నిపుణులు రోజూ వాంగ్‌చుక్ ఆరోగ్యాన్ని పరీక్షించాలని ఆదేశించింది. వారి సూచనల మేరకు అవసరమయ్యే వైద్య చికిత్సను వెంటనే అందించాలని స్పష్టం చేసింది. సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ రాకేశ్ కుమార్ సాహ్నీ పిల్‌ను దాఖలు చేశారు. ఆయన మరో 48 గంటలు నిరాహారదీక్ష ఇలాగే కొనసాగితే చనిపోయే ప్రమాదం ఉందని పిటిషన్?లో పేర్కొన్నారు. వెంటనే వైద్య సహాయం అందేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనిపై గురువారం విచారణ చేపట్టిన హైకోర్టు కేంద్రం, దిల్లీ ప్రభుత్వం తరఫున స్పష్టమైన హామీ రావడంతో ఈ ప్రజాహిత వ్యాజ్యాన్ని ముగించింది. ఇదిలా ఉండగా, సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు తాజా హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. గత 19 రోజులుగా ఉపవాసం కొనసాగిస్తున్న ఆయన బరువు 9 కిలోలకు పైగా తగ్గినట్లు సీనియర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సతీశ్ లాంబా వెల్లడించారు. ఆయన రక్తంలో చక్కెర స్థాయి డెసీలీటర్‌కు 80 మిల్లీగ్రాములుగా నమోదైందని చెప్పారు.

## 9వ తరగతిలో మూడో భాష ఎందుకు?

9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టాలన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) నిర్ణయంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పదో తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులపై ఇది అదనపు భారాన్ని మోపుతుందని, వారిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం విచారణ సందర్భంగా కోర్టు కీలకమైన మౌఖిక వ్యాఖ్యలు చేసింది. తమిళనాడులో జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. "9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టడం సరికాదు. ఆ వయసులో విద్యార్థులు ఇప్పటికే తీవ్రమైన విద్యా ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. అటువంటి సమయంలో కొత్త భాషను ఎందుకు పరిచయం చేస్తారు? అవసరమైతే ఆరో తరగతి నుంచే దీని అమలు చేయండి" అని జస్టిస్ నాగరత్న కేంద్రానికి సూచించారు. పదో తరగతి బోర్డు పరీక్షల తాలూకు ఒత్తిడి ఎనిమిదో తరగతి నుంచే మొదలవుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి రానున్న సీబీఎస్ఈ నూతన నిబంధనల ప్రకారం, 9వ తరగతి విద్యార్థులు మూడు భాషలను అభ్యసించాల్సి ఉంటుంది. అందులో కనీసం రెండు భారతీయ భాషలు ఉండటం తప్పనిసరి. ఈ విధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై గతంలోనే నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు, దీని అమలుపై స్టే ఇచ్చేందుకు మాత్రం అప్పట్లో నిరాకరించింది. తమిళనాడులో ద్విభాషా విధానం అమల్లో ఉన్న నేపథ్యంలో, నవోదయ పాఠశాలల ఏర్పాటుపై కోర్టు ప్రత్యేకంగా ప్రస్తావించింది. త్రిభాషా సూత్రంలో హిందీ తప్పనిసరి కాదని, సంస్కృతం లేదా ఇతర ప్రాంతీయ భాషలను ప్రత్యామ్నాయాలుగా పరిశీలించవచ్చని పేర్కొంది. నవోదయ విద్యాలయాలకు భూ కేటాయింపులపై తగిన నిర్ణయం తీసుకునేందుకు తమిళనాడు ప్రభుత్వానికి ఆగస్టు 11 వరకు సమయం ఇచ్చింది. ప్రస్తుత విచారణలో కోర్టు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు జారీ చేయనప్పటికీ, ధర్మాసనం చేసిన మౌఖిక వ్యాఖ్యలు విద్యా వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఆ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు-2026కు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో అది ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. ఇప్పుడు అదే బిల్లును సవరించి వర్షాకాల సమావేశాల్లో మళ్లీ తీసుకురానున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సవరించిన డీలిమిటేషన్ ప్రతిపాదనలు, అనుబంధ అంశాలపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాలని ఖర్గే లేఖలో కోరారు. బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు వాటిని అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డీలిమిటేషన్ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026 కూడా ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందలేదు. ఈ ప్రతిపాదనల ప్రకారం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళల రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం చేయడంతో పాటు, లోక్‌సభ స్థానాల సంఖ్యను 850కు పెంచడం, 1976 తర్వాత తొలిసారి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు అవకాశం కల్పించనున్నారు.

## 'హర్మూజ్ గుండా వెళ్లే నౌకల్లో భారతీయ నావికులను నియమించకూడదు'



అమెరికా- ఇరాన్ యుద్ధం తీవ్రమైన వేళ హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకల విషయంలో భారత ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీచేసింది. హర్మూజ్ గుండా రాకపోకలు సాగించే నౌకల్లో భారతీయ నావికులను నియమించకూడదని సముద్రయాన నియంత్రణ సంస్థ(డీజీఎంఏ) స్పష్టంచేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవరకు ఈ ఆదేశాలను అమలు చేయాలని నౌకల యజమానులు, నిర్వాహకులు, రిక్రూట్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్ లైసెన్స్ సంస్థలకు నిర్దేశించింది. గల్ఫ్ ప్రాంతంలో భద్రతా పరిస్థితులు దిగజారుతున్న వేళ భారతీయ నావికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీజీఎంఏ వివరించింది. పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధితో పాటు పరిసర ప్రాంత జలాల్లో నిఘాను పెంచాలనీ నావిగేషనల్ హెచ్చరికలు, భద్రతాసలహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఐఎస్?పీఎస్? కోడ్‌ను కఠినంగా అమలు చేయాలని సూచించింది. నౌకాయానానికి సంబంధించిన అంతర్జాతీయ నియామవళిని కచ్చితంగా పాటించాలని పేర్కొంది. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన వివరాలను షేర్? చేసింది. గల్ఫ్? ప్రాంతంలో మారుతున్న పరిస్థితులను తాము ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, భారత నావికుల భద్రతకు కట్టుబడి ఉన్నామని తెలిపింది.

**ఆ నౌకలు నేవిగేషన్ హెచ్చరికలను పట్టించుకోలేదా?**

కాగా అమెరికా- ఇరాన్ యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో ఘర్షణలతో కూడిన హర్మూజ్ జలసంధిలో అనేక వాణిజ్య నౌకలు దాడులకు గురవుతున్నాయి. తాజాగా యూఏఈ నౌకలపై ఇరాన్ చేసిన దాడుల్లో ఇద్దరు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఆ రెండు నౌకలు నేవిగేషన్? హెచ్చరికలను విస్మరించినట్లు సమాచారం. అలాగే, ఇటీవల ఒమన్? తీరంలో జీఎఫ్?ఎస్? గెలాక్సీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్? దాడి చేసింది. ఆ దాడిలో ఒక భారతీయుడు గల్లంతయ్యాడు. తాజాగా అతడు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గల్లంతైన అనంతరం అతడిని కాపాడేందుకు చర్యలు చేపట్టినా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. మరోవైపు, భారతీయులు మృతి చెందడం పట్ల భారత్? తీవ్రంగా స్పందించింది. దాడులను ఖండిస్తూ, ఇరాన్? ఉప దౌత్యవేత్తకు సమన్లు జారీచేసింది. అలాగే, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా హర్మూజ్?లో స్వేచ్ఛాయుత నౌకాయానాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పేర్కొంది.

**వైద్య సహాయం అందక భారత నావికుడు మృతి**

కొద్దిరోజుల క్రితం కూడా ఒమన్ తీరంలో వైద్యం అందక భారత నావికుడు మృతి చెందాడు. ఒమన్ తీరంలోని 'ఎంటీ సెలెస్టియల్' నౌకలో సెకండ్ ఆఫీసర్ నిశాంత్ అనారోగ్యానికి గురయ్యాడు. అయితే, ఇరాన్ దాడులు చేస్తుండటంతో సకాలంలో అతడికి వైద్య సాయం అందలేదు. ఈ నేపథ్యంలో నిశాంత్ మరణించినట్లు ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. మృతదేహానికి సరైన సంరక్షణ లేకుండా నౌకలోనే ఉన్నట్లు తెలిపింది. కాగా, మృతుడు తమిళనాడుకు చెందిన వ్యక్తిగా అధికారులు గుర్తించారు. ఇక, పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇరాన్ నౌకాశ్రయాలపై మళ్లీ దిగ్బంధనం విధించింది అమెరికా. అలాగే, అమెరికా దాడుల్లో ఏడుగురు సైనికులు మృతిచెందారని, 260 మందికిపైగా గాయపడ్డారని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్? తీవ్రంగా స్పందించింది. ఇటీవల అమెరికా, ఇరాన్? మధ్య కుదిరిన శాంతి ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు ఇరాన్? ఇప్పటికే ప్రకటించింది. నౌకాదళ దిగ్బంధనం విధించి అమెరికా ఒప్పందాన్ని పూర్తిగా ముక్కలు చేసిందని ఇరాన్ ఆరోపించింది. అలాగే, ఇకపై ఆ దేశంతో చర్చలు జరిపే అవకాశమే లేదని తేల్చి చెప్పింది. మరోవైపు, టెహ్రాన్?? చర్చలకు ముందుకు రాకుండే ఆ దేశంపై దాడులను తీవ్ర తరం చేస్తామని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్? హెచ్చరించారు. వచ్చే వారం నుంచి పరిస్థితి మరింత అధ్వానంగా మారుతుందని పేర్కొన్నారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad.
Published from PRME Home.Old Bus Stand Road